


నిష్పక్షపాత కర్తవ్య నిర్వహణం

22ND ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం 2004-2026

# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి


శుక్రవారం 04-09-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 144 రూ॥ 6.00








చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావు
9063524136, 9908658888







# కల్తీ పోషకాల..పోరం బోకులు!..
# పోర్టిఫైడ్ రైస్ 420లు!?




## "నేటిధాత్రి" కథనాలతో కదిలిన కేంద్రం!
## పోర్టి ఫైడ్ రైస్ సరఫరా బ్యాన్



- "నేటిధాత్రి" ఎఫెక్ట్...కేంద్రం సంచలన నిర్ణయం.
- తెలంగాణ మీడియా చరిత్రలో "నేటిధాత్రి" అతి పెద్ద సంచలనం.

- కేంద్ర ప్రభుత్వ లక్ష్యాన్ని దెబ్బతీసిన పోర్టి ఫైడ్ రైస్ దొంగలు!

- ప్రజలకు పోషకాలు అందించి మెరుగైన ఆరోగ్యం కోసం ప్రభుత్వ సంకల్పం.
- ఆ సంకల్పాన్నికి గండి కొట్టిన దుర్మార్గులు.
- పోషకాల సరఫరాలో విషాలు నింపిన లంగలు.
- ఈ మోసాలపై "నేటిధాత్రి" సమగ్ర కథనాలు రాసింది.
- తెలంగాణ లోనే కాదు దేశ వ్యాప్తంగా మోసగాళ్లు పెరిగిపోయారు.
- కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడిచారు.
- వెంటనే విచారణ కు ఆదేశించిన కేంద్రప్రభుత్వం.



## కర్ణాటక సీఎం డికె. శివ కుమార్ స్పందించి విచారణకు ఆదేశిస్తే గుట్టు బైటపడుతుంది

- దొంగను దొరక బడితే మోసం వెలుగులోకి వస్తుంది.
- విద్యార్థుల జీవితాలను ఆగం చేసే వారికీ అడ్డు కట్ట పడుతుంది.


- అందులో ఓ దొంగ దొడ్డి దారిన మధ్యాహ్న భోజన పథకానికి కర్ణాటక రాష్ట్రంలో బియ్యం సరఫరా చేస్తున్నాడు!
- మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాల్లో ఉన్న కాంట్రాక్టర్ల లైసెన్స్ ల పేరు మీద టెండర్లు దక్కించుకున్నాడు నాణ్యత లేని బియ్యాన్ని కర్ణాటక ప్రభుత్వానికి సరఫరా చేస్తున్నాడు?
- తెలంగాణ లో రేషన్ ద్వారా అందించే సన్న బియ్యంసేకరిస్తాడు?




- వాటిని పోలిష్ చేసి కర్ణాటక రాష్ట్రంలోని పాఠశాలలకు సరఫరా చేస్తున్నాడు?
- పోర్టి ఫైడ్ లో చూపించిన దుర్బుద్ధినే మళ్ళీ చూపిస్తున్నాడు?
- విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాడు?
- పాపపు సంపాదనలో ఈ దొంగ ఆరి తేరిపోయాడు?
- వందల కోట్ల లంచాలు ఎరవేసి వేల కోట్లు దోచుకుంటున్నాడు?
- వేల కోట్ల రూపాయలు అక్రమంగా మింగుతున్నాడు?
- కర్ణాటక ప్రభుత్వం కళ్లుగప్పి కాంట్రాక్టు దక్కించుకున్నాడు?

తెలంగాణలో దొంగలు కర్ణాటకలో దొరలు ఎలా అయ్యారు?
సీఎం డీకే శివ కుమార్ గారు ఈ దొంగలపై ఓ కన్నెయ్యండి.

పూర్తి సమగ్ర కథనం త్వరలో మీ "నేటిధాత్రి"లో





12లో





నిష్పక్షపాతమైన వార్తల నిజరూపం

22ND ANNIVERSARY 2004-2026

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

శుక్రవారం 04-09-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 144 రూ॥ 6.00





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


# రాష్ట్రంలో రసవత్తర త్రిముఖ రాజకీయం

- వ్యూహ ప్రతివ్యూహాలతో హోరాహోరీ
- వెయ్యిరోజుల అభివఅద్ధిపై ఆధారపడ్డ కాంగ్రెస్
- కాంగ్రెస్ వైఫల్యాలపై బీఆర్ఎస్ చార్జ్ షీటు విడుదల
- ప్రత్యామ్నాయం తామేనంటున్న బీజేపీ
- రైతు రుణమాఫీపై రణరంగం కానున్న అసెంబ్లీ
- ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ పోస్టర్ల దాడి
- కీలకంగా మారిన ఉద్యోగ నియామకాలు
- 15 కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయనున్న టీజీపీఎస్సీ
- వివాదాల దశ దాటని ఓటర్ల జాబితా సవరణ
- రంగంలోకి కొత్త బీసీ కమిషన్
- కొనసాగుతున్న వార్డుల పునర్విభజన
- ఫలితాలను శాసించనున్న బీసీ ఓటర్ల స్థిరీకరణ, కులగణన

**హైదరాబాద్, నేటిధాత్రి:** తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య త్రిముఖ రాజకీయం అత్యంత రసవత్తరంగా మారింది. మూడు పార్టీలు ఒకరిపై ఒకరు వ్యూహ ప్రతివ్యూహాలతో క్షేత్రస్థాయిలో హోరాహోరీగాతలపడుతున్నాయి. అధికార కాంగ్రెస్ వెయ్యి రోజుల అభివఅద్ధిని ప్రజల్లోకి తీసుకెళుతూ బీఆర్ఎస్ అవినీతిని, బీజేపీ మత రాజకీయాలను తిప్పికొడుతోంది. ఇదే సమయంలో ఆరు గ్యారంటీలఅమలుతో ఓటర్లను ఆకట్టుకుంటోంది. ఇక బీఆర్ ఎస్ కాంగ్రెస్ వైఫల్యాలపై చార్జ్‌షీట్లు విడుదల చేస్తోంది. జాతీయ పార్టీలకు వ్యతిరేకంగా తెలంగాణ అస్థిత్వాన్ని వాడుకుంటూ,పార్టీ ఉనికిని కాపాడుకునేందుకు నిరంతర సమీక్షలు చేస్తోంది. ఇక బీజేపీ కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు తామే ప్రత్యామ్నాయమని చెప్తోంది. హైదరాబాద్ వ్యాప్తంగా నిరసనలతో వేడి పెంచుతోంది. మోదీ ఇమేజ్, కేంద్ర నిధుల అంశంతో ముందుకెళ్తోంది. మూడు పార్టీల మధ్య ప్రధానంగా రైతు రుణమాఫీ, ఉద్యోగ నియామకాలు, రాబోయే స్థానిక ఎన్నికల్లో పట్టుకోసం రసవత్తర రాజకీయం నడు స్తోంది.

## రైతు రుణమాఫీ

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనా మైలురాయిని చేరుకున్న తరుణంలో, "రైతు రుణమాఫీ" అంశం కాంగ్రెస్, బీఆర్ఎస్, మరియు బీజేపీ మధ్య అత్యంత ప్రధానమైన రాజకీయ యుద్ధక్షేత్రంగా మారింది. రూ. 2 లక్షల లోపు పంట రుణాల మాఫీ ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్, దాని చుట్టూ జరుగుతున్న విమర్శలపై తీవ్ర రాజకీయ పోరా టం చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ విడతల్లో రూ. 20,600 కోట్లకు పైగా నిధులు విడుదల చేసి, దాదాపు 25 లక్షలకు పైగా రైతు కుటుంబాలకు లబ్ధి చేకూర్చామని గర్వంగా చెబు తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో విడతలవారీగా అరకొరగా చేసిన రుణమాఫీ కంటే, తాము అత్యంత వేగంగా ఎక్కువ మొత్తంలో నిధులు జమ చేశామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్లెమ్ చేస్తున్నారు. ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు లేదా ఉమ్మడి ఖాతాల లింకింగ్ సమస్యల వల్ల నిలిచిపోయిన మిగిలిన రైతుల రుణాలను కూడా వదిలిపెట్టకుండా త్వరలోనే పూర్తి చేస్తామని ప్రభుత్వం హామీ ఇస్తోంది. ప్రభుత్వం విడుదల చేసిన వెయ్యి రోజుల పాలన నివేదికపై కేటీఆర్ నేతఅత్వంలోని బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా మండిపడుతున్నా యి. కాంగ్రెస్ హామీ ఇచ్చిన పూర్తి స్థాయి రుణమాఫీ కాలేదని ధ్వజమెత్తుతున్నాయి. ప్రభుత్వం పెట్టిన రేషన్ కార్డ్ నిబంధనలు, కుటుంబాల గుర్తింపు క్రైటీరియాల వల్ల లక్షలాది మంది అర్హులైన రైతులు నష్టపోయారని హరీష్ రావు లాంటి అగ్రనేతలు విమర్శిస్తున్నారు. ప్రతి ఎకరాకు ఇవ్వాల్సిన రూ. 15,000 రైతు భరోసా బకాయిలను, నిరుపేద వ్యవసాయ కూలీలకు ఇస్తామన్నరూ. 12,000 భఅతిని కాంగ్రెస్ గాలికొదిలేసిందని విమర్శిస్తూ రాష్ట్రవ్యాప్త ప్రచారానికి బీఆర్ఎస్ శ్రీకారం చుట్టింది. ఇక బీజేపీ కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనను మోసపూరితమైనదిగా అభివర్ణిస్తూ "1000 డేస్, 1000 లైస్" (1000 రోజుల అబద్ధాలు) పేరిట ఒక చార్జ్‌షీట్‌ను విడుదల చేసింది. రాష్ట్రంలో దాదాపు రూ. 39,500 కోట్ల మేర వ్యవసాయ అప్పులు ఉంటే, ప్రభుత్వం కేవలం సగం మొత్తానికే రుణమాఫీ పరిమితం చేసి, దాదాపు 22 లక్షలకు పైగా రైతు కుటుంబాలను పథకం నుంచి తప్పించిందని బీజేపీ ఆరోపిస్తోంది. లోన్ మాఫీ కాని రైతుల వివరాలు సేకరించి, వారి తరఫున క్షేత్రస్థాయిలో పోరాడటానికి బీజేపీ ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేస్తోంది.

## ప్రభుత్వ వైఫల్యాలపై పోస్టర్ల దాడి

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని, నేడు (సెప్టెంబర్ 2, 2026) హైదరాబాద్ నగర వ్యాప్తంగా బీజేపీ అత్యంత తీవ్రమైన, వ్యంగ్యాత్మక "పోస్టర్ల దాడి" కి తెరలేపింది. ఈ రాజకీయ పోస్టర్ల కలకలం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. హైదరాబాద్‌లోని అత్యంత కీలకమైన మరియు వ్యూహాత్మక ప్రాంతాలలో అర్ధరాత్రి నుంచే ఈ వాల్ పోస్టర్లను విస్తఅతంగా అంటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం పరిసరాలు, తెలంగాణ అసెంబ్లీ మరియు సెక్రటేరియట్ ప్రాంగణాలు, జూబ్లీహిల్స్ మరియు నగరంలోని ఇతర ప్రధాన కూడళ్లలో ఈ పోస్టర్లు వెలిసాయి. ఈ పోస్టర్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక పెద్ద డబ్బుల మూటను మోసుకుపోతున్నట్లు, మరోవైపు రాష్ట్ర ప్రజలు ఏమీ లేకఖాళీ చేతులతో నిలబడినట్లు (అడుక్కుంటున్నట్లు) చిత్రించారు. కాంగ్రెస్ మార్క్ పాలన అంటే కేవలం అబద్ధాలు, మోసాలేనంటూ పోస్టర్లపై పెద్ద అక్షరాలతో నినాదాలు ముద్రించారు. పోస్టర్ల ప్రచారంతో పాటు బీజేపీ నేతలు (ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి) కాంగ్రెస్ వైఫల్యాలపై అధికారికంగా చార్జ్‌షీట్ విడుదల చేశారు. మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తా మని చెప్పి మోసం చేశారని, దీనివల్ల ఒక్కో మహిళ దాదాపు రూ. 83,300 నష్టపోయిందని ఆరోపించారు. గత మూడు సీజన్లుగా ఎకరాకు రూ. 15,000 రైతు భరోసా సాయాన్ని ప్రభుత్వంఎగ్గొట్టిందని మండిపడ్డారు. రూ. 15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టడం వల్ల దాదాపు 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారమైందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు ప్రామిస్ చేసిన 'యువ వికాసం భరోసా కార్డులు', 2 లక్షల ఉద్యోగాల ఊసే లేదని విమ ర్శించారు. బీజేపీ చేసిన ఈ పోస్టర్ల దాడిపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. ప్రతిపక్షాలు కావాలనే బురదజల్లుతున్నాయని, అసెంబ్లీ వేదికగా తాము చేసిన 1000 రోజుల అభివఅద్ధిని గణాం కాలతో సహా నిరూపిస్తామని సీఎం రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ మంత్రులు సవాల్ విసురుతున్నారు. నగరంలో కొన్ని చోట్ల కాంగ్రెస్, బీజేపీ శ్రేణుల మధ్య ఈ పోస్టర్ల విషయమై స్వల్ప ఉద్రిక్తతలు కూడా చోటుచేసుకున్నాయి.

## ఉద్యోగ నియామకాలు

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న తరుణంలో ప్రతిపక్షాలైన బీజేపీ, బీఆర్ఎస్‌లు విమర్శిస్తున్న ప్రధానాంశాలలో "ఉద్యోగ నియామకాలు" అత్యంత కీలకమైనవిగా మారాయి. కాంగ్రెస్ ప్రభుత్వం 2026 జూన్ నాటికి 1 లక్ష ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని ఇచ్చిన మాటను తప్పిందని బీజేపీ తన చార్జ్‌షీట్‌లో ఆరోపించింది. 'యువ వికాసం భరోసా కార్డులు' మరియు నిరుద్యోగ భఅతి ఊసే లేదని మండిపడింది. ఎన్నికల ముందు ఇచ్చిన 'జాబ్ క్యాలెండర్' ప్రామిస్‌ను కాంగ్రెస్ తుంగలో తొక్కిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఉద్యోగాల భర్తీలో జాప్యం, పరీక్షల నిర్వహణలో వైఫల్యాలపై నిరు ద్యోగ యువతతో కలిసి బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చింది. ప్రతిపక్షాల ఆరోపణలను కాం గ్రెస్ గట్టిగా తిప్పికొడుతోంది. తాము అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు దాదాపు 70,000 ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను విజయవంతంగా పూర్తి చేశామని, మిగిలిన లక్ష్యాలను కూడా వేగంగా అందుకుంటామని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన పేపర్ లీకేజీల వ్యవస్థను మార్చి, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ను పూర్తి పారదర్శకంగా మార్చామని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పేర్కొన్నారు. రాజకీయ వేడి ఎలా ఉన్నప్పటికీ, ప్రస్తుత సెప్టెంబర్ 2026 లో నిరుద్యోగ అభ్యర్థులకు మేలు చేకూర్చేలా టీజీపీఎస్సీ కీలక అడుగులు వేస్తోంది. సెప్టెంబర్ నెలలో టీజీపీఎస్సీ వరుసగా 15 కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లను విడుదల చేయడానికి సర్వం సిద్ధం చేసింది. ఆర్థిక శాఖ ఆమోదించిన మొత్తం 3,800 ప్రభుత్వ పోస్టుల భర్తీకి ఈ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ జరగనుంది. ఇందులో సుమారు 1,398 అటెండెంట్‌పోస్టులు ఉండడం విశేషం. ఈ రాబోయే పరీక్షలను మరింత పారదర్శకంగా ఉంచడానికి కం ప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంలో నిర్వహించేం దుకు కమిషన్ ప్రణాళికలు సిద్ధం చేసింది. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ 70,000 ఉద్యోగాల భర్తీ మరియు ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న మిగిలిన 30,000 ఉద్యోగాల జాబ్ క్యాలెండర్ పై తీవ్ర చర్చ జరిగే అవకాశం ఉంది.

## స్థానిక ఎన్నికల వ్యూహాలు

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల మైలురాయిని దాటిన తరుణంలో, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు (గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ మరియు మున్సిపాలిటీలు) మూడు ప్రధాన పార్టీలకు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారాయి. ఈ ఎన్నికలను అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల తర్వాత వచ్చే "సెమీఫైనల్స్"గా భావిస్తుండటంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు క్షే త్రస్థాయిలో గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నాయి. వెయ్యి రోజుల పాలనా విజయాలు, రూ.2 లక్షల రైతు రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం వంటి 'ఆరు గ్యారంటీల' లబ్ధిదారుల అండతో గ్రామాల్లో క్లీన్ స్వీప్ చేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే నామినేటెడ్ పోస్టులు, మార్కెట్ కమిటీ పదవులను భర్తీ చేసి, పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపేందుకు సీఎం రేవంత్ రెడ్డి వ్యూహం రచిస్తున్నారు. సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీకే స్థానిక ఎన్నికల్లో మొగ్గు ఉ ంటుంది కాబట్టి, ఆ సానుకూలతను పూర్తిగా వాడుకోవాలని చూస్తోంది.

## తిరిగి పుంజుకోవడం బీఆర్ఎస్ లక్ష్యం

అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో తగిలిన ఎదురుదెబ్బల తర్వాత బీఆర్ఎస్‌కు ఈ స్థానిక ఎన్నికలు జీవన్మరణ సమస్యగా మారాయి. గ్రామీణ ఓటర్లను తిరిగి తమ వైపు తిప్పుకోవడానికి కేసీఆర్, కేటీఆర్ క్షేత్రస్థాయి పర్యటనలకు సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పూర్తి స్థాయి రుణమాఫీ కాలేదని, రైతు భరోసా నిధులు వేయలేదని, స్థానిక సంస్థల నిధులను ప్రభుత్వం దారి మళ్లించిందని గ్రామాల్లో విస్తఅతంగా ప్రచారం చేయాలని డిసైడ్ అయ్యారు. కాంగ్రెస్ లేదా బీజేపీ వైపు వలస వెళ్లకుండా తమ పార్టీలోని బలమైన స్థానిక నాయకులను కాపాడుకోవడంపై కేటీఆర్ ప్రత్యేక దఅష్టి పెట్టారు.

## గ్రామాల్లోకి కమలం!

సాధారణంగా పట్టణాల్లో బలంగా ఉండే బీజేపీ, ఈసారి స్థానిక ఎన్నికల ద్వారా గ్రామాల్లోకి చొచ్చుకెళ్లాలని చూస్తోంది. ఇందుకు " వెయ్యి రోజుల కాంగ్రెస్ వైఫల్యాల పోస్టర్ ప్రచారం" బాగా ఉపయోగపడుతుందని భావిస్తోంది. గ్రామ పంచాయతీల అభివఅద్ధికి నరేంద్ర మోదీ ప్రభు త్వం నేరుగా ఇస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధుల గురించి రైతులకు, గ్రామీణ ప్రజలకు వివరించి ఓట్లు అడగాలని బీజేపీ వ్యూహం. కాంగ్రెస్, బీఆర్ఎస్ అసంతఅప్త నేతలను ఆకర్షించి, వారి ద్వారా స్థానిక సంస్థల్లో గెలిచి తామే అసలైన ప్రత్యామ్నాయం అని నిరూపించుకోవాలని చూ స్తోంది.

## ఎన్నికల సంఘం కసరత్తు

రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు, ఓటర్ల జాబితా తయారీకి కసరత్తులు చేస్తోంది. బీసీ రిజర్వేషన్ల గణన మరియు కులగణన ప్రక్రియ పూర్తయిన వెంటనే నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. తెలంగాణలో స్థానిక సంస్థల (గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపాలిటీలు) ఎన్నికల నిర్వహణకు అత్యంత కీలకమైన బీసీ రిజర్వేషన్ల స్థిరీకరణ ప్రక్రియపై రాష్ట్ర ప్రభుత్వం మరియు బీసీ కమిషన్ అత్యంత వేగంగా అడుగులు వేస్తున్నా యి. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల శాతాన్ని శాస్త్రీయంగా పెంచడానికి వీలుగా రాష్ట్రవ్యాప్తంగా "సమగ్ర ఇంటింటి సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి మరియు కుల సర్వే" నిర్వహించాలని ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం స్థానిక సంస్థల్లో బీసీలకు ఉన్న రిజర్వేషన్లను చట్టబద్ధంగా పెంచాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉంది. ఈ కుల గణన ద్వారా వచ్చే ఖచ్చితమైన జనాభా లెక్కల ఆధారంగానే రిజర్వేషన్ల శాతాన్ని ఖరారు చేస్తారు.

## రంగంలోకి కొత్త బీసీ కమిషన్

నూతనంగా ఏర్పాటైన తెలంగాణ బీసీ కమిషన్ కు క్షేత్రస్థాయిలో బీసీల వెనుకబాటుతనం, జ నాభా నిష్పత్తిపై అధ్యయనం చేసే బాధ్యతలను అప్పగించారు. స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ఈ నివేదికను సిద్ధం చేయాలని ప్రభుత్వం గడువు విధించింది. కమిషన్ వివిధ జిల్లాల్లో పర్యటించి, బీసీ సంఘాల నుంచి వినతులు, సూచనలను సేకరిస్తోంది. గతంలో రిజర్వేషన్ల పెంపుపై కోర్టులు స్టే ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. అందువల్ల ఈసారి ఎలాంటి లీగల్ సమస్యలు రాకుండా సుప్రీంకోర్టు సూచించిన 'ట్రిపుల్ టెస్ట్' నిబంధనలను ప్రభుత్వం పాటిస్తోంది. ఇందు లో భాగంగా బీసీల వెనుకబాటుతనాన్ని పరిశీలించడానికి ఒక ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు పూర్తయింది. కమిషన్ సిఫార్సుల మేరకు స్థానిక సంస్థల వారీగా అవసరమైన రిజర్వేషన్ల శాతాన్ని సేకరిస్తారు. మొత్తం రిజర్వేషన్లు (ఎస్సీ/ ఎస్టీ/ బీసీ లన్నీ కలిపి) 50 శాతం పరిమితిని దాట కుండా జాగ్రత్తలు తీసుకుంటారు (ఒకవేళ దాటాల్సి వస్తే దానికి బలమైన చట్టబద్ధమైన గణాంకాలను సిద్ధం చేయడం).

## రాజకీయ వ్యూహం

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు మెరుగైన స్థానాలు క ల్పిస్తామని, రిజర్వేషన్ల స్థిరీకరణ తర్వాతే ఎన్నికలకు వెళ్తామని కాంగ్రెస్ స్పష్టం చేస్తోంది. రిజర్వేషన్ల స్థిరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలను కావాలనే ఆలస్యం చేస్తోందని బీఆర్ఎస్, బీజేపీలు ఆరోపిస్తున్నాయి. బీసీలకు కనీసం 42% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. బీసీ కమిషన్ సమర్పించే నివేదిక మరియు కుల గణన డేటా ఆధారంగారాష్ట్ర కేబినెట్ త్వరలోనే స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల తుది శాతాన్ని అధికారికంగా ప్రకటించనుంది.

## ఓటర్ల జాబితా సవరణ

తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా సవరణ మరియు వార్డుల పునర్విభజన ప్రక్రియలు ప్రస్తుతం అత్యంత కీలకమైన, వివాదాస్పద దశకు చేరుకున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. దీని కింద దాదాపు 48 లక్షల నుండి 90 లక్షల మంది వరకు ఓటర్లకు నోటీసులు జారీ చేయడం కలకలం రేపుతోంది. అందుబాటులో లేని, ఇల్లు మారిన, మరణించిన, రెండు చోట్ల ఓటున్న... ఈ ఏఎస్‌డీడీ కేటగిరీల కింద దాదాపు 14% నుండి 22% వరకు ఓటర్ల పేర్లను ముసాయిదా జాబితా నుండి తొలగించినట్లు నివేదికలు వస్తున్నాయి. హైదరాబాద్ పాతబస్తీతో పాటు పలు నియోజకవర్గాల్లో ఈ తొలగింపులపై రాజకీయ పార్టీలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. నోటీసులు అందుకున్న ఓటర్లు, 'నో మ్యాపింగ్' కేటగిరీలో ఉన్నవారి వివరాలను సరిచూడటానికి బూత్ లెవెల్ అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సవరణల అనంతరం సేకరించిన క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం తర్వాత అక్టోబర్ 19 న ఓటర్ల తుది జాబితాను అధికారికంగా విడుదల చేయనున్నారు.

## వార్డుల పునర్విభజన

గత కొంతకాలంగా విలీనమైన గ్రామాలు, నూతనంగా ఏర్పాటైన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు మరియు పంచాయతీల భౌగోళిక సరిహద్దుల ఆధారంగా వార్డుల పునర్విభజన ప్రక్రియ సాగుతోంది. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ ఎంసీ) ఎన్నికల కో సం ప్రభుత్వం సరికొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా ప్రతిపాదిత పౌర నిర్మాణంలో హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి పరిధులను కలుపుతూ మొత్తం 400 కార్పొరేటర్‌స్థానాలు, 3 మేయర్ పదవులు ఉండేలా వార్డుల విభజన కసరత్తు జరుగుతోంది. గ్రామాల్లో జనాభా నిష్పత్తికి అనుగుణంగా వార్డులను పునర్విభజించే బాధ్యతను జిల్లా పంచాయతీ అధికారులకు అప్పగించారు. మున్సిపాలిటీలలో కూడా పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటర్లను సర్దుబాటు చే స్తూ వార్డుల మ్యాపింగ్‌ను పూర్తి చేస్తున్నారు. ఈ ఓటర్ల జాబితా సవరణ పూర్తి కావడం మరియుప్రభుత్వం చేపట్టే బీసీ కులగణన రిజర్వేషన్ల ప్రక్రియ ముగియడంపైనే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఆధారపడి ఉంటుంది.

## రాజకీయ సమీకరణలు: ఉమ్మడి రంగారెడ్డి జిల్లా

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలో ప్రస్తుత రంగారెడ్డి, మేడ్చెల్-మల్కాజ్‌గిరి, వికారాబాద్ జిల్లా లున్నాయి. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి వికారాబాద్ జిల్లాపై ప్రత్యేక దఅష్టి పెట్టారు. రాబోయే ఎన్నికల్లో ఈ ప్రాంతంలో క్లీన్ స్వీప్ చేస్తామని బీజేపీ ధీమా వ్యక్తం చేస్తోంది. కాంగ్రెస్ వైఫల్యాల పై ఇక్కడ గ్రామీణ స్థాయిలో బీజేపీ బలమైన క్యాంపెయిన్ నిర్వహిస్తోంది. స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేల అండతో ఈ జిల్లాలో తన పట్టును నిలుపుకోవాలని కాంగ్రెస్ గట్టి ప్రయత్నాలు చేస్తోం ది.

## జీహెచ్ఎంసీ

హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి పరిధులను కలుపుతూ 400 కార్పొరేటర్ స్థానాలు, 3 మేయర్ పదవుల ప్రతిపాదనతో వార్డుల పునర్విభజన జరుగుతుండటంతో ఇక్కడ రాజకీయ వేడి పీక్స్‌కు చేరింది. హైదరాబాద్ పరిధిలో సుమారు 14% నుండి 22% వరకు ఓటర్ల పేర్లను ముసాయిదా జాబితా నుండి తొలగించడంపై (ఏఎస్‌డీడీకేటగిరీ కింద) బీజేపీ మరియు ఎంఐ ఎం (ఏఐఎంఐఎం) పార్టీలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో క్లీన్ స్వీప్ చేసిన బీఆర్ఎస్, పార్లమెంట్ ఎన్నికల్లో పుంజుకున్న బీజేపీ, మైనారిటీ ఓట్ బ్యాంక్ ఉన్న ఏఐఎంఐఎం మరియు అధికార బలంతో ఉ న్న కాంగ్రెస్ మధ్య ఇక్కడ చతుర్ముఖ పోరు జరగనుంది.

## ఉమ్మడి ఖమ్మం, నల్గొండ జిల్లాలు

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు ఇతర కీలక మంత్రుల ప్రాతినిధ్యం వల్ల ఈ జిల్లాల్లో కాంగ్రెస్ అత్యంత బలంగా ఉంది. రూ. 2 లక్షల రైతు రుణమాఫీ నిధులు ఎ క్కువగా ఈ జిల్లాల రైతులకు అందడంతో కాంగ్రెస్ దీనిని ప్రధాన అస్త్రంగా వాడుకుంటోంది. గతంలో బలమైన క్యాడర్ ఉన్న బీఆర్ఎస్, రుణమాఫీ కానీ రైతులను మరియు రైతు భరోసా బకాయిల అంశాన్ని లేవనెత్తుతూ ఇక్కడ తిరిగి పుంజుకోవడానికి ప్రయత్నిస్తోంది.

## ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలు

ఉత్తర తెలంగాణలో బీజేపీ పార్లమెంట్ ఎన్నికల విజయాల తర్వాత మరింత ఉత్సాహంతో ఉంది. గ్రామ పంచాయతీలకు కేంద్రం ఇచ్చే 15వ ఆర్థిక సంఘం నిధుల అంశాన్ని బీజేపీ ఇక్కడ బలంగా ప్రచారం చేస్తోంది. ఈ జిల్లాల్లో బీసీ జనాభా అధికంగా ఉండటంతో, ప్రభుత్వం చేపట్టబోయే బీసీ రిజర్వేషన్ల స్థిరీకరణ మరియు కులగణన ఫలితాలు ఇక్కడి పంచాయతీ ఎన్నికల గెలుపోటములను శాసించనున్నాయి.



22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



శుక్రవారం 04-09-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 144 రూ.॥ 6.00





- Fierce battle of strategies and counter-strategies
- Congress banking on its '1,000 days of development'
- BRS releases charge sheet on Congress's failures
- BJP positions itself as the alternative
- Assembly set to become a battleground over farm loan waivers
- BJP launches poster campaign targeting government failures
- Job recruitment emerges as a crucial issue
- TGPSC set to release 15 new job notifications
- Voter list revision still mired in controversy
- New BC Commission steps into action
- Ward delimitation process underway
- Consolidation of BC votes and caste census to determine election outcomes

# Intense triangle politics in the state!

**Hyderabad , NetiDhathri :**

The three-way political contest among Congress, BRS, and BJP in Telangana has become highly intense. The three parties are locked in a fierce battle on the ground, employing various strategies and counter-strategies against one another. The ruling Congress party is highlighting its "1,000 days of development" while countering BRS's alleged corruption and BJP's communal politics; simultaneously, it is wooing voters through the implementation of its "Six Guarantees." Meanwhile, BRS is releasing charge sheets detailing the failures of the Congress government. Leveraging the narrative of Telangana's identity against national parties, BRS is conducting continuous reviews to safeguard its political existence. Meanwhile, the BJP is positioning itself as the alternative to both the Congress and the BRS, intensifying its campaign through protests across Hyderabad and leveraging Modi's image and the issue of central funds. A fierce political contest is unfolding among the three parties, centering on issues such as farm loan waivers, job recruitment, and the struggle for dominance in the upcoming local body elections.

**Farm Loan Waiver**

As the Congress government in Telangana reaches the milestone of 1,000 days in office, the issue of "farm loan waivers" has emerged as a major political battle ground among the Congress, BRS, and BJP. Having made the waiver of crop loans up to ₹ 2 lakh a flagship initiative, the Congress is vigorously defending the scheme against criticism. The government proudly asserts that it has released over ₹ 20,600 crore in multiple phases, benefiting more than 25 lakh farming families. Agriculture Minister Tummala Nageswara Rao claims that they have disbursed larger sums of money much faster than the previous BRS government, which had implemented only a piecemeal waiver over its ten-year tenure. The government has also promised to resolve pending waivers for remaining farmers—held up by issues like Aadhaar and ration card linking or joint account complications—without leaving anyone behind. Meanwhile, BRS cadres, led by KTR, have lashed out at the government's 1,000-day report card, vehemently criticizing the administration for failing to deliver the full-scale loan waiver that was promised. Senior leaders like Harish Rao are criticizing the government, stating that lakhs of eligible farmers have suffered losses due to the imposed ration card regulations and family identification criteria. The BRS has launched a state-wide campaign criticizing the Congress for neglecting the 'Rythu Bharosa' arrears of ₹ 15,000 per acre and the promised ₹ 12,000 allowance for the poorest agricultural laborers. Meanwhile, the BJP has released a charge sheet titled "1000 Days, 1000 Lies," describing the Congress government's 1,000-day tenure as deceptive. The BJP alleges that while agricultural debt in the state stands at approximately ₹ 39,500 crore, the government has limited the loan waiver to only half that amount and excluded over 22 lakh farming families from the scheme. The BJP is preparing a special action plan to gather details of farmers whose loans were not waived and to fight on their behalf at the grassroots level.

**Poster Campaign against Government Failures**

To mark the occasion of the Congress government completing 1,000 days in power in Telangana, the BJP launched an intense and satirical "poster campaign" across Hyderabad city today (September 2, 2026). The stir caused by these political posters has created intense suspense in state politics. These posters were widely pasted starting at midnight in key, strategic locations across Hyderabad—including the vicinity of Chief Minister Revanth Reddy's residence, the Telangana Assembly and Secretariat premises, Jubilee Hills, and other major city intersections. The posters depict Chief Minister Revanth Reddy carrying a large bundle of money, while the people of the state are shown standing empty-handed (as if begging). Slogans printed in bold letters on the posters claim that "Congress-style governance" amounts to nothing but lies and deception. Alongside the poster campaign, BJP leaders (MLA Payal Shankar and MLC Anji Reddy) officially released a charge sheet highlighting the Congress government's failures. They alleged that the government deceived women by promising a monthly allowance of ₹ 2,500, resulting in a loss of approximately ₹ 83,300 per woman. They lashed out at the government for failing to provide the 'Rythu Bharosa' financial assistance of ₹ 15,000 per acre over the last three seasons. They also criticized the government for leaving fee reimbursement arrears of ₹ 15,000 crore unpaid, thereby jeopardizing the future of nearly 40 lakh students. Furthermore, they criticized the lack of any action regarding the promised 'Yuva Vikasam Bharosa' cards for the unemployed and the pledge to create 2 lakh jobs. The Congress party has reacted strongly to this poster campaign by the BJP. CM Revanth Reddy and Congress ministers have challenged the opposition, asserting that the latter are deliberately engaging in a smear campaign, and declaring that they will prove—with statistics—the development achieved over the past 1,000 days on the floor of the Assembly. Minor tensions also arose between Congress and BJP cadres in some parts of the city over these posters.

**Job Recruitment**

As the Congress government in Telangana completes 1,000 days in office, the issue of "job recruitment" has emerged as a key point of criticism from opposition parties like the BJP and BRS. In its charge sheet, the BJP alleged that the Congress government reneged on its promise to fill one lakh government job vacancies by June 2026. The party lashed out, noting the complete absence of any action regarding 'Yuva Vikasam Bharosa Cards' and the promised unemployment allowance. BRS Working President KTR criticized the Congress for disregarding its pre-election promise of a 'Job Calendar.' The BRS has called for protests alongside unemployed youth, citing delays in recruitment and failures in conducting examinations. The Congress is strongly refuting these opposition allegations. The government maintains that it has successfully completed the recruitment of approximately 70,000 government jobs since assuming office and asserts that it will rapidly meet the remaining targets. Chief Minister Revanth Reddy himself stated that the system of paper leaks prevalent during the previous administration has been overhauled and the Telangana Public Service Commission (TGPSC) has been transformed into a fully transparent body. Amidst the political heat, the TGPSC is taking significant steps to benefit unemployed aspirants as of September 2026. TGPSC has finalized preparations to release a series of 15 new job notifications in September. This recruitment drive aims to fill a total of 3,800 government posts approved by the Finance Department; notably, this includes approximately 1,398 attendant posts. To ensure greater transparency, the Commission has planned to conduct these upcoming examinations using a computer-based testing (CBT) format. Intense discussions are expected during the upcoming Assembly session regarding the filling of these 70,000 posts and the release of a job calendar for the additional 30,000 posts demanded by the opposition.

**Local Election Strategies**

As the Congress government in Telangana crosses the 1,000-day milestone, the upcoming local body elections (covering Gram Panchayats, MPTCs, ZPTCs, and municipalities) have become a matter of high prestige for the three major political parties. Viewed as the "semi-finals" following the Assembly and Lok Sabha elections, the Congress, BRS, and BJP are formulating strategies focused on securing victories at the grassroots level. The Congress party aims to achieve a clean sweep in rural areas by leveraging the support of beneficiaries of its 'Six Guarantees,' such as the ₹ 2lakh farm loan waiver and free bus travel. Chief Minister Revanth Reddy is devising a strategy to fill nominated posts and election committee positions before the local election notification is issued, thereby infusing new enthusiasm into the party cadre. Since the ruling party typically holds an advantage in local elections, Congress intends to fully capitalize on this favorable position.

**BRS Aims for a Comeback**

Following setbacks in the Assembly and Lok Sabha elections, these local elections have become a make-or-break issue for the BRS. KCR and KTR are preparing for grassroots tours to win back rural voters. They have decided to campaign extensively in villages, highlighting issues such as the Congress government's failure to implement a full loan waiver, the non-disbursement of 'Rythu Bharosa' funds, and the diversion of local body funds. KTR is focusing specifically on retaining strong local leaders within the party to prevent them from defecting to the Congress or BJP.

**The Lotus Makes Inroads into Villages!**

The BJP, typically strong in urban areas, is aiming to penetrate rural areas through the upcoming local body elections. It believes that a campaign highlighting "1,000 days of Congress failures" will be highly effective in this effort. The party's strategy involves seeking votes by explaining to farmers and rural residents how the Narendra Modi government is directly providing 15th Finance Commission funds for the development of Gram Panchayats. By attracting disgruntled leaders from the Congress and BRS parties and securing victories in local bodies through them, the BJP hopes to prove itself as the genuine political alternative.

**Election Commission Preparations**

The State Election Commission is also actively preparing for the conduct of local body elections and the compilation of voter lists. A notification is likely to be issued immediately after the completion of the BC (Backward Classes) reservation enumeration and the caste census process. The state government and the BC Commission are moving swiftly on the crucial task of finalizing BC reservations, a key step for conducting local body elections (covering Gram Panchayats, MPTCs, ZPTCs, and municipalities) in Telangana. The government has already issued orders to conduct a comprehensive, state-wide "door-to-door social, economic, educational, employment, and caste survey" to facilitate a scientific increase in the percentage of BC reservations in local bodies. The government is committed to legally increasing the existing reservation quota for BCs in local bodies. The final reservation percentage will be determined based on the accurate population data obtained through this caste census.

**New BC Commission Steps in**

The newly constituted Telangana BC Commission has been entrusted with the responsibility of studying the backwardness and population ratio of Backward Classes (BCs) at the grassroots level. The government has set a deadline to finalize this report before the notification for local body elections is issued. The Commission is touring various districts to gather representations and suggestions from BC associations. In the past, courts have stayed moves to increase reservations; therefore, to avoid legal hurdles this time, the government is adhering to the 'Triple Test' criteria mandated by the Supreme Court. As part of this process, a dedicated commission has been established to assess the backwardness of BCs. Based on the Commission's recommendations, the necessary reservation percentages for local bodies will be determined. Care is being taken to ensure that total reservations (combining SC, ST, and BC categories) do not exceed the 50% limit (or, if exceeding it becomes necessary, to prepare robust legal and statistical data to justify it).

**Political Strategy**

The Congress party has clarified that, in fulfillment of its election manifesto promises, it will ensure better representation for BCs in local bodies and proceed with elections only after finalizing reservation quotas. Meanwhile, the BRS and BJP allege that the Congress government is deliberately delaying local body elections under the pretext of finalizing reservations. Opposition parties are demanding that a minimum of 42% reservation be provided for BCs. Based on the report submitted by the BC Commission and the caste census data, the State Cabinet will soon officially announce the final percentage of BC reservations in local bodies.

**Voter List Revision**

The processes of revising the voter list and delimiting wards for the upcoming local body elections in Telangana have reached a critical and contentious stage. A special revision of the voter list is currently underway across the state. The issuance of notices to a vast number of voters—ranging from approximately 48 lakh to 90 lakh—has caused a stir. Reports indicate that between 14% and 22% of names have been removed from the draft list under the 'ASDD' categories (Absent, Shifted, Dead, and Duplicate/Double entries). Political parties are raising objections regarding these deletions in several constituencies, including Hyderabad's Old City. Booth-level officers are conducting special meetings to verify the details of voters who received notices and those listed under the 'No Mapping' category. Following the resolution of claims and objections raised during this revision process, the final voter list is scheduled to be officially released on October 19, 2026.

**Ward Delimitation**

The process of ward delimitation is proceeding based on the geographical boundaries of recently merged villages, as well as newly formed municipalities, corporations, and panchayats. The government is formulating fresh plans for the upcoming Greater Hyderabad Municipal Corporation (GHMC) elections. As part of this initiative, an exercise is underway to reorganize wards for the proposed civic structure, encompassing the Hyderabad, Cyberabad, and Malkajgiri jurisdictions, with a total of 400 corporator seats and three mayoral posts. District Panchayat officials have been entrusted with the responsibility of delimiting wards in rural areas based on population ratios. Similarly, in municipalities, the mapping of wards is being finalized by realigning voters according to polling stations. The notification for local body elections hinges on the completion of the voter list revision and the government's process regarding BC caste enumeration and reservations.

**Political Dynamics in the Districts: Erstwhile Ranga Reddy District**

The erstwhile Ranga Reddy district comprises the current districts of Ranga Reddy, Medchal-Malkajgiri, and Vikarabad. Union Minister G. Kishan Reddy is focusing specifically on Vikarabad district. The BJP is confident of achieving a clean sweep in this region during the upcoming elections. The party is conducting a vigorous campaign at the grassroots level, highlighting the failures of the Congress party. Meanwhile, the Congress is making concerted efforts to retain its hold on the district, backed by local ministers and MLAs.

**GHMC**

Political temperatures have soared as the delimitation of wards is underway, proposing 400 corporator seats and three mayoral posts across the Hyderabad, Cyberabad, and Malkajgiri regions. The BJP and MIM (AIMIM) have raised strong objections regarding the removal of approximately 14% to 22% of voters' names from the draft electoral rolls (under the ASD category) in the Hyderabad area. A four-way contest is shaping up here among the BRS (which achieved a clean sweep in the Assembly elections in Hyderabad), the BJP (which gained momentum during the parliamentary elections), the AIMIM (with its minority vote bank), and the Congress (backed by the strength of being in power).

**Undivided Khammam and Nalgonda Districts**

The Congress party holds a strong position in these districts, represented by Agriculture Minister Tummala Nageswara Rao and other key ministers. The party is leveraging the ₹ 2 lakh farm loan waiver—which benefited a large number of farmers in these districts—as a major campaign tool. Meanwhile, the BRS, which previously commanded a strong cadre, is attempting to regain ground by highlighting issues such as farmers who did not receive the loan waiver and pending 'Rythu Bharosa' payments.

**Undivided Karimnagar and Nizamabad Districts**


The BJP is buoyed by its parliamentary election victories in North Telangana. The party is actively campaigning on the issue of the 15th Finance Commission funds allocated by the Centre to Gram Panchayats. Given the significant BC population in these districts, the outcomes of the upcoming panchayat elections will be determined by the results of the caste census and the government's move to stabilize BC reservations.




22ND ANNIVERSARY

# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక


శుక్రవారం 04-09-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 144 రూ॥ 6.00


# కొండా సురేఖ బర్తరఫ్



- మంత్రివర్గం నుంచి ఉద్వాసన
- రాజీనామాకు నిరాకరించిన సురేఖ
- బర్తరఫ్ నిర్ణయం తీసుకున్న రేవంత్
- గవర్నర్‌కు సీఎం రేవంత్ రెడ్డి లేఖ
- సీఎం నిర్ణయానికి హైకమాండ్ ఓకే..
- చిన్నారెడ్డిపైనా కాంగ్రెస్ పార్టీ వేటు

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఊహించిన పరిణామమే చోటుచేసుకుంది. కొండా సురేఖ రాజీనామాకు నిరాకరించడంతో ఆమెను మంత్రివర్గం నుంచి తక్షణమే తొలగిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆమెను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసేందుకు ప్రతిపాదించిన అధికారిక సిఫారసు లేఖను సీఎంఓ ఇప్పటికే గౌరవ గవర్నర్‌కు పంపింది. కొంతకాలంగా కొండా సురేఖ వ్యవహారశైలి ప్రభుత్వానికి, పార్టీకి ఇబ్బందికరంగా మారింది. సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. చివరికి సీఎం కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకోవడం, కొండా సురేఖ కుమార్తె సీఎంపై వ్యక్తిగత విమర్శలు చేయడంతో పరిస్థితి చేయి దాటిపోయింది. పీసీసీ క్రమశిక్షణా కమిటీ పదవుల నుంచి తప్పించాలని సిఫారసు చేయడంతో హైకమాండ్ ఈ నిర్ణయానికి ఆమోదం తెలిపినట్లు సమాచారం.
రాజీనామా చేయాలని అధిష్టానం సూచించినా వెనక్కి తగ్గని కొండా సురేఖపై నేరుగా బర్తరఫ్ వేటు వేయడం, అదే సమయంలో కీలక నామినేటెడ్ పోస్టులను నింపడం ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన రాజకీయ, పరిపాలనా ముద్రను బలంగా చాటుకుందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి.
సురేఖ న్యూఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి తనపై తీసుకున్న క్రమశిక్షణా చర్యలను తీవ్రంగా ప్రశ్నించిన మరుసటి రోజే ఈ పరిణామం చోటుచేసుకుంది. క్రమశిక్షణారాహిత్య ఆరోపణలపై పార్టీ చర్య తీసుకోవాలనుకుంటే ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆమె వాదించారు. ముఖ్యమంత్రి, ఇతర కాంగ్రెస్ నాయకులపై సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో సురేఖపై చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం ఇప్పుడు ముఖ్యమంత్రికి, కొండా కుటుంబానికి మధ్య ప్రత్యక్ష రాజకీయ ఘర్షణగా మారింది. ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటన ముగించుకుని ఈ సాయంత్రం హైదరాబాద్‌కు తిరిగి వస్తున్నారు. ఆయన శంషాబాద్ విమానాశ్రయం నుంచి నల్గొండ క్రాస్ రోడ్స్‌కు చేరుకుని, అక్కడ చంచల్‌గూడ--సంతోష్ నగర్ స్టీల్ ఫ్లైఓవర్‌ను ప్రారంభిస్తారు. అనంతరం అక్కడే జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు.

# నన్ను తొలగించడం కుట్రే!

- రాజీనామా చేయమని నన్నెవరూ అడగలేదు
- బ్లాక్‌మెయిల్ చేసి నన్ను బర్తరఫ్ చేయించారు
- నా కుమార్తె వ్యాఖ్యలకు నేనెలా బాధ్యురాలిని?
- కాంగ్రెస్‌లోనే ఉంటా.. పార్టీ మారను
- బీసీ మహిళా మంత్రిగా అణచివేతకు గురయ్యా
- రేవంత్ తన నిర్ణయంపై ఆత్మపరిశీలన చేసుకోవాలి
- బర్తరఫ్‌పై కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు



## రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం చోటుచేసుకుంది. మంత్రివర్గం నుంచి తనను బర్తరఫ్ చేయడంపై మాజీ మంత్రి కొండా సురేఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. తనను తొలగించడం వెనుక కుట్ర ఉందని, రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడి తనను బర్తరఫ్ చేయించారని ఆరోపించారు. తనను తొలగించకపోతే తాను తప్పుకుంటానని రేవంత్ అధిష్ఠానాన్ని బెదిరించారని ఆమె వ్యాఖ్యానించారు.
రాజీనామా చేయాలని తనను ఎవరూ అడగలేదని, కనీసం తన వివరణ కూడా తీసుకోకుండా ఏకపక్షంగా తొలగించారని సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. అధిష్ఠానం నుంచి తనకు ఎలాంటి సమాచారం రాలేదన్నారు. తనతో మాట్లాడి, వివరణ తీసుకున్న తర్వాత నిర్ణయం తీసుకుని ఉండాల్సిందని పేర్కొన్నారు. ఉరిశిక్ష పడిన ఖైదీని కూడా చివరి కోరిక అడుగుతారని, కానీ దశాబ్దాలుగా ప్రజల్లో ఉన్న తనను మాత్రం ఎలాంటి వివరణ అడగకుండా తొలగించారని అన్నారు.
కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించేందుకు కాంగ్రెస్ హైకమాండ్ ఆమోదం తెలిపిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్‌కు సిఫారసు లేఖ పంపిన విషయం తెలిసిందే.

### నన్ను తొలగించేందుకు కుట్ర

తనపై వేం నరేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, కొండల్‌రెడ్డి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి కుట్ర చేశారని సురేఖ ఆరోపించారు. తన మాజీ ఓఎస్‌డీ సుమంత్‌పై కూడా కుట్రలు జరుగుతున్నాయని, తమ కుటుంబాన్ని వేధించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. సుమంత్‌పై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తన కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలను రాజకీయంగా ఉపయోగించుకుని తనను లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు. సుస్మిత స్వతంత్ర వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి అని, ఆమె వ్యక్తిగత అభిప్రాయాలను తాను ఖండించాల్సిన అవసరం లేదన్నారు. తన కుమార్తె వ్యాఖ్యలకు తనను ఎలా బాధ్యురాలిని చేస్తారని ప్రశ్నించారు.

### కాంగ్రెస్‌ను వీడను

ప్రస్తుతం పార్టీ మారే ఆలోచన లేదని కొండా సురేఖ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై తనకు అభిమానం ఉందన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తర్వాత తాను ఎక్కువగా అభిమానించింది రేవంత్‌రెడ్డినేనని చెప్పారు. రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు కావాలని, ఆ తర్వాత ముఖ్యమంత్రి కావాలని కోరుకున్నవారిలో తానే ముందున్నానని గుర్తుచేశారు. తనపై చర్యలు తీసుకున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీపై తన విశ్వాసం చెదరలేదన్నారు.
2018లో కూడా ఇదే 'దుష్టశక్తులు' తనకు టికెట్ రాకుండా అడ్డుకున్నాయని, అందుకే అప్పట్లో బీఆర్ఎస్ వైపు చూడాల్సి వచ్చిందని తెలిపారు.

### రేవంత్ ఆత్మపరిశీలన చేసుకోవాలి

రేవంత్ రెడ్డిని చాలామంది విమర్శిస్తున్నా తన విషయంలోనే ఎందుకు ఇంత తీవ్రంగా స్పందించారో సీఎం ఆత్మపరిశీలన చేసుకోవాలని సురేఖ అన్నారు. గతంలో మల్లు రవి, మాజీ ముఖ్యమంత్రి రోశయ్య, జైపాల్‌రెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీని, ఇందిరాగాంధీని విమర్శించిన సందర్భాలను ఆమె ప్రస్తావించారు. తాను సీఎం రేవంత్ రెడ్డిని గానీ, కాంగ్రెస్ పార్టీని గానీ విమర్శించలేదన్నారు. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనపై చర్యలు తీసుకోవడం బాధాకరమన్నారు. 'రూ. 50 కోట్లు ఇచ్చి పీసీసీ పదవి తెచ్చుకున్నారని' విమర్శించిన వారికి పదవులు ఇచ్చారని ఆరోపించారు. తనను తొలగించినందుకు బాధపడటం లేదని, కానీ కారణం చెప్పకుండా అవమానకరంగా తొలగించడం మాత్రం బాధాకరమన్నారు.

### బీసీ మహిళగా అణచివేత

బీసీ మహిళా మంత్రిగా తాను రాజకీయ అణచివేతకు గురయ్యానని సురేఖ ఆరోపించారు. కారణం చెప్పకుండా తనను తొలగించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నానన్నారు. దీనిపై సీఎం, ఏఐసీసీ కారణం చెప్పాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు.
మంత్రిగా తనకు ఎలాంటి అధికారాలు లేకుండా చేశారని, తన ప్రమేయం లేకుండానే తన శాఖలో కీలక నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. తనకు తెలియకుండా మాజీ ఓఎస్‌డీ సుమంత్‌ను తప్పించారని, అభివృద్ధి విషయంలో తన నియోజకవర్గంపై వివక్ష చూపారని విమర్శించారు. తన శాఖలోని అంశాలపై కడియం శ్రీహరి జోక్యం చేసుకున్నారని, తన శాఖ అధికారులతో సమీక్షలు నిర్వహించినా తనకు సమాచారం ఇవ్వలేదన్నారు.

### మంత్రులు సంతోషంగా ఉన్నారా?

ప్రస్తుతం మంత్రులందరూ సంతోషంగా ఉన్నారా? అని సురేఖ ప్రశ్నించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు గుండెలపై చేయి వేసుకుని నిజం చెప్పాలని అన్నారు. ఎవరూ సంతోషంగా లేరనే విషయం అందరికీ తెలుసన్నారు. ఇప్పటికైనా మంత్రులు, ఎమ్మెల్యేలు బయటకు వచ్చి ధైర్యంగా మాట్లాడాలని సూచించారు. ప్రజలకు సేవ చేయలేకపోతున్నామనే బాధ అందరిలో ఉందన్నారు. పనులు జరగాలంటే ఎవరి వద్దకు వెళ్లాలో తెలియని పరిస్థితిలో ఎమ్మెల్యేలు ఉన్నారని ఆరోపించారు.
ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకునేందుకు సర్వే చేయాలని సూచించారు.

### ఖర్గేకు సురేఖ లేఖ

అధిష్ఠానం చర్యలకు ముందు కొండా సురేఖ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు వివరణాత్మక లేఖ రాశారు. 2026 ఆగస్టు 23న రాసిన ఈ లేఖను తాజాగా ఆమె మీడియాకు విడుదల చేశారు. తాను 31 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నానని, ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అనుభవం ఉందని లేఖలో పేర్కొన్నారు. వరంగల్ ఈస్ట్ ఎమ్మెల్యేగా, అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రిగా పనిచేస్తున్న తన అధికారాలను క్రమంగా కుదించారని ఆరోపించారు.
తన శాఖలకు సంబంధించిన కీలక నిర్ణయాలు సీఎంఓ నుంచి నేరుగా జారీ అవుతున్నాయని, తనను సంప్రదించకుండా నిర్ణయాలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. యాదాద్రి టెంపుల్ ట్రస్ట్ బోర్డు ఏర్పాటు వంటి అంశాల్లో తనకు సమాచారం ఇవ్వలేదన్నారు.
సమ్మక్క-సారలమ్మ ఆలయ అభివృద్ధి నిధులను ఒక్క రోజులోనే రోడ్లు, భవనాల శాఖకు బదిలీ చేశారని ఆరోపించారు. శ్రీరామనవమి సందర్భంగా ప్రభుత్వ ప్రకటనల్లో తన ఫొటోను తొలగించడం తన గౌరవాన్ని దెబ్బతీసిందని లేఖలో పేర్కొన్నారు.

### సుమంత్ వ్యవహారంపైనా ఆరోపణలు

మాజీ ఓఎస్‌డీ సుమంత్‌ను తనకు తెలియకుండా తొలగించారని, పోలీసులు మంత్రి నివాసానికి వచ్చి అరెస్టు చేయడానికి ప్రయత్నించారని సురేఖ ఆరోపించారు. ప్రస్తుతం ఆయనపై నాన్‌బెయిలబుల్ కేసు నమోదు చేశారని తెలిపారు. వరంగల్ ఈస్ట్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఆలస్యం అవుతున్నాయని, స్మార్ట్ సిటీ, మోడల్ బస్ స్టాండ్, బొందివాగు విస్తరణ వంటి పనులు నిలిచిపోయాయని చెప్పారు. కడియం శ్రీహరి దేవాదాయ శాఖ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించినా తనకు సమాచారం ఇవ్వలేదని, అభ్యంతరం తెలిపినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. తన 31 సంవత్సరాల కాంగ్రెస్ సేవను దృష్టిలో ఉంచుకుని తనకు న్యాయం జరిగేలా విచారణ జరపాలని ఖర్గేను కోరినట్లు తెలిపారు. లేఖతో పాటు సంబంధిత వీడియోలు, ఆధారాలు ఉన్న పెన్‌డ్రైవ్‌ను కూడా జత చేసినట్లు వెల్లడించారు.

### ముగ్గురు బీసీ మహిళలకు పదవులు రావడం సంతోషం

తనపై కక్షపూరితంగా చర్యలు తీసుకున్నారని భావిస్తున్నానని సురేఖ అన్నారు. అయితే తన కారణంగా ముగ్గురు బీసీ మహిళలకు పదవులు రావడం సంతోషకరమన్నారు. తన కోసం చిన్నారెడ్డిపై వేటు వేయడం సరికాదని అభిప్రాయపడ్డారు.
తన కుమార్తె వ్యక్తిగత అభిప్రాయాన్ని తప్పుపట్టే అధికారం తనకు లేదన్నారు. అధిష్ఠానానికి తాను ఇచ్చిన లేఖను మీడియాకు విడుదల చేస్తున్నానని, భవిష్యత్ కార్యాచరణపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. జగ్గారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుందని కూడా ఆమె ప్రశ్నించారు.

### తదుపరి అడుగు ఏమిటి?

కేబినెట్ నుంచి బర్తరఫ్ నేపథ్యంలో కొండా సురేఖ తదుపరి రాజకీయ అడుగుపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఎమ్మెల్యే పదవికి, పార్టీకి రాజీనామా చేసే అంశంపై ఆమె తన మద్దతుదారులతో చర్చలు జరుపుతున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.
బర్తరఫ్‌ను అవమానకరంగా భావిస్తున్న ఆమె ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికకు వెళ్లే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే బీజేపీ నుంచి కొండా కుటుంబానికి ఆహ్వానం అందినట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఆమె బీఆర్ఎస్ వైపు వెళ్తారా? లేక బీజేపీలో చేరతారా? అన్న చర్చ కూడా మొదలైంది. అయితే తాజా మీడియా సమావేశంలో మాత్రం తాను కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని సురేఖ స్పష్టం చేశారు. దీంతో ఆమె తదుపరి రాజకీయ నిర్ణయం ఎలా ఉండబోతుందన్నది ఆసక్తికరంగా మారింది.

### సురేఖకు కేఏ పాల్ ఆహ్వానం

మరోవైపు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ కొండా సురేఖను తన పార్టీలోకి బహిరంగంగా ఆహ్వానించారు. "మీ కోసం ప్రజాశాంతి పార్టీ ఉంది.. వేరే పార్టీలోకి వెళ్లకండి" అంటూ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌లో బీసీ నాయకులకు అన్యాయం జరుగుతోందని, రెడ్డి నాయకులకు పెద్దపీట వేస్తూ బీసీ నాయకులను అణచివేస్తున్నారని కేఏ పాల్ ఆరోపించారు. కొండా సురేఖ వంటి బీసీ వర్గానికి చెందిన బలమైన నాయకురాలు తమ పార్టీలోకి వస్తే తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పారు.
బీసీలు, బడుగు బలహీన వర్గాలు ఒక్కటై ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించేందుకు గవర్నర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సిఫారసు లేఖ పంపిన రోజే కేఏ పాల్ చేసిన ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# కేబినెట్‌లో బీసీ వర్గానికి ప్రాధాన్యత..

- సురేఖ, చిన్నారెడ్డి స్థానంలో కొత్త వారికి చాన్స్
- ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్‌గా గద్వాల్ విజయలక్ష్మీ
- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నెరెళ్ల శారద
- కుడా ఛైర్‌పర్సన్‌గా గుండు సుధారాణికి చాన్స్
- బీసీ వర్గానికి చెందిన మహిళలకు అవకాశం



హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్ర ప్రభుత్వం రెండు కీలక పదవుల్లో మార్పులు చేసింది. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి జి. చిన్నారెడ్డిని తొలగించి, ఆ స్థానంలో హైదరాబాద్ మాజీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని నియమించారు. అలాగే తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ నూతన చైర్‌పర్సన్‌గా నెరెళ్ల శారద నియమితులయ్యారు.
తెలంగాణ కాంగ్రెస్‌లో క్రమశిక్షణకు సంబంధించిన వివాదం నడుస్తున్న తరుణంలో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే టి. మేఘారెడ్డిపై చేసిన వ్యాఖ్యల కారణంగా చిన్నారెడ్డి కూడా విమర్శల పాలయ్యారు. కొండా సురేఖ తనపై చర్యల సమయంలో బీసీ కార్డును తెరపైకి తీసుకురావడంతో చిన్నారెడ్డిపైనా వెంటనే చర్యలు
తీసుకున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.
ఇదే సమయంలో బీసీ వర్గానికి ప్రాధాన్యత ఇస్తూ వారి స్థానాల్లో కొత్త నియామకాలు చేపట్టారు. చిన్నారెడ్డి స్థానంలో సీనియర్ నేత కేకే కుమార్తె గద్వాల్ విజయలక్ష్మికి ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నెరెళ్ల శారదను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు.
కొండా సురేఖను బర్తరఫ్ చేయడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణిని కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) ఛైర్‌పర్సన్‌గా నియమించారు. ఇక సురేఖ స్థానంలో కేబినెట్‌లోకి బీసీ వర్గానికి చెందిన మహిళకు అవకాశం ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ స్థానంలో కొత్త మంత్రిగా ఎవరికి అవకాశం దక్కుతుందనేది ఆసక్తికరంగా మారింది. ఢిల్లీ కేంద్రంగా జరిగిన చర్చల్లో కొండా సురేఖ, చిన్నారెడ్డి ఇద్దరిపైనా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పట్టుబట్టినట్లు తెలుస్తోంది. ఫలితంగా హైకమాండ్ ఆమోదంతో వీరిద్దరిపైనా వేటు పడినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# పరకాల నుంచి రేవంత్ పోటీ చేయాలి!

## సీఎంకు సుస్మిత సవాల్.. "మా అమ్మ గొంతును ఎవరూ నొక్కలేరు"

హైదరాబాద్, నేటిధాత్రి:
మంత్రి కొండా సురేఖ బర్తరఫ్‌పై ఆమె కుమార్తె కొండా సుస్మిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తల్లికి అన్యాయం జరిగిందని, బర్తరఫ్ తనను తీవ్రంగా బాధించిందన్నారు. "మా అమ్మ గొంతును ఎవరూ నొక్కలేరు.. రేవంత్‌రెడ్డిని శపిస్తున్నాను" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.
తన తల్లి ప్రాతినిధ్యం వహిస్తున్న పరకాల నియోజకవర్గం నుంచి రేవంత్‌రెడ్డి పోటీ చేయాలని సవాల్ విసిరారు. గతంలో తాను చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగత హోదాలో



చేసినవేనని, ఏ పార్టీకి వ్యతిరేకంగా కాదని స్పష్టం చేశారు.
రేవంత్‌రెడ్డి సోదరుడికి సంబంధించిన షెల్ కంపెనీకి విలువైన భూములను తక్కువ ధరకు కేటాయించారన్న సుస్మిత ఆరోపణలు వివాదానికి దారితీశాయి. మరోవైపు టికెట్ల కేటాయింపులో నగదు ప్రమేయంపై జి. చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలు వివాదాన్ని మరింత ముదిర్చాయి.
ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం జోక్యంతో సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించేందుకు నిర్ణయం తీసుకున్నారు. చిన్నారెడ్డి నియామకాన్ని కూడా రద్దు చేస్తూ గవర్నర్‌కు సిఫార్సులు పంపారు.

# సురేఖ స్వయంకృతాపరాధమే!

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, నేటిధాత్రి:
మంత్రి పదవి నుంచి కొండా సురేఖను తొలగించడం పూర్తిగా ఆమె స్వయంకృతాపరాధమేనని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. పార్టీ, ప్రభుత్వం ఎన్నో అవకాశాలు ఇచ్చినా ఆమె సద్వినియోగం చేసుకోలేకపోయారని విమర్శించారు.
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సురేఖ, ఆమె కుటుంబ సభ్యులు పదేపదే బహిరంగ విమర్శలు చేయడం పార్టీకి, ప్రభుత్వానికి నష్టం కలిగించిందన్నారు. సొంత కుటుంబ సభ్యులను అదుపులో ఉంచడంలోనూ సురేఖ విఫలమయ్యారని ఆరోపించారు.
సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్ పరిస్థితిని సమగ్రంగా పరిశీలించిన తర్వాతే సురేఖపై కఠిన నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. అధిష్ఠానాన్ని సీఎం బ్లాక్‌మెయిల్ చేశారన్న సురేఖ ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు.
చిన్నారెడ్డి అంశాన్ని ప్రస్తావిస్తూ.. రేవంత్‌రెడ్డికి ఆయనపై ఎంతో గౌరవం ఉందన్నారు. అయితే ఎంతటి సీనియర్ నాయకులైనా పార్టీ, ప్రభుత్వాన్ని బలహీనపరిచేలా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# రైతు డిక్లరేషన్ హామీలేమయ్యాయి?

## కాంగ్రెస్‌పై కేటీఆర్ ఫైర్.. సాగర్ నీటి షెడ్యూల్ ప్రకటించాల్సిందే ...లేదంటే కోదాడ-హాలియా పాదయాత్ర

మిర్యాలగూడ,నేటిధాత్రి:
ఎన్నికల సమయంలో రాహుల్‌గాంధీ ప్రకటించిన రైతు డిక్లరేషన్‌లోని 33 హామీలు ఏమయ్యాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. మిర్యాలగూడలో నిర్వహించిన రైతు ధర్నాలో ఆయన మాట్లాడుతూ.. రూ. 2 లక్షల రుణమాఫీ, రైతుబంధు పెంపు, కౌలు రైతులకు రైతుబంధు, పంటలకు బోనస్, మద్దతు ధర వంటి హామీలను కాంగ్రెస్ విస్మరించిందని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో పొలం దగ్గరకే యూరియా వచ్చేదని, ఇప్పుడు యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. మూడు సార్లు రైతుబంధు ఎగ్గొట్టింది ఎవరు? బోనస్, రుణమాఫీకి ద్రోహం చేసింది ఎవరు? అంటూ కాంగ్రెస్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు.

### సాగర్ నీటి షెడ్యూల్ ప్రకటించాలి

నాగార్జునసాగర్‌లో నీళ్లున్నా రైతులకు విడుదల చేయడంపై



ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని కేటీఆర్ మండిపడ్డారు. సెప్టెంబర్ 14లోపు సాగర్ నీటి విడుదల షెడ్యూల్ ప్రకటించాలి.. లేదంటే కోదాడ నుంచి హాలియా వరకు పాదయాత్ర చేస్తా అని హెచ్చరించారు. ఎన్ని తడులకు, ఎప్పుడెప్పుడు నీళ్ల ఇస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.
శ్రీశైలంలో నీటి నిల్వలు ఉన్నప్పటికీ సాగర్ ఆయకట్టుకు నీరు అందించడంలో మంత్రులు విఫలమయ్యారని విమర్శించారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనను ప్రజలు గమనిస్తున్నారని, కేసీఆర్ పాలనలో రైతుల పరిస్థితి..
ఇప్పుడు రైతుల పరిస్థితి ఏంటో బేరీజు వేసుకోవాలని కేటీఆర్ కోరారు.

FOLLOW US neti_dhatri | WATCH US Netidhatri TV | FOLLOW US netidhatri | FOLLOW US Netidhatri News
04-09-2026 నేటిధాత్రి

# సింగరేణి కార్మికులకు అరచేతిలో స్వర్గం చూపించిన కాంగ్రెస్

**6 గ్యారంటీలు, 420 హామీల అమలుపై ప్రజల్లో చైతన్యం తీసుకువస్తాం.**

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి....**





**భూపాలపల్లి, నేటిధాత్రి:** ఎన్నికలకు ముందు సింగరేణి కార్మికులకు అనేక హామీలు ఇచ్చి అరచేతిలో స్వర్గం చూపించిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత నేడు వారికి మొండిచేయి చూపుతోందని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. భూపాలపల్లి సింగరేణి ఏరియా 1 ఇంక్లైన్ నందు ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ లో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజీ రెడ్డి భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు టిబిజికెఎస్ నాయకులు, సింగరేణి కార్మికులు. పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరిన సింగరేణి కార్మికులు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రజలకు 6 గ్యారంటీలు, అనేక హామీలు ఇచ్చినట్లుగానే సింగరేణి కార్మికులకు కూడా 6 గ్యారెంటీల వాగ్దానాలు చేసిందన్నారు.కార్మికులు కాంగ్రెస్ పార్టీని నమ్మి అధికారంలోకి తీసుకొచ్చినప్పటికీ, వారి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ముఖ్యంగా విధుల్లో ఉండి అనారోగ్యానికి గురైన సింగరేణి కార్మికులకు మెడికల్ ఇన్వాలిడేషన్ కల్పించే విషయంలో ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. మెడికల్ బోర్డులను ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం జరుగుతోందని, ఏర్పాటు చేసిన బోర్డుల ద్వారా కూడా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పలువురు కార్మికులను తిరస్కరిస్తూ, తిరిగి సర్ఫేస్ విధులు లేదా యథావిధిగా డ్యూటీలు చేయాలని సూచిస్తున్నారని విమర్శించారు.దీంతో అనారోగ్యంతో బాధపడుతున్న సింగరేణి కార్మికుల్లో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు.భూపాలపల్లి ప్రాంతంలో సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో ఉన్న నేపథ్యంలో వారి వద్దకు వెళ్లి, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు, హామీలను గుర్తు చేస్తూ ప్రభుత్వం ఏ విధంగా మాట తప్పిందో వివరించే కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు.ఇంకా ప్రభుత్వానికి పదవీకాలంలో సమయం ఉన్నప్పటికీ, ఇప్పటికైనా ఎన్నికల హామీలను అమలు చేసి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మాట నిలబెట్టుకోకుండా ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్రను ఎవరూ విస్మరించలేరని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కారణంగానే నేడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం వచ్చిందని అన్నారు. అలాంటి తెలంగాణ ఉద్యమ నాయకుడిపై అనుచితమైన, అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం ముఖ్యమంత్రి పదవికి తగదని విమర్శించారు.ప్రభుత్వంలోనే అంతర్గత విభేదాలు పెరుగుతున్నాయని, మంత్రివర్గ సహచరుల మధ్య సమన్వయం లేదని, పలువురు ఎమ్మెల్యేలు ప్రభుత్వ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయిందని, బిల్లుల చెల్లింపుల విషయంలో పర్సెంటేజీల వ్యవస్థ నడుస్తోందనే ఆరోపణలు ప్రజల్లో వినిపిస్తున్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి పాలన అవినీతికి మారుపేరుగా మారిందని ఆరోపించారు.ప్రజలందరూ చైతన్యవంతులై కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని 6 గ్యారంటీలు, 420 హామీలకు సంబంధించిన ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే కార్యక్రమం చేపట్టామని తెలిపారు.ఫ్లెక్సీలు, బ్యానర్లను ఉదయం మున్సిపల్ అధికారులు తొలగించి తీసుకెళ్లడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు సంబంధించిన పెద్ద పెద్ద ఫ్లెక్సీలు, బ్యానర్లు నెలల తరబడి నగరంలో ఉన్నప్పటికీ వాటిపై ఎటువంటి చర్యలు తీసుకోని అధికారులు, బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మాత్రం వెంటనే తొలగించడం ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనమని ఆరోపించారు.అధికార దుర్వినియోగంతో ఫ్లెక్సీలు, బ్యానర్లు తొలగించవచ్చుగానీ, ప్రజల మనస్సుల్లో ఏర్పడిన ప్రభుత్వ వ్యతిరేక అభిప్రాయాన్ని మాత్రం తొలగించే శక్తి ఎవరికీ లేదన్నారు.ప్రజల గొంతును అణిచివేసే ప్రయత్నాలు ఎంత చేసినా బీఆర్ఎస్ పార్టీ వెనక్కి తగ్గదని, కాంగ్రెస్ పార్టీ అమలు చేయని హామీలపై ప్రజలను చైతన్యవంతులను చేసే కార్యక్రమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ వారం రోజుల పాటు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ సమరభేరి కార్యక్రమానికి ప్రజలు, పార్టీ శ్రేణులు, ముఖ్యంగా మీడియా ప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు బడిదల సమ్మయ్య పట్టణ అధ్యక్షుడు జనార్ధన్ కౌన్సిలర్స్ భోగం నరేందర్ గండ్ర హరీష్ రెడ్డి 5ఇంక్లైన్ సెక్రెటరీ దేవరకొండ మధు మాడ హరీష్ రెడ్డి అవినాష్ తదితరులు పాల్గొన్నారు

# టీబీజీకేఎస్ కేటీకే 5వ గని ఫిట్ సెక్రటరీగా మధు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేటీకే–5వ గని ఫిట్ సెక్రటరీగా సీనియర్ నాయకుడు దేవరకొండ మధును నియమిస్తూ భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ తనను ఫిట్ సెక్రటరీగా నియమించిన టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, బడితల సమ్మయ్య, తన ఎన్నికకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతిరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భూపాలపల్లి ఏరియాలోని టీబీజీకేఎస్ నాయకులు మధుకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు. కార్యక్ర మంలో టీబీజీకేఎస్ నాయకులు, 28వ వార్డు కౌన్సిలర్ భోగం నరేందర్, ఏరియాలోని టీబీజీకేఎస్ ఆయా గనుల ఫిట్ సెక్రటరీలు మల్లారెడ్డి, జాగితపు సురేశాచారి, ఏరుకొండ సంపత్, రాజేందర్, వంశీ, బ్రాంచి కార్యదర్శి బి. కుమారస్వామి, టీబీజీకేఎస్ నాయకులు సరోత్తంరెడ్డి, వెంకటరమణారెడ్డి, సుధాకర్, రాజశేఖర్, మహేందర్ అశోక్, సుమన్, మనోహర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో బ్రేక్ ఫాస్ట్ పథకం ప్రారంభిం చిన ఎమ్మెల్యే






**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి అల్పాహారాన్ని పరిశీలించి, వారికి అందుతున్న ఆహార నాణ్యతపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ప్రవేశపెట్టి, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీసిపోని విధంగా నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పేద విద్యార్థులు ఆకలితో పాఠశాలకు రాకూడదు అనే ఉద్దేశంతో ప్రభుత్వం బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని, విద్యార్థుల సంక్షేమమే తల్లిదండ్రుల బాధ్యతగా భావించి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ అభివృద్ధికిప్రాధాన్యతనిస్తూ 11 వేల మంది ఉపాధ్యాయులను నియమించిందని,దేశంలోనే ఆదర్శవంతమైన విధంగా బ్రేక్ఫాస్ట్ పథకం, మధ్యాహ్న భోజన పథకాలను అమలు చేస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తోందని తెలిపారు. మండలంలోని 27 పాఠశాలలు, ఒక జూనియర్ కళాశాలలో మొత్తం 922 మంది విద్యార్థులకు బ్రేక్ఫాస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, నూతన భవనాల నిర్మాణం, డిజిటల్ విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు,పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక నిధులు వంటి కార్యక్రమాల ద్వారా విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల భవనాల మరమ్మతులు చేపట్టడంతో పాటు ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేస్తూ విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తోందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారనే విషయానికి అనేక ఉదాహరణలు ఉన్నాయని,బీసీ వెల్ఫేర్ శాఖ కార్యదర్శి సైదులు కూడా ప్రభుత్వ పాఠశాల లోనే చదివి ఉన్నతాధికారిగా ఎదిగారని గుర్తుచేశారు.కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దాలనికోరారు.అనంతరం పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. వారి విద్యా పురోగతి, అవసరాల గురించి తెలుసుకుని ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు. విద్యా రంగంలో నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యా శాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు, విద్యార్థినులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నాళ్లీ నరకయాతన..?

**ఏళ్లు గడుస్తున్నా మారని రోడ్ల దుస్థితి.. స్కూల్ బస్సు గుంతలోకి జారడంతో తృటిలో తప్పిన ప్రమాదం...**






**శంకర్‌పల్లి, నేటిధాత్రి:** శంకర్ పల్లి మండల పరిధిలోని టంగుటూరు గ్రామం రోడ్డు బాగుపడుతుందని ఏళ్లుగా ఎదురుచూస్తున్న ప్రజలకు నిరాశే మిగులుతోంది. గ్రామాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా మారడంతో వాహనదారులు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. మొకిలా నుండి టంగుటూరు గ్రామానికి ఎదురుగా వస్తున్న స్కూల్ బస్సుకు దారి ఇచ్చే క్రమంలో మరో స్కూల్ బస్సు రోడ్డు పక్కనున్న గుంతలోకి జారిపోవడంతో తృటిలో ప్రమాదం తప్పింది.రోడ్డు పక్కన లోతైన గుంతలు, పెరిగిపోయిన పిచ్చిమొక్కలు, సరిగా లేని మట్టి దారి స్పష్టంగా కనిపిస్తున్నాయి. బస్సు ఒకవైపు గుంతలోకి జారడంతో వాహనం అదుపుతప్పిన పరిస్థితి కనిపిస్తోంది. అదృష్టవశాత్తూ పెద్ద ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.ఊరికి నాలుగు రోడ్లు.. నాలుగు రకాల పరిస్థితులు టంగుటూరు గ్రామానికి నాలుగు రోడ్లు ఉన్నా, నాలుగు రోడ్లు నాలుగు రకాల పరిస్థితి ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారుల నుంచి గ్రామాలకు వెళ్లే మార్గాల్లో గుంతలు, మట్టి రోడ్లు, వర్షపు నీరు నిలిచే ప్రాంతాలు ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. వర్షాలు కురిసిన సమయంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది.ఇప్పటికే టంగుటూరు రోడ్లపై మట్టి, ఇసుక పేరుకుపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నట్లు ఇటీవల వార్తలు కూడా వెలువడ్డాయి. స్కూల్ బస్సుల రాకపోకలతో మరింత ఆందోళన ఈ మార్గాల్లో ప్రతిరోజూ విద్యార్థులను తీసుకెళ్లే స్కూల్ బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. రోడ్లు ఇరుకుగా ఉండటం, ఒకవైపు గుంతలు ఉండటంతో ఎదురుగా మరో వాహనం వచ్చినప్పుడు డ్రైవర్లు దారి ఇవ్వడానికి తీవ్రంగా ఇబ్బంది పడాల్సి వస్తోంది. తాజాగా జరిగిన ఘటన కూడా ఇదే పరిస్థితికి నిదర్శనంగా నిలిచింది. విద్యార్థులతో ప్రయాణించే స్కూల్ బస్సులు ఇలాంటి ప్రమాదకరమైన రహదారుల్లో వెళ్లాల్సి రావడం తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగిస్తోంది. “ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాదు.. ప్రమాదం జరగకముందే అధికారులు చర్యలు తీసుకోవాలి” అని స్థానికులు కోరుతున్నారు. ప్రజల ప్రశ్న.. నాయకులు, అధికారుల సమాధానం ఎప్పుడు? రోడ్ల సమస్యపై ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎన్నికల సమయంలో రోడ్ల అభివృద్ధి, మౌలిక వసతులపై హామీలు ఇచ్చే రాజకీయ నాయకులు.. ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గురువారం జరిగిన ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం అదృష్టమేనని స్థానికులు అంటున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత హడావుడి చేయడం కంటే.. ప్రమాదాలకు కారణమవుతున్న గుంతలను ఇప్పుడే పూడ్చాలి. సంబంధిత అధికారులు వెంటనే రహదారిని పరిశీలించి, ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.“ఎన్నాళ్లు ఈ నరకయాతన? ఏళ్లు గడుస్తున్నా రోడ్లు ఎందుకు మారడం లేదు? ప్రజల ప్రాణాలకు విలువ లేదా?”అనే ప్రశ్నలు ప్రస్తుతం స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.

# అతిథి అధ్యాపక పోస్టులకు ధరఖాస్తుల ఆహ్వానం



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం బిఎస్ఎఫ్ ఐ సబ్జెక్టును బోధించుటకు అర్హత ఆసక్తి గల అభ్యర్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల. ప్రిన్సిపాల్ డా. ఎ. రమణారావు తెలియజేసారు. సంబందిత సబ్జెర్టులో 55% ఎస్సీ ఎస్టీ లకు 50%.) మార్కులతో పీజీ పూర్తి చేసిన వారు అతిథి అధ్యాపక పోస్టుకు ధరఖాస్తు చేసుకో సుకోవచ్చునని, పీహెచ్డీ నెట్టు సెట్టు అర్హతలు ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడునని ప్రిన్సిపాల్ తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 7 వ తారీఖు సోమవార 3.00 గం॥ల లోపు పూర్తి బయోడేటా ము సాయంత్రము ను అన్ని ధృవీకరూణ జిరాక్స్ పత్రాలను జతపరిని కళాశాలలో అందజేయవలసినదిగా ప్రిన్సిపాల్ సూచించారు.

# బీసీ మహిళలకు కుట్టు మిషన్లకు దరఖాస్తులు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇ. ఇందిర జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని బీసీ మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ‘ఇంటింటా ఇందిరమ్మ కుట్టుమిషన్లు’ పథకాన్ని అమలు చేస్తోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రెండు నియోజకవర్గాలకు వెయ్యి చొప్పున ఆటోమేటిక్ కుట్టుమిషన్లను ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ఒక్కో మిషన్ విలువ రూ. 12 వేలుగా ఉండగా.. లబ్దిదారులకు 100 శాతం సబ్సిడీపై అందించనున్నారు. సెప్టెంబర్ 15 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. 18 నుంచి 55 ఏళ్ల మధ్య వయస్సు తప్పనిసరి బీసీ సంక్షేమ శాఖ పరిధిలోని తెలంగాణ బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. 18 నుంచి 55 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న బీసీ మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2 లక్షల లోపు ఉండాలి. కనీస విద్యార్హత 5వ తరగతి ఉత్తీర్ణతగా నిర్ణయించారు. ఆధార్, రేషన్ కార్డు, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది.ఆన్లైన్లో దరఖాస్తులు... TGOBMMS 2 https://tgobmms.cgg.gov.in/లో సెప్టెంబర్ 15 లోగా దరఖాస్తు చేసుకోవచ్చు. వితంతువులు, ఒంటరి మహిళలు, బీసీ కులాలకు చెందిన దర్జీలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. 2370 కుపైగా దరఖాస్తులు జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 2370 కుపైగా దరఖాస్తులు అందినట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇ. ఇందిర తెలిపారు. అర్హులైన బీసీ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 2023–24లో బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందిన వారు ఈ పథకానికి అనర్హులని స్పష్టం చేశారు.

# క్యాతనపల్లి మున్సిపాలిటీ 19వ వార్డ్ లో సర్ -2 నోటీసుల పంపిణీ..



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** తెలంగాణ సర్–2 ప్రక్రియలో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వార్డు నెంబర్ 19లో ఓటర్లకు నోటీసుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ,స్థానిక కౌన్సిలర్ రంగ లక్ష్మీ, మాజీ వార్డ్ మెంబర్ రంగరాజు, సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ లు పాల్గొన్నారు. 2002 ఓటర్ల జాబితా ప్రకారం తల్లిదండ్రుల పేర్లు, వయస్సు, ఇంటిపేరు తదితర వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న ఓటర్లకు ఎన్నికల సంఘం తరఫున నోటీసులు అందజేస్తున్నట్లు అధికారులు తెలిపారు. నోటీసులో సూచించిన విధంగా సంబంధిత ఓటరు, వారి తల్లిదండ్రులకు సంబంధించిన ఆధార పత్రాలను జతచేసి నిర్ణీత గడువులోగా బీఎల్ఓలకు అందజేయాలని కమీషనర్ సూచించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరుకు నోటీసులు అందేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన ఆధార పత్రాలను సమర్పించి సర్–2 ప్రక్రియకు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు పచ్చిక లక్ష్మా రెడ్డి, బిఎల్ఓ లు మంజుల, సరిత, బిఎల్ఏ పందిన సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటోమొబైల్ యూనియన్ అధ్యక్షుడిగా ముద్దన నాగరాజు ఎన్నిక.



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని చిట్యాల మండలంలోని ఆటోమొబైల్ యూనియన్ మండల అధ్యక్షుడిగా ముద్దన నాగరాజును గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది,కార్యవర్గ సభ్యులుగా మునుమాకుల వెంకటేశ్వర్లు, బుర్ర వెంకటేష్ గౌడ్, హైదర్, పాముకుంట్ల చందర్, ముద్దన నాగరాజు, మెకానిక్ ల అందరి సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుని శాలువాతో ఘనంగా సన్మానించి, సీట్లను పంపిణీ చేశారు. అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ, మండలంలోకి వచ్చే కస్టమర్లకు అన్ని విధాలుగా వాహనాలకు సంబంధించిన వస్తువులను అందిస్తూ, తగిన రేటుతో అందిస్తామని తెలిపారు. నాకు సహకరించిన మెకానికులకు ఆటోమొబైల్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏసీబీ వలలో సూర్యాపేట, కోదాడ ఇంచార్జ్ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సోమయ్య.

**మానస నగర్ లోని ఇంట్లో దాడులు చేస్తున్న ఏసీబీ అధికారులు,**



**సూర్యాపేట, నేటిధాత్రి:** మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏసీబీ సోదాలు కలకలం రేపుతున్నాయి. మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, పీటీఓ,సోమయ్య, ఇంట్లో అవినీతి నిరోధక శాఖ ఏసీబీ అధికారులు గురువారం ఉదయం. తనిఖీలు చేపట్టినట్టు సమాచారం. అధికారులు ఇంట్లో పలు ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ నగదు, బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన వివరాలు, ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లు, ఇతర కీలక పత్రాలను తనిఖీ చేస్తున్నట్లు తెలుస్తుంది. టౌన్ ప్లానింగ్ విభాగంలో భవన నిర్మాణ అనుమతులు,నిర్మాణ ప్రణాళికలు, నిబంధనల అమలు తదితర అంశాలతో సంబంధం ఉన్న నేపథ్యంలో టీపీఓ నివాసంలో ఏసీబీ సోదాలు జరగడం సూర్యాపేట మున్సిపాలిటీ వర్గాలలో చర్చనీయాంశంగా మారింది. సోదాలో ఆదాయానికి మించిన ఆస్తులు, నగదు లేదా ఇతర అనుమానస్పద లావాదేవీలకు సంబంధించిన ఆధారాలు ఏమన్నా బయటపడ్డాయా? అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. ఏసీబీ అధికారులు తనిఖీలు పూర్తి చేసిన అనంతరం స్వాధీనం చేసుకున్న నగదు,పత్రాలు, ఆస్తుల వివరాలు అధికారికంగా వెల్లడించే అవకాశం ఉంది.

# బాలల రక్షణలో ఎస్సై రాజన్‌బాబుకు ప్రశంస

**ఆపరేషన్ ముస్కాన్‌లో 75 మంది బాలబాలికలకు విముక్తి.. 10 కేసుల నమోదు...**



**నర్సంపేట, నేటిధాత్రి:** బాలల రక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ (ఆపరేషన్ స్మైల్) కార్యక్రమంలో విశేషంగా కృషి చేసిన నర్సంపేట ఎస్సై రాజన్‌బాబును వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రశంసా పత్రంతో అభినందించారు. తప్పిపోయిన, అనాథలైన, బాల కార్మికులుగా మారుతున్న చిన్నారులను గుర్తించి రక్షించడం, వారికి పునరావాసం కల్పించడమే ఆపరేషన్ ముస్కాన్ ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తొమ్మిది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.నర్సంపేటలో సీఐ శ్రీనివాస్ సూచనల మేరకు ఎస్సై రాజన్‌బాబు ఆధ్వర్యంలోని బృందం రోడ్లు, దుకాణాలు, ఇతర పని ప్రదేశాల్లో తనిఖీలు నిర్వహించి 75 మంది బాలబాలికలను బాల కార్మిక వ్యవస్థ నుంచి విముక్తి కల్పించింది. ఈ సందర్భంగా 10 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. రక్షించిన చిన్నారులను వారి కుటుంబాలు, స్వస్థలాలకు పంపించేలా చర్యలు తీసుకున్నారు.బాల కార్మికుల గుర్తింపు, తప్పిపోయిన చిన్నారుల ఆచూకీ, వారికి రక్షణ కల్పించడం, అవసరమైన వారికి ఆశ్రయం, విద్య, పునరావాసం కల్పించడం వంటి అంశాలపై బృందం ప్రత్యేక దృష్టి సారించింది. సీఐ ముస్కే శ్రీనివాస్ సూచనల మేరకు సమర్థంగా విధులు నిర్వహించిన ఎస్సై రాజన్‌బాబు సేవలను పోలీస్ కమిషనర్ గుర్తించగా ఏసిపి సదయ్య ఎస్సై రాజన్ బాబుకు ప్రశంసా పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, సిఐ శ్రీనివాస్ లు ఎస్సై రాజన్ బాబును అభినందించారు.

# పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం





**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులుగా కూచన రవీందర్,ప్రధాన కార్యదర్శిగా పెండెం భాస్కర్ కోశాధికారిగా గాజుల రాముతో పాటు కమిటీ సభ్యులు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. ప్రమాణ స్వీకారం అనంతరం జాతీయ అధ్యక్షులు కందకట్ల స్వామి మాట్లాడుతూ నర్సంపేట పద్మశాలీల ఐక్యత వలన సంఘం అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. అన్ని రంగాలతో పాటు రాజకీయాల్లో పద్మశాలీలు రాణించాలని పిలుపునిచ్చారు. కులం ఐక్యతతో ఉంటే సంఘం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు కామార్తెపు మురళి మాట్లాడుతూ యువతరాన్ని ప్రోత్సహించి ప్రోత్సహించిన కుల బాంధవులకు ధన్యవాదాలు తెలిపారు . ఈకార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీ రామానంద్, రాష్ట్ర తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు తెలంగాణ అఖిలభారత పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచందర్ రావు,వరంగల్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు ఆడెపు రవీందర్, ఉమ్మడి వరంగల్ జిల్లా పద్మశాలి సంఘం సమన్వయకర్త వర్ధనాల నరేందర్, అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, తెలంగాణ రాష్ట్ర పురోహితుల సంఘం అధ్యక్షులు పాండురంగ శాస్త్రి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్రరావు, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు ఆడెపు రవీందర్,పద్మశాలి సంఘం, ఉపాధ్యక్షులు పెండెం రామానంద్, పూర్వ అధ్యక్షులు రుద్ర ఓం ప్రకాష్, పూర్వ ప్రధాన కార్యదర్శి కూచిన శ్రీనివాస్,పూర్వ కోశాధికారి శ్రీరామ శంకరయ్య, సమన్వయకర్త నామాల సత్యనారాయణ, కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్, నామాల సత్యనారాయణ,పట్టణ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు బాల్నే సర్వేశం, బాల్నే జగన్ తిమ్మా ఏకాంబరం, పెండెం వెంకటేశ్వర్లు, కూచన రాజు, చిలువేరు రజిని భారతి, వెల్దండి స్వరూప కోదాటి అనిత , పెండెం రాజేశ్వరి, గాజుల విమల, గడ్డం రాజేందర్, కోదాటి వీరస్వామి, కోదాటి గోపి కృష్ణ, శ్రీరాముల కోటేశ్వర్,బంక పరమేశ్వర్, పెండెం శివానంద్, మండల శ్రీనివాస్,పర్శ శ్రీధర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# గౌడజన హక్కుల పోరాట సమితి జిల్లా ఇన్‌చార్జీల నియామకం

▸▸గ్రామస్థాయి నుంచి రాష్ట్రవ్యాప్తంగా సంఘాన్ని బలోపేతం చేస్తాం

▸▸కొత్తగా 33 జిల్లాలకు ఇన్‌చార్జీల నియామకం

▸▸మోకుదెబ్బ జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్



**హైదరాబాద్, నేటిధాత్రి:** గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ ను గ్రామస్థాయి నుంచి రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేసేందుకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు నూతన ఇన్‌చార్జీలను నియమించినట్లు ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్ తెలిపారు. రాష్ట్ర కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు జిల్లా ఇన్‌చార్జీల నియామకం చేపట్టినట్లు పేర్కొన్నారు. నూతనంగా నియమితులైన వారు తమ జిల్లాల్లో గ్రామస్థాయి నుంచి కమిటీలను ఏర్పాటు చేసి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

▸▸**జిల్లాల వారీగా ఇన్‌చార్జీలు:** ఆదిలాబాద్--తాళ్ల శ్రీనివాస్‌గౌడ్, కొమురంభీం ఆసిఫాబాద్--భూసారపు మొండి గౌడ్, మంచిర్యాల--జువ్వాజి అనిల్‌గౌడ్, నిర్మల్--రంగు నాగరాజుగౌడ్, నిజామాబాద్--పడాల రాజేందర్‌గౌడ్, కామారెడ్డి--కోటగిరి అరుణ్‌గౌడ్, కరీంనగర్--బుర్ర శ్రీనివాస్‌గౌడ్, జగిత్యాల--కదిరే ఆంజనేయులుగౌడ్, పెద్దపల్లి--మార్క శంకర్‌గౌడ్, రాజన్న సిరిసిల్ల--బెండే నాగభూషణంగౌడ్, మెదక్--ఏవీ బాలేశంగౌడ్, సంగారెడ్డి--సింగీతం నర్సాగౌడ్, సిద్దిపేట--బుచ్చంగారి కిషన్‌గౌడ్, వరంగల్--పశ్చిమట్ల శ్రీనివాస్‌గౌడ్, హన్మకొండ--గుడిపల్లి ఉమేందర్‌గౌడ్, జనగామ--పంజాల వెంకట్‌గౌడ్, మహబూబాబాద్--పోశాల వెంకన్నగౌడ్, ములుగు--ముంజాల రాజేందర్‌గౌడ్, భూపాలపల్లి--బుర్ర కుమారస్వామిగౌడ్, ఖమ్మం--గోడిసేల సదానందంగౌడ్, భద్రాద్రి కొత్తగూడెం--బండి నాగేశ్వరరావుగౌడ్, నల్గొండ--రాగుల కిరణ్‌కుమార్‌గౌడ్, సూర్యాపేట--మరికంటి వెంకట్‌గౌడ్, యాదాద్రి భువనగిరి--అరెల్లి మల్లాగౌడ్, మహబూబ్‌నగర్--కలాల్ రామాంజనేయులుగౌడ్, జోగులాంబ గద్వాల్--కలాలి శంకర్‌గౌడ్, నాగర్‌కర్నూల్--కాటం సత్యనారాయణగౌడ్, నారాయణపేట--సోమ భాస్కర్‌గౌడ్, వనపర్తి--సూరగౌని విజయ్‌కుమార్‌గౌడ్, రంగారెడ్డి--బాలగోని రేఖగౌడ్, వికారాబాద్--కుంచె సాయికిరణ్‌గౌడ్, మేడ్చల్--మల్కాజిగిరి--మక్తల శైలజగౌడ్, హైదరాబాద్--కోవూరి సత్యనారాయణగౌడ్. ఈ సందర్భంగా జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్ధిరాములుగౌడ్ మాట్లాడుతూ.. జిల్లాల ఇన్‌చార్జీలు సమన్వయంతో పనిచేసి గౌడజన హక్కుల సాధన కోసం సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి



**నర్సంపేట, నేటిధాత్రి:** అసంఘటిత కార్మికులైన భవన నిర్మాణ కార్మికులు, హమాలీల సంక్షేమానికి రాష్ట్రంలో సమగ్ర చట్టం చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు గడిచినా ఆ హామీని అమలు చేయలేదని బీఆర్‌టీయూ నాయకులు ఆరోపించారు. హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం బీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్, హమాలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. 60 సంవత్సరాలు దాటిన హమాలీ కార్మికులకు మార్కెట్‌లో లైసెన్సులు పునరుద్ధరించడం లేదని, కొత్త లైసెన్సులు కూడా ఇవ్వడం లేదని తెలిపారు. పని ప్రదేశాల్లో ప్రమాదాలకు గురయ్యే కార్మికులకు బీమా వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమానికి సంబంధించిన నిధులను కార్మికుల ప్రయోజనాలకే వినియోగించాలని, కార్మిక శాఖకు ఉన్న అధికారాలను నిర్వీర్యం చేయకుండా పటిష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక సంక్షేమ మండలిని ఏర్పాటు చేసి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్, నాయకులు మంద మల్లయ్య, కుమారస్వామి, జనార్ధన్, భవన నిర్మాణ సంఘం నాయకులు బిక్షం, రవి, కుమారస్వామి, రాజేందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ రాష్ట్రంగా తీర్చిది ద్దడమే కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వ ప్రధాన లక్ష్యం



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండల కేంద్రం లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణరావు హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లా డుతూ, ప్రజల ఆకాంక్షలను కేంద్రబిందు వుగా చేసుకుని సంక్షేమం, అభివృద్ధి, సామా జికన్యాయం అనే మూడు సూత్రాలతో ప్రజాప్రభుత్వం తెలంగాణ ప్రగతికి కొత్త దిశను నిర్దేశించిందన్నారు. గత వెయ్యి రోజుల కాలంలో రైతులు, మహిళలు, యువ త, విద్యార్థులు, కార్మికులు, పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చే అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసిందని తెలిపా రు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధా న్యం ఇచ్చిందని, రూ. 2 లక్షల వరకు పంట రుణ మాఫీ చేసి లక్షలాది మంది రైతులను రుణభారం నుంచి విముక్తులను చేసిం దన్నారు. రైతు భరోసా, సన్నవడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్, ఉచిత విద్యుత్, రైతు బీమా వంటి కార్యక్రమాల ద్వారా రైతుల కు అండగా నిలిచిందని, వరి ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానానికి చేరుకోవడం ప్రభుత్వ విజ యాలకు నిదర్శనమని పేర్కొన్నారు. మహిళల సాధికారత కోసం మహా లక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ. 500కే గ్యాస్ సిలిండర్, కల్యాణలక్ష్మి, మహిళా సంఘాలకు భారీ స్థాయిలో బ్యాంకు లింకేజీ వంటి కార్య క్రమాలను అమలు చేస్తూ మహిళల ఆర్థిక స్వావ లం బనకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అలాగే కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ ద్వారా ఆహార భద్రతను బలోపేతం చేసిందన్నారు. విద్యారంగంలో యంగ్ ఇండియా రెసి డెన్షియల్ స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం, ప్రీ-ప్రైమరీ తర గతుల ప్రారంభం, మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు వంటి చర్య లు ప్రభుత్వ విద్యకు కొత్త ఊపునిచ్చాయని తెలి పారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వేలాది ప్రభుత్వ ఉద్యోగా లను భర్తీ చేయడంతో పాటు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. వైద్య రంగంలో ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచడం, కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటు, ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా పేదలకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా ప్రజ లకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చా యని పేర్కొన్నారు. భూ భారతి చట్టం, భూధార్ వ్యవస్థ, ప్రజాపాలన-అభయహస్తం, మండల ప్రజావాణి, వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలు వంటి పరిపాలనా సంస్కరణలతో ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైం దన్నారు. పెట్టుబడుల ఆకర్షణ, పరిశ్రమల అభివృద్ధి, ఐటీ రంగ విస్తరణలో తెలంగాణ విశేష పురోగతి సాధించిందని, భారీ పెట్టుబడులు, కొత్త పరిశ్రమలు, వేలాది ఉద్యోగ అవకాశాల సృష్టి ద్వారా ఆర్థికాభివృద్ధికి బలమైన పునాది వేసిందన్నారు. రీజనల్ రింగ్ రోడ్, మెట్రో విస్తరణ, విమానాశ్రయాల అభివృద్ధి, మూసీ పునరు జ్జీవన ప్రణాళిక వంటి ప్రాజెక్టులు భవిష్యత్ తెలంగాణ రూపురేఖలను మార్చనున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే జీఎస్సార్ తీవ్ర విమర్శలు చేశారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ ను అప్పుల కుప్పగామార్చిం దని, రైతులు మరియు ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. దళితులకు ముఖ్యమంత్రిని చేస్తానని హామీ ఇచ్చి అమలు చేయ లేదని, దళితులకు మూడెక రాల భూమి ఇస్తామని చెప్పి మోసం చేసిందని విమర్శిం చారు. అభివృద్ధి పేరుతో రాష్ట్ర సంపదను దోచుకున్న పార్టీ బీఆర్ఎస్ అని ఆరో పించారు. మొత్తంగా వెయ్యి రోజుల ప్రజాపాలన తెలంగాణ ను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ముందుకు తీసుకెళ్తోందని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్య కర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీని తనిఖీ చేసిన ఆర్డీఓ హరికృష్ణ



**భూపాలపల్లి, నేటిధాత్రి:** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ సర్ భూపాలపల్లి పట్టణంలో నోటీసుల పంపిణీ ప్రక్రియను భూపాలపల్లి ఆర్డీఓ హరికృష్ణ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూపాలపల్లి పట్టణంలోని 44వ పోలింగ్ కేంద్రం పరిధిలోని రెడ్డి కాలనీలో నోటీసుల పంపిణీ తీరును ఆర్డీఓ తనిఖీ చేసి, నోటీసులు అందుకున్న ఓటర్లతో మాట్లాడారు. సర్ ప్రక్రియలో అర్హత కలిగిన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోకుండా ఉండేందుకు, నోటీసులో కోరిన అంశాలకు అనుగుణంగా సంబంధిత ఆధార పత్రాలను గడువులోగా సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జితేందర్ బిఎల్ఓ లావణ్య తదితరులు పాల్గొన్నారు

# 420 హామీలపై రైతులతో చల్లా రణభేరి



▸▸దామెర నుంచి నడికుడ వరకు ఎస్సారెస్పీ కాలువ వెంట పాదయాత్ర..

▸▸రైతుల కన్నీటికి ప్రభుత్వమే బాధ్యత...

▸▸వర్షంలోనూ కొనసాగిన కార్యక్రమం...

**పరకాల, నేటిధాత్రి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ పరకాల మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత చల్లా ధర్మారెడ్డి రైతులతో కలిసి ఆందోళన చేపట్టారు. గురువారం దామెర మండల కేంద్రంలోని ఎస్సారెస్పీ కాలువ నుంచి నడికుడ శివారు వరకు రైతులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో భారీ ర్యాలీ చేపట్టి ప్రభుత్వ తీరును నిరసించారు. పాదయాత్రకు రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చారు. వర్షం కురుస్తున్నా కార్యక్రమం కొనసాగింది. పలుచోట్ల మహిళలు, రైతులు మంగళహారతులతో చల్లా ధర్మారెడ్డికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ, రైతుభరోసా కింద 15 వేల సాయం, కౌలు రైతులకు 12 వేల భరోసా, వరి పంటకు 500 బోనస్, రైతుబీమా వంటి హామీల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రైతుబంధు సాయాన్ని విడతలవారీగా



అందిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. యూరియా కోసం రైతులు రోజుల తరబడి ఎదురుచూడాల్సి రావడం, చెప్పులు క్యూలో పెట్టుకునే పరిస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారిపై పోలీసులతో లాఠీచార్జీలు చేయించడం దారుణమన్నారు. రైతు ఓటు కోసం హామీలు ఇవ్వడం కాదుపంట పండే వరకు ప్రభుత్వం అండగా నిలవాలి. పండించిన పంటకు గిట్టుబాటు ధర, పెట్టుబడికి భరోసా, కష్టకాలంలో బీమా, అప్పుల్లో ఉన్నప్పుడు రుణమాఫీ రైతుకు కావాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు ధైర్యంగా వ్యవసాయం చేశారని, ప్రస్తుతం యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు. రైతులను మోసం చేయడం అంటే తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకైన రైతు కుటుంబాలను మోసం చేయడమేనన్నారు. రైతు చేతిలో నాగలి ఉండాలే గాని కాంగ్రెస్ హామీల చీటీ కాదని రైతుల ఓట్లతో అధికారంలోకి వచ్చి రైతులనే మోసం చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు లెక్క లేదని, వాటి అమలుకు దిక్కు లేదని చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. రైతుల కన్నీటికి ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన రోజు వస్తుందని, ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి లెక్క చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత




▸▸టీఆర్ఎస్ నాయకులు నాడెం శాంతికుమార్...

**నర్సంపేట, నేటిధాత్రి:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్న సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు నర్సంపేట మున్సిపాలిటీ 25వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ నాడెం శాంతికుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలులో విఫలమైందని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ. 2,500, రైతు భరోసా, రుణమాఫీ, యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, పేదలకు ఇందిరమ్మ ఇళ్ల వంటి హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. వెయ్యి రోజుల పాలనలో ప్రజల సమస్యలు పరిష్కారం కాకుండా కొత్త సమస్యలు పెరిగాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని తెలిపారు.

# ముందస్తు శ్రీకృష్ణ అష్టమి వేడుకలు

▸▸కృష్ణుని, గోపికల వేషధారణలతో అలరించిన చిన్నారులు...



**నెక్కొండ, నేటిధాత్రి:** శ్రావణమాసం పూర్తయిన వెంటనే వచ్చే అష్టంరోజు శ్రీకృష్ణుని జన్మదినం పెద్దలు చెప్తుంటారు ఈ శ్రీకృష్ణుని జన్మదినాని పురస్కరించుకొని చిన్నారులు తమ పాఠశాలలో ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్న సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుని, గోపికల వేషధారణలతో అందంగా ముస్తాబై వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉదయం ఆయా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు శ్రీకృష్ణుని, గోపికల వేషధాలతో కనిపిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు.



# జపాన్ పర్యటన ముగించుకుని వచ్చిన మంత్రి వివేక్‌కు ఘన స్వాగతం

▸▸అంతర్జాతీయ నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలే లక్ష్యం:

▸▸కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్...



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** జపాన్ పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మంత్రి వివేక్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ యువతకు అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలు, సాంకేతిక శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా మంత్రి జపాన్ పర్యటన చేపట్టారని తెలిపారు. జపాన్‌లోని నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక శిక్షణ విధానాలను తెలంగాణలో అమలు చేసేందుకు ఈ పర్యటన దోహదపడుతుందని అన్నారు. మంత్రి కృషితో తెలంగాణ యువతకు భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పల్లె రాజు, పనాస రాజు, గోపతి బానేష్, గోపు రాజం, బత్తుల వేణు, బొడ్డుల ప్రేమ్ సాగర్, నక్క శ్రీనివాస్, కుమ్మరి సాయితేజ, కుర్మ సురేందర్, అందుగుల మల్లేష్, కనకం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

▸▸జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ...



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా రోడ్డు భద్రతా కమిటీ చైర్మన్ రాహుల్ శర్మ ఆదేశించారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌తో కలిసి పోలీస్, రవాణా, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, జాతీయ రహదారులు, మున్సిపల్, వైద్య తదితర శాఖల అధికారులతో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ, డిస్ట్రిక్ట్ హైవే టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో రోడ్డు ప్రమాదాల పరిస్థితి, బ్లాక్ స్పాట్లు, ప్రమాదకర ప్రాంతాలు, ట్రాఫిక్ నియంత్రణ, హైవే పెట్రోలింగ్, అత్యవసర వైద్య సేవలపై సమీక్షించారు. జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరుగుతున్న 10 బ్లాక్ స్పాట్లను గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. గుర్తించిన బ్లాక్ స్పాట్లను రెవెన్యూ, పోలీస్, ఆర్‌అండ్‌బీ, ఎన్‌హెచ్‌ఏఐ, పంచాయతీరాజ్ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన భద్రతా చర్యలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. క్రాష్ బ్యారియర్లు, రిఫ్లెక్టర్లు, హెచ్చరిక బోర్డులు, రోడ్ మార్కింగ్స్, లైటింగ్ తదితర సదుపాయాలను మెరుగుపరచాలని సూచించారు. అతివేగం, ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై తనిఖీలు ముమ్మరం చేయాలని, అవసరమైన ప్రాంతాల్లో స్పీడ్ లిమిట్ బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రధాన రహదారులపై అనధికార పార్కింగ్‌ను నియంత్రించి, అవసరమైన చోట ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ ప్రమాదాలు జరిగిన వెంటనే స్పందించేలా హైవేలపై పెట్రోలింగ్ వాహనాలు, క్రేన్లు, అంబులెన్స్‌లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. 1033 హెల్ప్‌లైన్‌పై ప్రజలకు అవగాహన కల్పించేలా హైవేల వెంట ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారులపై పశువుల సంచారం వల్ల ప్రమాదాలు జరగకుండా పశువుల యజమానులకు కౌన్సెలింగ్ నిర్వహించాలని, నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు అవసరాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. సమావేశంలో చర్చించిన అంశాలపై శాఖల వారీగా బాధ్యతలు, కాలపరిమితితో కూడిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేసి పురోగతి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించకపోవడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్‌ఫోన్ వినియోగించడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని అధికారులు సూచించారు. సమావేశంలో డీఎస్పీ సంపత్‌రావు, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, ఆర్‌అండ్‌బీ ఈఈ మనోహర్, పీఆర్ ఈఈ విద్యాసాగర్, జాతీయ రహదారుల ఈఈ కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ ఉదయ్‌కుమార్, ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. శ్రీదేవి, ఈ-డార్ డీఆర్ఎం లక్ష్మణ్, పంచాయతీరాజ్, ఆర్టీసీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల ప్రజాపాలన రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది

ఎమ్మెల్యే జీఎస్సార్...



**భూపాలపల్లి, నేటిధాత్రి:** గురువారం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందన్నారు. రైతుల కోసం రూ. 2 లక్షల వరకు రుణమాఫీ, రైతు భరోసా, సన్నవడ్లకు బోనస్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ రాయితీలు, రూ. 500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో వేలాది ఉద్యోగాల భర్తీతో పాటు విద్య, వైద్యం, మౌలిక వసతుల రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. గత పదేళ్ల భారత రాష్ట్ర సమితి పాలనలో తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టివేశారని, ప్రజల అవసరాల కంటే ప్రచారానికే ప్రాధాన్యత ఇచ్చారని ఎమ్మెల్యే విమర్శించారు. రైతుల సమస్యలు, నిరుద్యోగ యువత ఉపాధి, మహిళల ఆర్థిక సాధికారత వంటి అంశాలను విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ ప్రతి వర్గానికి న్యాయం చేసే దిశగా అడుగులు వేస్తోందన్నారు. తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని, వెయ్యి రోజుల ప్రజాపాలన రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది వేసిందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం మరింత సమర్థవంతంగా పాలన కొనసాగిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ , పులి తిరుపతిరెడ్డి కోటగిరి సతీష్ గౌడ్ సంఘీ రవి రవీందర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన టీయూడబ్ల్యూజే ఐజేయూ నూతన కార్యవర్గం

జర్నలిస్టులకు అండగా ఉంటా.. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి హామీ



**పటాన్‌చెరు, నేటిధాత్రి:** పటాన్‌చెరు నియోజకవర్గ టీయూడబ్ల్యూజే--ఐజేయూ నూతన కార్యవర్గం గురువారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసింది. పటాన్‌చెరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు పత్తి నర్సింహా ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం తమ సమస్యలతో కూడిన మెమోరాండాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పత్తి నర్సింహా మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమంతో పాటు సంఘం కార్యక్రమాలకు ఎమ్మెల్యే సహకారం ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి స్పందిస్తూ జర్నలిస్టులకు, టీయూడబ్ల్యూజే--ఐజేయూకు తనవంతు సహకారం తప్పకుండా అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పర్చ శ్రీనాథ్, పటాన్చెరు నియోజకవర్గ సలహాదారులు కాశిపతి, సులేమాన్, ప్రధాన కార్యదర్శి యాదగిరి, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కమిటీ బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, భూపాల్ రెడ్డి, మాజిద్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు విట్టల్, రఘురాంరెడ్డి, రాజు, నాగేష్, జీవరత్నం, సంయుక్త కార్యదర్శులు శ్రీనివాస్, ప్రభాకర్, కోటేశ్, ఆర్గనిసింగ్ సెక్రటరీలు రాజు, వివేక్, శ్రీనివాస్, శంకర్, శేఖర్, మహేందర్ గౌడ్, సిద్దు, శ్రీనివాస్, నాయుడు, పురుషోత్తం, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

neti_dhatri | Netidhatri TV | netidhatri | Netidhatri News | 04-09-2026 | నేటిధాత్రి

# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన పై ప్రజలు విఫలం.

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...**



**వీణవంక, నేటిధాత్రి:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు వీణవంక మండల కేంద్రంలో గురువారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సుమారు రెండువేల మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, రైతులు మహిళలు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ నాయకులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. కాంగ్రెస్ బాకీ కార్డును ప్రజలకు పంపిణీ చేస్తూ, అమలు కాని హామీలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు దేవాలయాల్లో దేవుడి సాక్షిగా ప్రమాణాలు



చేసి ప్రజలకు గ్యారెంటీ కార్డులు అందజేశారని, అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని హామీలను అమలు చేస్తామని చెప్పి నేడు వెయ్యి రోజులు గడిచిన కూడా హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. "100 రోజుల్లో అమలు" అంటూ ప్రజలను నమ్మించి ఇప్పుడు మాట తప్పారని ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న యూరియా కొరత, రైతు సంక్షేమ పథకాల నిర్లక్ష్యం, సాగునీటి విషయంలో ప్రభుత్వ వైఫల్యం రైతాంగాన్ని తీవ్రంగా నష్టపరిచాయని అన్నారు. రైతు భరోసా, రూ. 2 లక్షల రుణమాఫీ, వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ వంటి హామీలు అమలు కాక రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారని పేర్కొన్నారు. అలాగే మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం, తులం బంగారం, విద్యార్థినులకు ఉచిత స్కూటీలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెంచిన పింఛన్లు, నిరుద్యోగ భృతి, విద్యా భరోసా కార్డులు, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ వంటి కీలక హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. ప్రజలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీలను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కల్వల ప్రాజెక్టు పునర్దరించాలని ప్రభుత్వానికి ఎన్నిసార్లు వేడుకున్నా అధికారుల చుట్టూ తిరిగిన కూడా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకుంటలేదు రోజుకు వందలాది ఇసుక లారీలు ప్రయాణిస్తుండగా కొండపాక, పోతిరెడ్డిపల్లి నుండి మామిడాడపల్లి వరకు రోడ్డు గుంతలు గా మారి ధ్వంసంగా పట్టించుకునే పరిస్థితి లేదు రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసిన తర్వాతనే గ్రామాల నుండి ఇసుక లారీలను పంపించాలని గ్రామాల ప్రజలను ఆయన కోరారు. పోలీసులకు అధికారులకు ఇచ్చే పి ఆర్ సి లను చెల్లించాలని అన్నారు రైతులు, మహిళలు, యువత, విద్యార్థుల ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేసిందని పేర్కొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన భారీ ఎత్తున పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండ శ్రీనివాస్, వాల బాలకిషన్ రావు, ముసిపట్ల తిరుపతి రెడ్డి, మాడ సదావ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, కామిడి శ్రీనివాస్ రెడ్డి, సిద్ధిపల్లి మహిపాల్ రెడ్డి, నీల కుమారస్వామి, దాసరపు రాధాకృష్ణ, కాసర్ల సుధాకర్, జక్కు నారాయణ, ముత్యాల శంకర్, నాగిడి సంజీవ రెడ్డి, కాంతారెడ్డి, మధుసూదన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, రామగుండం రాజ్ కుమార్, అడిగొప్పుల సత్యనారాయణ, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాయి మందిరంలో ఘనంగా ప్రత్యేక పూజలు..
# విశేషంగా సాగిన అన్నదానం

**శ్రావణ గురువారం సందర్భంగా మహేంద్ర ట్రాక్టర్ షోరూమ్ యజమాన్యం ఆధ్వర్యంలో కార్యక్రమం...**



**కోదాడ, నేటిధాత్రి:** పవిత్ర శ్రావణమాస గురువారాన్ని పురస్కరించుకుని నల్లబండగూడెం శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. మహేంద్ర షోరూమ్ యజమాన్యం చెరుకూరి ప్రభాకర్–ఉషారాణి దంపతులు మరియు సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం స్వామి వారికి విశేష పూజా కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి సాయిబాబాకు ప్రత్యేక అభిషేకాలు అలంకరణలు మంగళ హారతులు సమర్పించారు. మహేంద్ర ట్రాక్టర్ షోరూమ్ ప్రతినిధులు పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ, వ్యాపారాలు సుభిక్షంగా సాగాలని బాబాను ప్రార్థించినట్లు నిర్వాహకులు తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం సాయి మందిర ప్రాంగణంలో భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయానికి విచ్చేసిన వందలాది మంది భక్తులకు షోరూం నిర్వాహకులు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. బాబా సన్నిధిలో జరిగిన ఈ అన్నదాన కార్యక్రమం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు, మరియు మహేంద్ర ట్రాక్టర్ షోరూమ్ యాజమాన్యం, సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు, మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్‌తో కాశీం వల్లి మృతి.. కుటుంబానికి కాంగ్రెస్ నేత బలరామ్ యాదవ్ రూ.15 వేల ఆర్థిక సాయం



**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన కాశీం వల్లి బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందడం స్థానికంగా విషాదాన్ని నింపింది. కుటుంబానికి ప్రధాన ఆధారంగా ఉన్న ఆయన ఆకస్మిక మరణంతో కుటుంబ సభ్యులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబం మరింత కష్టాల్లో పడింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బలరామ్ యాదవ్ మృతుడి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి పరిస్థితిని తెలుసుకుని తన వంతు బాధ్యతగా రూ. 15,000 నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులో కూడా అవసరమైన సహకారం అందిస్తానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బలరామ్ యాదవ్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. కాశీం వల్లి కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ పెద్దలు, స్థానికులు పాల్గొని మృతుడికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# శ్రీ చాణిక్య పాఠశాలలో.. ముందస్తు జన్మాష్టమి వేడుకలు.



**కోదాడ, నేటిధాత్రి:** పట్టణంలోని శ్రీ చాణిక్య పాఠశాలలో ముందస్తుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ వేషధారణలతో సందడి చేశారు. చిన్నారుల సాంప్రదాయిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ బాల్కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శ్రీకృష్ణుడి బాల్య ఘట్టాలను ప్రతిబింబించేలా విద్యార్థుల వేషధారణ, నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు శ్రీకృష్ణుడి బోధనలు, సద్గుణాలను అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం..

**సిరిసిల్లలో 710 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**ఇంటి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసుకోవాలి..**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్..**



**సిరిసిల్ల, నేటిధాత్రి:** అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, సొంత ఇంటి కల సాకారం చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. మొదటి విడత కింద మంజూరు అయి నిర్ణీత సమయంలో ఇండ్లు నిర్మించుకొని వారి స్థానంలో నూతనంగా 710 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ధ్రువ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ ఆద్వర్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, ఆయా మండలాల లబ్ధిదారులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి మంజూరు పత్రాలు అందజేశారు. ఆయా మండలాల వారికి స్టాళ్లు ఏర్పాటు చేసి.. అధికారులు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. స్టాళ్లలో ఈ పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. పేదవాడి సొంత ఇంటి కల నెరవేరుస్తున్నామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదవాడి సొంత ఇంటి కల నెరవేరుతుందని స్పష్టం చేశారు. అలాగే ఆయా గ్రామాలు, మున్సిపాలిటీల పరిధిలో కూలీలకు ఉపాధి, వివిధ వృత్తుల వారికి పని, దుకాణదారులకు వ్యాపార లావాదేవీలు కొనసాగుతు న్నాయని వెల్లడించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. పథకాల అమలులో రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా ఉందని తెలిపారు. తమిళనాడులో ఉచిత విద్యుత్, కేరళలో ఉచిత బస్సు లాంటి పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు. రైతులకు రూ.రెండు లక్షల వరకు రుణ మాఫీ చేశామని తెలిపారు. నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నూతన పెన్షన్లు ఇచ్చేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. జిల్లాలోని ధార్మిక, కార్మిక క్షేత్రాల అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన వారు ఇండ్లు వేగంగా పూర్తి చేసుకోవాలని పిలుపు నిచ్చారు.



**సొంత ఇల్లు ప్రతి ఒక్కరి కల..** జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... సొంత ఇల్లు నిర్మాణం ప్రతి ఒక్కరి కల అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన వారు ప్రభుత్వం నిర్ణయించిన విస్తీర్ణంలో ఇల్లుకు త్వరితగతిన ముగ్గు పోసుకోవాలని సూచించారు. ప్రతి మండల కేంద్రంలోని మోడల్ హౌస్ లను తప్పనిసరిగా సందర్శించాలని, ప్రభుత్వం ఇచ్చే రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయంతోనే ఇల్లు పూర్తి చేసుకోవాలని పిలుపు నిచ్చారు. రెండో విడత కింద ప్రతి నియోజకవర్గానికి 2,000 ఇండ్లు చొప్పున మంజూరు చేసిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి నాలుగు దశల్లో మొత్తం రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతుందని వెల్లడించారు. పంచాయతీ కార్యదర్శి, హౌసింగ్ అధికారులు లబ్ధిదారుల ఇంటికి వచ్చి ఇండ్ల నిర్మాణ దశల ఫోటోలు తీస్తారని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి.. గృహ ప్రవేశాలు చేసి.. ఆనందంగా ఉండాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్మన్లు జిందం కళ, పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్లు తిరుపతి, ఎల్లయ్య, రాజు, స్వరూప, సబేరా బేగం, రాణి, రాములు నాయక్, విజయ, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, తహసీల్దార్ మహేష్, కౌన్సిలర్లు, సర్పంచులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కర్మకు హాజరైన మోకుదెబ్బ రమేష్ గౌడ్



**దుగ్గొండి, నేటిధాత్రి:** దుగ్గొండి మండలం చలపర్తి గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులు అనగోని తిరుపతి గౌడ్ మాతృమూర్తి కమలమ్మ గౌడ్ దశదిన కర్మ కార్యక్రమం గురువారం చలపర్తి గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నాయకులు రమేష్ గౌడ్ హాజరై కమలమ్మ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ దుగ్గొండి మండల అధ్యక్షులు తడుక కొమురయ్య గౌడ్, జిల్లా నాయకులు మచ్చిక రాజుకుమార్ గౌడ్, జనగాం రమేష్ గౌడ్, బీరం సంజీవరెడ్డి, దూపటి ఆనంద్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ జల్గం రమేష్, మహేందర్, తాళ్లపెల్లి చంద్ర మౌళి గౌడ్, జూలూరి సత్యేందర్ గౌడ్, సొల్టీ మధు గౌడ్, దుడెల రాజేష్ గౌడ్, వల్లాల శేఖర్ గౌడ్, దూలం చంద్రమౌళి గౌడ్, దూలం తిరుమల్ గౌడ్, సమ్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాన్కూర్‌లో రేషన్ కార్డుల పంపిణీ



**జైపూర్, నేటిధాత్రి:** జైపూర్ మండలం కాన్కూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం రేషన్ కార్డుల (స్మార్ట్ కార్డుల) పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొయ్యాడ సాగరిక వెంకటేశ్వర్ గౌడ్, ఉపసర్పంచ్ వైశాఖ పూర్ణచందర్ లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేశారు. రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ సేవలను అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్థాయి అధికారులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుడి వేషధారణలో చిన్నారుల సందడి



**శ్రీకృష్ణవేణి హైస్కూల్‌లో ముందస్తు జన్మాష్టమి వేడుకలు...**

**నస్పూర్, నేటిధాత్రి:** నస్పూర్ మండలం విద్యానగర్ లోని శ్రీకృష్ణవేణి ప్లే అండ్ హైస్కూల్‌లో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో ముస్తాబై సందడి చేశారు. చిన్నారుల సంప్రదాయ వేషధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వేడుకల్లో భాగంగా శ్రీకృష్ణ వేషధారణ పోటీలు, భక్తి గీతాలు, సాంస్కృతిక నృత్యాలు, చిత్రలేఖన పోటీలు, భగవద్గీత శ్లోక పఠనం నిర్వహించారు. అలాగే దహీ హండీ కార్యక్రమాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ శ్రీకృష్ణుడి జీవితం, ధర్మ పరిరక్షణ, సత్యం, నీతి, కర్తవ్యనిష్ఠ వంటి ఆయన బోధించిన విలువలను విద్యార్థులు జీవితంలో ఆచరించాలని సూచించారు. పండుగల విశిష్టతను చిన్నారులకు తెలియజేయడంతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.
వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమం ఆద్యంతం ఆహ్లాదకరమైన, భక్తిశ్రద్ధల వాతావరణంలో కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**అధికారులను ఆదేశించిన కలెక్టర్ కుమార్ దీపక్...**



**మంచిర్యాల, నేటిధాత్రి:** విద్యా సంస్థల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు.
గురువారం భీమిని, నెన్నెల మండలాల్లో పర్యటించిన ఆయన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను, తహసీల్దార్ కార్యాలయాలను, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని పరిశీలించారు. భీమిని మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకోవడంతో పాటు, వారికి అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

**ఓటరు సవరణ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి...** భీమిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. మ్యాపింగ్ కాని, అనమలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు జారీ చేసిన నోటీసులు, వారు సమర్పించిన ధ్రువపత్రాలను పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పారదర్శకంగా విచారణ చేపట్టి ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, సంబంధిత తహసీల్దార్ బికర్ణదాస్‌తో కలిసి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు.



భూముల రీ-సర్వే, సాదా బైనామా, భూభారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పురోగతిని పరిశీలించారు. రీ-సర్వేలో నిర్దేశిత విధానాలను తప్పనిసరిగా పాటించాలని, ఫీల్డ్ రిజిస్టర్, విలేజ్ రిజిస్టర్లలో వివరాలను నమోదు చేసి రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

**రీ-సర్వే పనులను వేగవంతం చేయాలి....** నెన్నెల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, తహసీల్దార్ శ్రీనివాస్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. భూముల రీ-సర్వే, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల జారీ, విచారణ ప్రక్రియపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నెన్నెల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు తుది దశకు చేరుకున్నందున త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. భోజనశాల, వంటశాలను పరిశీలించి విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆహార తయారీలో పరిశుభ్రత నిబంధనలు పాటించాలని ఆదేశించారు.

**వరి సాగుతో నష్టపోయే అవకాశం....**
బెల్లంపల్లి మండలం మాలగురిజాల గ్రామ శివారులో పర్యటించిన కలెక్టర్ వరి సాగు చేస్తున్న రైతులతో మాట్లాడారు. రాష్ట్రంలో వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధిక సాగునీరు అవసరమయ్యే వరి పంట సాగుతో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని రైతులకు వివరించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల సాగుపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూర్ సబ్‌సెంటర్‌ను తనిఖీ చేసిన వైద్యాధికారి డా॥ఎల్లాల అంజిత్ రెడ్డి సీజనల్ వ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి



**మెట్‌పల్లి ,నేటిధాత్రి:** ఆత్మకూర్ సబ్‌సెంటర్‌ను వైద్యాధికారి డా. ఎల్లాల అంజిత్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్‌సెంటర్‌లో నిర్వహిస్తున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ధృవీకరించారు.
ప్రస్తుతం కొనసాగుతున్న సీజనల్ వ్యాధులు (డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, అతిసార వ్యాధులు) నివారణ చర్యలపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. జ్వరాల పర్యవేక్షణ, ఇంటింటి సర్వేలు, అనుమానిత కేసుల సకాలంలో గుర్తింపు, దోమల నివారణ చర్యలు, తాగునీటి పరిశుభ్రత, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడి సబ్‌సెంటర్ ద్వారా అందుతున్న ఆరోగ్య సేవల వినియోగంపై వివరాలు తెలుసుకున్నారు. జ్వరం లేదా ఇతర సీజనల్ వ్యాధుల లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని, వైద్యుల సలహాలు పాటించాలని ప్రజలకు సూచించారు. అలాగే ప్రమాణాలకు అనుగుణంగా అన్ని రికార్డులను పూర్తిస్థాయిలో, క్రమబద్ధంగా నిర్వహించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు.

FOLLOW US neti_dhatri | WATCH US Netidhatri TV | FOLLOW US netidhatri | FOLLOW US Netidhatri News
04-09-2026 నేటిధాత్రి

# వెంకట్రావుపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**▶▶ లబ్ధిదారులకు కార్డులు అందజేసిన సర్పంచ్,పంచాయతీ సిబ్బంది...**

**జైపూర్, నేటిధాత్రి:** వెంకట్రావుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జాడి లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి తిరుమల,వార్డు సభ్యుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కార్డులను పంపిణీ చేశారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రజా పంపిణీ వ్యవస్థ కింద ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకులు,ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కార్డులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత.. మరుగుదొడ్డి నిర్మించుకోవాలి



**▶▶ గ్రామ సభల్లో ప్రజలకు అవగాహన కల్పించిన ఎంపీడీవో శ్రీపతి బాపురావు...**

**జైపూర్, నేటిధాత్రి:** ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత, మరుగుదొడ్డి తప్పనిసరిగా ఉండేలా ప్రజలు చర్యలు తీసుకోవాలని జైపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపురావు సూచించారు. గురువారం జైపూర్ మండలంలోని మిట్టపల్లి, కాన్కూర్ గ్రామపంచాయతీలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించిన వీబీజీ రామ్ గ్రామ సభలకు హాజరై ప్రజలకు పథకంపై అవగాహన కల్పించారు. వీబీజీ రామ్ పథకం కింద ప్రతి ఇంటికీ ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు నిర్మించుకునే అవకాశం ఉందని, అర్హులైన ప్రజలు గ్రామ సభలకు అధిక సంఖ్యలో హాజరై పథకం ద్వారా చేపట్టే పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను సత్వరం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. నిర్మాణ పనుల్లో జాప్యం చేయకుండా అందుబాటులో ఉన్న ప్రభుత్వ సహాయాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

**▶▶ ఓటరు జాబితాపై అవగాహన...** గ్రామ సభకు హాజరైన ప్రజలకు ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ఎంపీడీవో అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాకపోయినా పేర్లు లేదా ఇతర వివరాల్లో తప్పులు ఉన్నా సరిదిద్దుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించి, సంబంధిత ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులు,బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ)లకు సూచించారు.

**▶▶ పారిశుద్ధ్య పనుల పరిశీలన...** మెయిల్ యాప్ ద్వారా నిర్వహిస్తున్న తనిఖీల్లో భాగంగా గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణను ఎంపీడీవో పరిశీలించారు. పారిశుద్ధ్య పనులకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి, గ్రామాల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో సర్పంచ్ లు కామెర మనోహర్,కే.సాగరిక - వెంకటేశ్వర్ గౌడ్,పంచాయతీ కార్యదర్శులు,పి.సురేష్, బి. శ్రావణకుమార్,గ్రామ పంచాయతీ అధికారి స్వామి, బూత్ స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మోసపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్



**▶▶ వెయ్యి రోజుల పాలనలో చేసింది శూన్యం.**

**▶▶ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.**

**నడికూడ, నేటిధాత్రి:** 420 మోసపూరిత హామీలతో గద్దెనెక్కి వెయ్యి రోజులపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యమని పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల దగా పాలన నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన వారం రోజుల పోరుబాట కార్యక్రమంలో భాగంగా రెండో రోజు మండలంలోని కౌకొండ నుండి నడికూడ వరకు ఎస్సారెస్పీ కాలువ వెంట రైతులతో కలిసి ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. చుట్టూరా ఉన్న పంట పొలాల్లో పనిచేసుకుంటున్న రైతులు చల్లా ధర్మారెడ్డి రాకను గమనించి వారి వద్దకు వారి గోడు వెళ్ళబుచ్చుకున్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే రైతులు బాగుండేవారని రేవంత్ రెడ్డి వచ్చాక రైతులు బతుకులు ఆగం అయ్యాయని మాజీ ఎమ్మెల్యే ముందు వాపోయారు. దేశానికి అన్నంపెట్టే రైతులను మోసంచేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని మాజీ ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.



**కోదాడ, నేటిధాత్రి:** స్థానిక జయ పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం జయ బ్లాసమ్స్ చిన్నారులు కృష్ణుడు, గోపిక వేషధారణలతో నిర్వహించిన వేడుకల్లో చిన్నారులు ఉట్టి కొట్టడం, కోలాటాలు నృత్యాలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను తల్లిదండ్రులను విశేషంగా అలరించాయి. కృష్ణుడు గోపిక వేషధారణలతో ఉన్న చిన్నారులచే పాఠశాల ఆవరణలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. చిన్నారి ఆటపాటలతో ఎంతో ఉత్సాహం గడిపారు. ఈ వేడుకలలో పాఠశాల కరస్పాండెంట్ జయ గోపాల్, డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయం నుంచి వెంకట్రావుపేట వరకు డివైడర్ ఏర్పాటు చేయాలి



**మెట్‌పల్లి, నేటిధాత్రి:** మెట్‌పల్లి పట్టణంలోని అయ్యప్ప ఆలయం నుంచి వెంకట్రావుపేట వరకు సెంట్రల్ డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని పలువురు కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. 11వ వార్డు కౌన్సిలర్ రెబ్బస్ మహేష్ మాట్లాడుతూ.. 11, 12వ వార్డులు జాతీయ రహదారి వెంట ఉండటంతో వాహనాల రద్దీ అధికంగా ఉందని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. మహాలక్ష్మి ఆలయం నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ఉన్న డివైడర్‌ను అయ్యప్ప ఆలయం నుంచి వెంకట్రావుపేట వరకు పొడిగించాలని కోరారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ ఓంకారి నవీన్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ పోరాటానికి తలొగ్గిన యాజమాన్యం

**▶▶ ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య...**




**శ్రీరాంపూర్, నేటిధాత్రి:** సింగరేణి కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం ఏఐటీయూసీ చేపట్టిన పోరాటానికి యాజమాన్యం స్పందించి 23 కీలక డిమాండ్లపై అంగీకారం తెలిపిందని యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. నస్పూర్ నరసయ్య భవన్‌లో నిర్వహించిన ఏఐటీయూసీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 8న ఏఐటీయూసీ ఇచ్చిన సమ్మె నోటీసు నేపథ్యంలో ఆర్ఎల్‌సీ సమక్షంలో యాజమాన్యంతో జరిగిన చర్చల్లో పలు కీలక అంశాలపై అగ్రిమెంట్లు సాధించామని తెలిపారు. పెర్క్స్‌పై ఇన్‌కమ్ ట్యాక్స్‌ను యాజమాన్యం భరించడం, సర్వీసులో సహజ మరణం పొందిన కార్మికుడి కుటుంబానికి రూ. 20 లక్షలు అందించడం, ప్రతి నెలా మెడికల్ బోర్డు నిర్వహించడం, 2025--26 వాస్తవ లాభాలను దసరాలోపు ప్రకటించడం, బదిలీల్లో మూడేళ్ల నిబంధనకు బదులు ఖాళీల ఆధారంగా ఏడాది నిబంధన అమలు, సీనియర్ మైనింగ్ స్టాఫ్‌కు ఓవరన్ ప్రమోషన్లు వంటి అంశాలపై అంగీకారం కుదిరిందన్నారు. అలాగే హైదరాబాద్‌లో సింగరేణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుపై సానుకూల స్పందన, మెడికల్ అటెండెన్స్ నిబంధనల సవరణ, రిటైర్డ్ కార్మికులకు ఓపీతో పాటు వారం రోజుల వరకు వైద్యం, సింగరేణి విద్యాసంస్థల్లో సీబీఎస్‌ఈ సిలబస్ అమలుకు చర్యలు, గనుల్లో సేఫ్టీ మెటీరియల్ సకాలంలో సరఫరా,మందమరి--క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో 9 శాతం హెచ్‌ఆర్‌ఏ , డిస్మిస్ కార్మికుల కేసుల పరిష్కారం వంటి అంశాలపైనా అంగీకారం సాధించామని చెప్పారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఇఎస్ఐ వైద్యం, పెండింగ్ డిపెండెంట్ ఉద్యోగాల పరిష్కారం, వివిధ ఖాళీ పోస్టుల భర్తీ, క్యాడర్ స్కీమ్ సమస్యల పరిష్కారం, మెడికల్‌గా ఫిట్ అయిన 149 మంది డిపెండెంట్లకు నెలలోపు ఆఫీస్ ఆర్డర్లు జారీ చేయడం వంటి అంశాల్లోనూ యాజమాన్యం హామీ ఇచ్చిందన్నారు. కార్మికులకు సొంత ఇంటి పథకం అమలుపై ప్రభుత్వంతో చర్చించేందుకు, చట్టబద్ధ సమ్మెలో పాల్గొనే కాంట్రాక్ట్ కార్మికులపై నో వర్క్--నో పే తప్ప అదనపు జరిమానాలు విధించకుండా ఉండేందుకు కూడా అంగీకారం కుదిరిందన్నారు. కార్మికుల సమస్యలను ప్రకటనలకు పరిమితం చేయకుండా సమ్మె నోటీసు ఇచ్చి, ఆర్ఎల్‌సీ సమక్షంలో చర్చలు జరిపి 23 అంశాలపై అగ్రిమెంట్లు సాధించడం ఏఐటీయూసీ పోరాట ఫలితమని సీతారామయ్య పేర్కొన్నారు. ఇతర సంఘాలు చేస్తున్న విమర్శలను పట్టించుకోకుండా, సాధించిన అంగీకారాలు క్షేత్రస్థాయిలో పూర్తిగా అమలయ్యే వరకు ఏఐటీయూసీ పర్యవేక్షణ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు కందికట్ల వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, ఇస్తే బాజీ సైదా, కొట్టే కిషన్‌రావు, రాచర్ల చంద్రమోహన్ పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల ప్రజాపాలన ప్రజా సంక్షేమానికి పునాది.

**▶▶ ఎమ్మెల్యే జీఎస్సార్...**



**చిట్యాల, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా చిట్యాల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు దబ్బేటా అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. దబ్బేటా అనిల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడుతుందని, ప్రజల సంక్షేమం కోరే ప్రభుత్వమని అన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందన్నారు. రైతుల కోసం రూ. 2 లక్షల వరకు రుణమాఫీ, రైతు భరోసా, సన్నవడ్లకు బోనస్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ రాయితీలు, రూ. 500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో వేలాది ఉద్యోగాల భర్తీతో పాటు విద్య, వైద్యం, మౌలిక వసతుల రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. గత పదేళ్ల భారత రాష్ట్ర సమితి పాలనలో తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టివేశారని, ప్రజల అవసరాల కంటే ప్రచారానికే ప్రాధాన్యత ఇచ్చారని ఎమ్మెల్యే విమర్శించారు. రైతుల సమస్యలు, నిరుద్యోగ యువత ఉపాధి, మహిళల ఆర్థిక సాధికారత వంటి అంశాలను విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ ప్రతి వర్గానికి న్యాయం చేసే దిశగా అడుగులు వేస్తోందన్నారు. తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని, వెయ్యి రోజుల ప్రజాపాలన రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది వేసిందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం మరింత సమర్థవంతంగా పాలన కొనసాగిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దబ్బేట అనిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర్ రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ , మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, గూట్ల తిరుపతి, రాయకొమ్ము, జ్యోతి రెడ్డి, శ్రీనివాస్,నరేందర్,

# ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలోఫ్రోబెల్ మోడల్ హైస్కూల్ గురువారంశ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు పండుగల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. రంగురంగుల సంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థుల ప్రదర్శనలు పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. కృష్ణ మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రాముఖ్యతను వివరించారు. శ్రీకృష్ణుని జీవితం, బోధనలు, ఆదర్శాలు మరియు ఆయన ద్వారా మనకు లభించే నైతిక విలువలను విద్యార్థులకు వివరించారు. అలాగే శ్రీకృష్ణుడు, గోపికలకు సంబంధించిన సాంస్కృతిక, ఆధ్యాత్మిక విశిష్టతను వివరించి, మన సంస్కృతి మరియు సంప్రదాయాలను గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. కరస్పాండెంట్ పి. శివశంకర్ మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి పండుగల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. విద్యార్థులు మన పండుగల వెనుక ఉన్న చారిత్రక, సాంస్కృతిక ఆధ్యాత్మిక విలువలను తెలుసుకోవాలని సూచించారు. డైరెక్టర్లు ఎల్. యాదగిరి మరియు ఎస్. జగన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టతను వివరించారు. విద్యార్థులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొనడం పట్ల అభినందనలు తెలిపారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు విలువలను గౌరవిస్తూ వాటిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థుల సంప్రదాయ వేషధారణ, ఉత్సాహభరితమైన పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకల ద్వారా విద్యార్థులు శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రాముఖ్యతను, భారతీయ సంస్కృతి సంప్రదాయాల విలువను ఆనందంగా, అర్థవంతంగా తెలుసుకునే అవకాశం పొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# 1000 రోజుల పాలనపై పరకాలలో భారీ ర్యాలీ

**▶▶ పరకాలకు పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యమన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి...**

**▶▶ మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డిపై తీవ్ర విమర్శలు...**




**పరకాల, నేటిధాత్రి:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పరకాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. టీపీసీసీ, డీసీసీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు చేపట్టిన ఈ ర్యాలీని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.



అనంతరం కుంకుమేశ్వర దేవస్థానం,వెల్లంపల్లి రోడ్డు,ఆర్టీసీ బస్టాండ్,హుజురాబాద్ రోడ్డు మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు నాయకులు,కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 1 నాటికి విజయవంతంగా 1000 రోజుల పాలనను పూర్తి చేసుకుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని,ప్రభుత్వ సంక్షేమ పథకాలే తమ ఆయుధాలని అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షలకు పైగా రైతు కుటుంబాలకు 2 లక్షల వరకు రుణమాఫీ చేసిందని,రైతు భరోసా కింద 36 వేల కోట్లకు పైగా పెట్టుబడి సాయం అందించామని ఎమ్మెల్యే తెలిపారు. 500కే గ్యాస్ సిలిండర్,ఇందిరమ్మ ఇళ్లు,72 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ,సన్నబియ్యం పంపిణీ,15.46 లక్షల కొత్త రేషన్ కార్డుల జారీ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. విద్యార్థులకు డైట్ చార్జీల పెంపుతో పాటు అర్హులకు సీఎంఆర్,కల్యాణలక్ష్మి చెక్కులను పార్టీలకు అతీతంగా అందిస్తున్నామని తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో రైతులకు ఉచిత విద్యుత్ అందించామని,ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. చారిత్రక పరకాల పట్టణానికి పూర్వ వైభవం తీసుకురావడమే తన లక్ష్యమని రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ప్రత్యేక డీపీఆర్ ద్వారా పట్టణంలో మంచినీటి సరఫరా,సీసీ రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. పరకాలను విద్యా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్,స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్,టాస్క్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ సెంటిమెంట్‌తో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ధనిక రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని ఆరోపించారు. ఆ ప్రభుత్వ హయాంలో జరిగిన పరిణామాలను ప్రజలు మర్చిపోవద్దని అన్నారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిపై కూడా రేవూరి ప్రకాశ్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ప్రజాప్రతినిధిగా పనిచేయడం కంటే వ్యాపారవేత్తగా ఉండటానికే ఆయన సరిపోతారని వ్యాఖ్యానించారు. అభివృద్ధి ముసుగులో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. చల్లా ఇన్‌ఫ్రా పేరుతో తక్కువ ధరలకు భూములు కొనుగోలు చేసి,ప్రభుత్వ నిధులతో రోడ్లు వేయించి,అనంతరం అధిక ధరలకు విక్రయించుకున్న చరిత్ర ధర్మారెడ్డిదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి వివరించాలని ఎమ్మెల్యే పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేవంత్ 1000 రోజుల పాలన భేష్..

**▶▶ కమలాపూర్ లో కాంగ్రెస్ శ్రేణుల ర్యాలీ.**




**కమలాపూర్/ హనుమకొండ, నేటిధాత్రి:** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల ప్రగతి పాలన నివేదిక కార్యక్రమం పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ మరియు తెలంగాణ తల్లి విగ్రహాలకు కాంగ్రెస్ శ్రేణులు పూలమాలలు వేసి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వ హించారు. బస్టాండు కూడలిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ,గతంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి టిఆర్ఎస్ మేనిఫెస్టో,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు ప్రకటించిన మేనిఫెస్టోను పరిశీలించాలని ఏం మ్యానిఫెస్టో ఎంతవరకు అమలయ్యాయో పరిశీలించడానికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముందుకు రావాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్,పార్టీ మండల అధ్యక్షుడు వాసాల శ్రీనివాస్ నాయకులు ,బాలసాని రమేష్ గౌడ్ ,మాట్ల రమేష్,మౌటం కుమారస్వామి,పోడేటి బిక్షపతి,తడక శ్రీకాంత్, విష్ణుదాసు వంశీధర్ రావు, జనగాని శివకృష్ణ,ఆకినపల్లి బిక్షపతి,ఆడెపు విజయ, మొండెత్తుల నాగరాజు,పుల్ల శోభన్,పెరుమాండ్ల పరుశు రాములు,గాలిబు నవీన్,గంధసిరి అనిల్, గంధసిరి బిక్షపతి,మాట్ల కళ్యాణ్,జన్ను బిక్షపతి, సర్పంచులు ,వార్డు మెంబర్లు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు లతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంటపొలాల్లో డిజిటల్ సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**వరంగల్/నర్సంపేట/దుగ్గొండి, నేటిధాత్రి:** జిల్లాలో పంటల వివరాలను కచ్చితంగా నమోదు చేసేందుకు పంటపొలాల్లో నిర్వహిస్తున్న డిజిటల్ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఐఏఎస్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంగెం మండలం రామచంద్రాపురం,దుగ్గొండి మండలం నాచినపల్లి, గిర్నిబావి గ్రామాల్లోని పంటపొలాలను సందర్శించిన కలెక్టర్, అక్కడ జరుగుతున్న డిజిటల్ సర్వే తీరును పరిశీలించారు. పంటల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులు సాగు చేస్తున్న పంటలు, వాటి విస్తీర్ణం తదితర వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, డిజిటల్ సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితమైన వివరాలను నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. పంటల డిజిటల్ సర్వే ద్వారా వ్యవసాయానికి సంబంధించిన సమగ్ర సమాచారం అందుబాటులోకి వస్తుందని, రైతులకు ప్రభుత్వ పథకాల అమలులో ఈ వివరాలు ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్శనలో ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్ రావు, డిబిసిడిఓ పుష్పలత, సంబంధిత శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# కోదాడ మున్సిపాలిటీలో అధికారుల గైర్హాజరు.. కాళీ కుర్చీలతో అకౌంట్స్ విభాగం వెలవెల!




**కోదాడ, నేటిధాత్రి:** ప్రజా సమస్యల పరిష్కారానికి నిలయంగా నిలవాల్సిన కోదాడ మున్సిపాలిటీ కార్యాలయం కాస్తా బాధ్యతారాహిత్యానికి కేరాఫ్ అడ్రస్ గా మారుతోంది. కార్యాలయంలోని అత్యంత కీలకమైన అకౌంట్స్ ఖాతాల విభాగంలో అధికారులు సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గురువారం నాడు ఈ విభాగంలో ఉదయం 11:30 నిమిషాలు అవుతున్న



అధికారులు ఎవరూ లేకపోవడంతో కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిచ్చాయి. వివిధ రకాల పన్నుల చెల్లింపులు, సర్టిఫికెట్ల ధ్రువీకరణ బిల్లుల క్లియరెన్స్ వంటి పనుల కోసం ప్రజలు వెళ్తూ ఉంటారు. తీరా అకౌంట్స్ విభాగానికి వచ్చి చూసేసరికి సీట్లలో అధికారులు లేకపోవడంతో షాక్ కు గురయ్యారు. గంటల తరబడి వేచి చూసిన సంబంధిత అధికారులు సీట్లలోకి రాకపోవడంతో ప్రజల సహనం నశించింది. మున్సిపల్ కార్యాలయంలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడం వల్లే సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలు పనులు మానుకొని ఇక్కడికి వస్తే వారిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడని కార్యాలయానికి వచ్చిన పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయ పని వేళల్లో కూడా సీట్లు ఖాళీగా ఉంచడం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తమౌతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విధులకు గైర్హాజరైన గైహజరైన మరియు సమయపాలన పాటించని అకౌంట్స్ విభాగ అధికారులపై సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజల డిమాండ్ చేస్తున్నారు. మున్సిపాలిటీలో బయోమెట్రిక్ హాజరును కఠినంగా అమలు చేసి ప్రజలకు సత్వర సేవలు అందేలా చూడాలని కోరుతున్నారు.

# రైతుల సమస్యలపై మల్లాపూర్‌లో ఎమ్మెల్యే డా. సంజయ్ ఆధ్వర్యంలో ధర్నా..



**మల్లాపూర్, నేటిధాత్రి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీల అమలులో విఫలమై రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ మండిపడ్డారు. రైతుబంధు లేదు, రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదు, అవసరమైన సమయంలో యూరియా అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ, నీటిపారుదల రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ, రైతు బీమా అమలులోనూ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మల్లాపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు ధర్నాలో ఎమ్మెల్యే డా. సంజయ్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మాజీ జెడ్పిటిసిలు ఎంపిటీసీలు సర్పంచులు ఉపసర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 100 పడకల ఆస్పత్రిని వారం రోజుల్లో అందుబాటులోకి తేవాలి



**పరకాల, నేటిధాత్రి:** పరకాల 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రిని పనులు పూర్తికాకుండానే ప్రారంభించారని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. గురువారం ఆస్పత్రిని సందర్శించిన ఆయన, ఒకే బెడ్డుపై ఇద్దరు, ముగ్గురు రోగులకు చికిత్స అందించడం బాధాకరమన్నారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ చొరవతో మంజూరైన ఆస్పత్రి నిర్మాణం తుదిదశకు చేరుకోగా, కాంగ్రెస్ ప్రభుత్వం రంగులు వేసి హడావుడిగా ప్రారంభించిందని ఆరోపించారు. ఆస్పత్రికి అవసరమైన మౌలిక వసతులు కల్పించి వారం రోజుల్లో పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆస్పత్రి ఎదుట ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంజీఎంలో ఆధునికీకరించిన ఏటీఎఫ్ కేంద్రం ప్రారంభం

**▸▸ప్రారంభించిన వరంగల్ సీపీ ఎన్.శ్వేత**



**వరంగల్, నేటిధాత్రి:** మత్తు పదార్థాలకు బానిసైన యువతను వ్యసన విముక్తులుగా మార్చి సాధారణ జీవితంలోకి తీసుకురావడమే లక్ష్యంగా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ఆధునికీకరించిన అడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ (ఏటీఎఫ్) కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈగల్ ఫోర్స్ సహకారంతో కేంద్రాన్ని మరింత ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేశారు. నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జీఓ ఎంఎస్ నం. 4 ప్రకారం ఎంజీఎంలో ఏటీఎఫ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రత్యేక వార్డులో పడకల సంఖ్యను 10 నుంచి 20కి పెంచారు. రోగుల భద్రత కోసం ఇనుప గ్రిల్స్, సీసీ కెమెరాల నిఘా, పరిశుభ్రమైన వాతావరణం కల్పించారు. మానసిక ప్రశాంతత కోసం క్యారమ్, చెస్ వంటి వినోద సౌకర్యాలను ఏర్పాటు చేశారు.



**▸▸చికిత్స.. కౌన్సెలింగ్...**

అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో బాధితులకు వైద్య చికిత్సతోపాటు కౌన్సెలింగ్, వ్యసన విముక్తి సేవలు అందిస్తారు. మద్యం, పొగాకు, గంజాయి తదితర మత్తు పదార్థాలకు బానిసైన వారు సకాలంలో చికిత్స పొందాలని పోలీసులు సూచించారు. సమస్యను దాచిపెట్టకుండా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు వెంటనే సహాయం పొందాలని కోరారు. కేంద్రంలో సేవలు అవసరమైన వారు ఎంజీఎం మానసిక వైద్య సిబ్బందిని లేదా సమీప పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించవచ్చు. మరింత సమాచారం కోసం 87125 84473, 87126 85299 నంబర్లను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్‌కుమార్, ఎంజీఎం సూపరింటెండెంట్ డా. రాంరెడ్డి, ఆర్ఎంవో అశ్వనీకుమార్, ఏసీపీ మధుసూదన్, డ్రగ్స్ కంట్రోల్ టీం ఇన్‌స్పెక్టర్ సాయిరాం, ఆర్ఐ శివకేశవులు, ఈగల్ టీం ఇన్‌స్పెక్టర్ రవీందర్, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్, ఎస్ఐ శ్రీకాంత్, ఆర్ఎస్ఐలు పూర్ణచందర్‌రెడ్డి, మనోజ్‌రెడ్డి, నాగరాజుతోపాటు పోలీసు, ఎంజీఎం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో ఎస్సారెస్పీ కాలువల్లో కార్ల కోలాటాలు

**▸▸కాంగ్రెస్ పాలనలో సాగునీటి వ్యవస్థ నిర్వీర్యం.. రైతులకు తీవ్ర అన్యాయం..**

**▸▸మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి...**





**నర్సంపేట, నేటిధాత్రి:** గత కెసిఆర్ ప్రభుత్వ హాయంలో ఉన్న కాకతీయ కాలువల్లో సంవత్సర కాలం మొత్తం సాగునీరు అందగా నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పాలనలో ఇదే కాకతీయ కాలువల్లో కార్లు, వాహనాలు చెక్కర్లు కొడుతూ కోలాటం ఆడుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆరోపించారు. కాలువల్లో నీరు పారాల్సిన చోట కార్ల కోలాటాలు కనిపిస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ నాయకుల జేబులు నింపేందుకే కాలువల పనుల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని, రైతులను నట్టేట ముంచుతోందని ముత్తిరెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టి 1000 రోజు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాల మేరకు గురువారం నర్సంపేట నియోజకవర్గంలోని దుగ్గొండి, చెన్నారావుపేట మండలాల్లో డీబీఎం-38 కాలువ వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. దుగ్గొండి మండలంలోని శివాజీ నగర్ వద్ద గల ఎస్ఆర్ఎస్పి 38 కాలువలో వరంగల్ జడ్పీ మాజీ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ సమక్షంలో, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుకిన్ రాజేశ్వరరావు అధ్యక్షతన నిరసన కార్యక్రమం తెలిపి సమావేశ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ రామప్ప--రంగయ్య చెరువు ప్రాజెక్టు, రామప్ప--పాకాల ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. రైతు బీమాను అమలు చేయడంతో పాటు రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో చేపట్టాలని కోరారు. రైతులకు ధాన్యం బోనస్ చెల్లించాలని, రైతుబంధు కింద ఎకరాకు రూ. 15 వేల చొప్పున అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని, రైతు డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు చెల్లించాల్సిన బకాయిలను కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎకరాకు రూ. 15 వేల చొప్పున రైతు భరోసా ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. పాత పథకం కింద అందాల్సిన మొత్తాన్ని కూడా సక్రమంగా చెల్లించలేదని ముత్తిరెడ్డి ఆరోపించారు. జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి మాట్లాడుతూ నాలుగు ఎకరాల భూమి ఉన్న ఒక్కో రైతుకు రైతుభరోసా రూపంలోనే దాదాపు రూ. 1.02 లక్షల వరకు ప్రభుత్వం బకాయి పడిందని పేర్కొన్నారు. అలాగే రూ. 2 లక్షల పూర్తి స్థాయి రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. రైతుల సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని, వ్యవసాయ రంగానికి అండగా నిలుస్తుందని వారు స్పష్టం చేశారు. నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్, ఎన్నారై శానబోయిన రాజ్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ పల్లాటి జైపాల్ రెడ్డి, సర్పంచ్లు శంకేషు కమలాకర్, పెండ్యాల రాజు, రఘుపతి రెడ్డి, కంచరకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, మేర్గు రాంబాబు, గుండెకారి రంగారావు, సొసైటీ మాజీ చైర్మన్ ఊరటి మైపాల్ రెడ్డి, సర్పంచులు, ప్రజాప్రతినిధులుతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**నడికూడ, నేటిధాత్రి:** మండలంలోని పులిగిల్ల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల (ఎంపీ యుపిఎస్) లో కృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకటవ, రెండవ తరగతి విద్యార్థులు శ్రీకృష్ణుడు,రాధ వేషధారణలతో పాఠశాలకు హాజరై అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారుల అందమైన వేషధారణలు పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు శ్రీకృష్ణుడి బాల్య లీలలను గుర్తు చేస్తూ పాటలు,నృత్యాలు ప్రదర్శించారు. చిన్నారుల సందడి,శ్రీకృష్ణ వేషధారణలతో పాఠశాల ప్రాంగణం భక్తి భావంతో పాటు ఆనందోత్సాహాలతో కళకళలాడింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణుడు తన జీవితం ద్వారా ధర్మం, సత్యం,ప్రేమ, కర్తవ్యనిష్ఠ వంటి గొప్ప విలువలను ప్రపంచానికి అందించారని తెలిపారు. విద్యార్థులు శ్రీకృష్ణుడి బోధనలను ఆదర్శంగా తీసుకొని మంచి మార్గంలో నడవాలని సూచించారు. సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేసే గొప్ప వేదికలని అన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా చిన్నారుల్లో సృజనాత్మకతతో పాటు మన భారతీయ సంస్కృతిపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమా, పద్మ, కవిత, ప్రదీప్,రాజేష్, రమేష్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. చిన్నారుల కృష్ణ, రాధ వేషధారణలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి.

# తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులైనా సందర్భంగా



**నడిగూడెం, నేటిధాత్రి:** పార్టీ ఆదేశానుసారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దక్కుతుందని అన్నారు. పేదలకు సన్న బియ్యం,ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇలాంటి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. చరిత్రలో ప్రజల వద్దకు రాకుండా మాజీ ముఖ్యమంత్రి అధికారాన్ని అనుభవించి ప్రభుత్వం పోయిన తర్వాత ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల తరఫున నిలబడాల్సిన కెసిఆర్ వెయ్యి రోజులు ఫామ్ హౌస్ లో పడుకున్న చరిత్ర కెసిఆర్ కి దక్కుతుందని ఎద్దేవ చేశారు కార్యక్రమంలో మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు బూత్కూరి వెంకట్ రెడ్డి, సర్పంచ్ లు దున్న శ్రీనివాస్, గోసుల రాజేష్, వేల్పుల సోమయ్య,దాట్ల నాగేశ్వరరావు సరోజన,సరిత లక్ష్మణ్,రమ్య ఉప సర్పంచ్ లు ఏలుగూరి నాగరాజు,దోసపాటి రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీను,పల్లపు శ్రీను,గుర్రం నీలిమా గాంధీ మునిరెడ్డి నలిని రెడ్డి కాసాని శివలింగం,బాణాల నాగరాజు,కంభంపాటి చైతన్య, చిల్లంచర్ల సత్యనారాయణ, నాగిరెడ్డి లింగారెడ్డి,గడ్డం మల్లేష్,గుండు విజయ రామారావు,పాకాల్ల నాగేశ్వరరావు,దున్న శ్రీకాంత్ దున్న లింగయ్య,గుండు మహేందర్,నాగవరపు రాము,కాసాని గోపీనాథ్, బాణాల సతీష్ భారీ వెంకన్న కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,వార్డ్ మెంబర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు

# పటానిచేరు జర్నలిస్ట్ ల కోసం ప్రత్యేక సంక్షేమ నిధి.


**▸▸యూనియన్ల పేర్లు చెప్పి కొందరు చేస్తున్న కుట్రలను తిప్పి కొడతాం.**

**▸▸పటాన్ చెరు లో టీయూడబ్ల్యూజే ఐజేయూ కార్యవర్గ సమావేశం.**

**▸▸అర్హులైన జర్నలిస్టు ల ఇండ్ల స్థలాల కోసం కృషి..**

**▸▸పటాన్ చెరు నియోజవర్గం అధ్యక్షుడు నర్సింహా**

**▸▸నాటి నుంచి జర్నలిస్టు సంక్షేమం కోసం పోరాడుతున్నది TUWJ- IJU మాతరమే.**



**పాటన్‌చేరు, నేటిధాత్రి:** పటాన్ చెరు జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఆపత్కాలంలో జర్నలిస్ట్ ల కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రత్యేక సంక్షేమ నిధి ఏర్పాటు చేయడంతో పాటు అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించేలా కృషి చేస్తామని పటాన్ చెరు నియోజకవర్గ టీయూడబ్ల్యూజే ఐజేయూ అధ్యక్షుడు పత్తి నర్సింహ అన్నారు. గురువారం పటాన్ చెరు ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో టీయూడబ్ల్యూజే ఐజేయూ పటాన్ చెరు నియోజకవర్గ నూతన కమిటీ మొదటి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గంలో జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను కమిటీ సభ్యులు చర్చించారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయంలో కొందరు జర్నలిస్ట్ లకు ఇంటి స్థలాలు కేటాయించడం జరిగిందని కొందరు జర్నలిస్టులకు కొన్ని కారణాల వలన ప్లాట్ల కేటాయింపులో అన్యాయం జరిగిందని జర్నలిస్టులు కమిటీ దృష్టికి తీసుకుని వచ్చారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ని కలిసి ప్లాట్ల విషయం పై చర్చిస్తే సానుకూలంగా స్పందించి అందరికి ఇండ్ల స్థలాలను అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ విషయంలో పటాన్ చెరు నియోజకవర్గ కమిటీ చొరవ తీసుకొని అర్హులైన జర్నలిస్టులందరికీ ప్లాట్లు కేటాయించేలా ముందుకు రావాలని కోరారు. అదే విధంగా పటాన్ చెరు జర్నలిస్ట్ లకు సిటీ బస్ లలో ఉచిత ప్రయాణం కల్పించేలా చూడాలన్నారు. ఆపత్కాలంలో జర్నలిస్టులకు అండగా నిలిచేందుకు గ్రూప్ ఇన్సూరెన్స్ కోసం ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఈ విషయంపై అధ్యక్షుడు పత్తి నర్సింహ తో పాటు జర్నలిస్ట్ పెద్దలు మాట్లాడుతూ సంఘం తరపున జర్నలిస్టుల సమస్యను పరిష్కరించేందుకు నిరంతరం పోరాటం కొనసాగుతోందన్నారు. ఇండ్ల స్థలాల విషయంలో అందరూ జర్నలిస్టుల సహకారంతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ను కలిసి స్థలాలు కేటాయించేలా కోరుతామన్నారు. పటాన్ చెరు జర్నలిస్టులకు ఆపత్కాలంలో అండగా నిలిచేందుకు జర్నలిస్టుల సహాయ నిధిని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ఐజేయూ మొదటి నుంచి కీలక పాత్ర పోషిస్తోందని నొక్కి చెప్పారు. ఇటీవల కొందరు వేరే యూనియన్ నాయకులు ఖఔజీ ×జీఖ పై చేసిన అవాక్కులు చేవాక్కులు ఆపాలని, కనీస అవగాహన లేకుండ అర్థరహితమైన మాటలు మనుకోవలన్నారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి నేటి వరకు జర్నలిస్టుల పక్షాన పోరాడుతున్నది కేవలం టి యు డబ్ల్యూ ఐజి మాత్రమేననిఅన్నారు. అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి తో పాటు రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ అనుక్షణం జర్నలిస్టుల సంక్షేమం కోసమే ఆలోచిస్తున్నారన్నారు. కొన్ని యూనియన్ల పేర్లు చెప్పుకుని జర్నలిస్టుల మధ్య విభేదాలు సృష్టించే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, అలాంటి ప్రయత్నాలను టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సమర్థంగా తిప్పికొడుతుందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, గౌరవం కోసం సంఘం భవిష్యత్తులో మరింత బలంగా ఉద్యమిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రుమాండ్ల అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు పర్చ శ్రీనాథ్, పటాన్చెరు నియోజకవర్గ సలహాదారులు కాశిపతి, సులేమాన్, రామారావు, ప్రధాన కార్యదర్శి యాదగిరి, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కమిటీ భాద్యులు శ్రీనివాస్ రెడ్డి, భూపాల్ రెడ్డి, మాజిద్, శ్రీను, నియోజకవర్గ ఉపాధ్యక్షులు విట్టల్, రాజు, నాగేష్, రమేష్, జీవరత్నం, సంయుక్త కార్యదర్శులు వేణు,శ్రీనివాస్, ప్రభాకర్, కోటేశ్, ఆర్గనిసింగ్ సెక్రటరీలు ఆంజనేయులు, మహేష్, రాజు, వివేక్, శ్రీనివాస్, శంకర్ శేఖర్ మహేందర్ గౌడ్ సిద్దు శ్రీనివాస్, నాయుడు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# బాల్య స్నేహానికి ఆర్థిక చేయూత

**▸▸అకాల మరణం చెందిన మిత్రుడి కుటుంబానికి అండగా 7వ తరగతి సహచరులు..**

**▸▸మిత్రుడు లేడనే విషాదం... కుటుంబానికి తోడుగా నిలిచిన చిన్ననాటి స్నేహితులు...**

**▸▸కలిసి చదివిన నాటి అనుబంధాన్ని చాటుకున్న బాల్య మిత్రులు...**



**తొర్రూర్, నేటిధాత్రి:** బాల్యంలో కలిసి చదువుకున్న మిత్రుడి అకాల మరణంతో చలించిపోయిన సహచరులు ఆయన కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచి తమ స్నేహ బంధాన్ని చాటుకున్నారు. తొర్రూర్ మండలం అమ్మాపురం శివారు కొత్తగూడెం గ్రామానికి చెందిన యాసరపు కుమార్ ఇటీవల అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆయనతో 7వ తరగతిలో కలిసి చదువుకున్న బాల్య మిత్రులు వెంటనే స్పందించారు. కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మిత్రులు తమ వంతుగా ఆర్థిక సహాయం అందించారు. చిన్ననాటి నుంచి కలిసి చదువుకుని, కలిసి పెరిగిన స్నేహితుడు ఇక లేడనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని వారు భావోద్వేగానికి గురయ్యారు. కష్టకాలంలో మిత్రుడి కుటుంబాన్ని ఒంటరిగా వదిలిపెట్టకూడదనే ఉద్దేశంతో అందరం కలిసి చేయూతనందించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కుమార్‌తో తమకున్న చిన్ననాటి జ్ఞాపకాలను స్నేహితులు గుర్తు చేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. ఆపదలో మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన వారి స్నేహబంధాన్ని పలువురు అభినందించారు. బాల్య స్నేహం కేవలం జ్ఞాపకాలకే పరిమితం కాదని, కష్టకాలంలో ఒకరికొకరు తోడుగా నిలవడమే నిజమైన స్నేహానికి నిదర్శనమని గ్రామస్తులు పేర్కొన్నారు.

# తన తల్లి జ్ఞాపకార్థం స్టీల్ వాటర్ బాటిల్ పంపిణీ.

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులందరికీ స్టీల్ వాటర్ బాటిల్ పంపిణీ చేసిన పసుల లక్ష్మణ్. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులందరికీ పసుల లక్ష్మణ్ తన తల్లి ఎల్లవ జ్ఞాపకార్థం స్టిల్ వాటర్ బాటిలను గ్రామ సర్పంచ్ పొన్నం లచ్చయ్య గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. పసుల లక్ష్మణ్ మాట్లాడుతూ లక్ష్మణ్ సేవా గుణాన్ని అభినందిస్తూ నేరెళ్ల గ్రామాన్ని అందరికీ సహకారంతో ప్లాస్టిక్ రహిత గ్రామంగా చేద్దామని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిరిసిల్ల సాగర్. ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు దుబ్బాక ప్రభాకర్. ఉపాధ్యాయులు గుండెలి నర్మదా. కావ్య. హాఫీజ్ . ఉమా. అంగన్వాడీ టీచర్. పద్మ. వార్డు సభ్యులు ఎల్లం గోపాల్. మహిళా సంఘం అధ్యక్షురాలు ఊహ. విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# జలసిరి పంట కుంటలకు శ్రీకారం..



**▸▸రైతుల భూముల్లో ముగ్గు వేసిన అడిషనల్ డీఆర్డీఓ...**

**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** మొగుళ్లపల్లి మండలంలో జలసిరి కార్యక్రమం కింద పంట కుంటల నిర్మాణానికి బుధవారం శ్రీకారం చుట్టారు. జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి (అడిషనల్ డీఆర్డీఓ) బి. సురేందర్ గారు మండలంలోని పాత ఇసంపేట, కొరికిశాల గ్రామాల్లో రైతుల పొలాల్లో ముగ్గు వేసి పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట కుంటల వల్ల వర్షపు నీరు నిల్వ ఉండి భూగర్భ జలమట్టం పెరుగుతుందని, పంటలకు నీటి కొరత తీరుతుందని తెలిపారు. రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట ఎంపీడీఓ జి. సురేందర్, ఏపీఓ మాధవి, ఈసీ రాము, టెక్నికల్ అసిస్టెంట్లు మహేందర్, నిరంజన్, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసరావు, చంద్రసేన, సర్పంచులు, రైతులు పాల్గొన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పనులు, జలసిరి లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

# శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో గోకులాష్టమి వేడుకలు



**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి (గోకులాష్టమి) వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధా మరియు గోపికల వేషధారణలతో పాఠశాలకు విచ్చేసి అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారుల సాంప్రదాయ వస్త్రధారణ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేడుకల్లో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ ఆధ్వర్యంలో సంప్రదాయ ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ, శ్రీకృష్ణ జన్మాష్టమి భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పవిత్ర పర్వదినమని, శ్రీకృష్ణుని బోధనలు సమాజానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. విద్యార్థులు ధర్మం, నైతిక విలువలు, కర్తవ్యనిర్వహణ వంటి అంశాలను శ్రీకృష్ణుని జీవిత చరిత్ర నుంచి నేర్చుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, భక్తి గీతాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిర్ర నరేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గొర్రెల సొసైటీలకు ఎన్నికలు నిర్వహించాలి



**తంగళ్లపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలంలోని అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గొర్ల పంపిణీదారుల సొసైటీల కు ఎన్నికలు వెంటనే జరపాలని. DVHO. అధికారికి వినతిపత్రం అందజేసిన నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దాదాపు జిల్లాలో 250 గ్రామాలలో 189 సొసైటీలు ఉన్నాయని. ఒక్కో సొసైటీలో 100 మందికి పైగా సభ్యులు ఉన్నారని జిల్లా మొత్తం మీద గొర్ల పెంపకదారుల. గొల్ల కురుమల కలిపి దాదాపు 70 వేల మంది సభ్యులు ఉన్నారని. సొసైటీలకు ఎన్నికలు లేకపోవడంతో గొర్ల పంపిణీదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని. గ్రామాల వారీగా సొసైటీలకు ఎన్నికలు జరిపి కొత్త కార్యవర్గాలను ఏర్పాటు చేయాలని. ఉమ్మడి జిల్లా గా ఉన్నప్పుడు సహకార సంఘాలకు ఎన్నికలు జరిగేవని. జిల్లా విడిపోయిన తర్వాత కూడా ఇతర జిల్లాలో సొసైటీ ఎన్నికలు నిర్వహించి కొత్త కార్యవర్గాలను ఏర్పాటు చేసుకున్నారని. అదే తరహాలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో కూడా సొసైటీ ఎన్నికలు జరిపి. కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని. యాదవ సంఘం నాయకులు. DVHO. అధికారికి వినతి పత్రం అందజేసి యాదవులుగొర్ల పెంపకదారుల సొసైటీలకు వెంటనే ఎన్నికలు జరిపించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో. జక్కుల నాగరాజు యాదవ్. బండి దేవేందర్ యాదవ్. చీమల ప్రశాంత్ యాదవ్. వేల్పుల శ్రీకాంత్ యాదవ్. సింగర్ వేణి లచ్చయ్య యాదవ్. యాదవ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.



# నేటిధాత్రి 9
NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం" "శక్తి బ్రాడ్ కాస్టింగ్స్" ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
"యూట్యూబ్ ఛానల్" కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999


## సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

ఆరోగ్య ధాత్రి

# ఆరోగ్యం కోసం స్త్రీలు ఈ 4 పనులు తప్పక చేయాలి

## నెలరోజుల్లోనే తేడా కనిపిస్తుంది!



**డెస్క్,నేటిధాత్రి:**
మహిళలు ఉదయం లేచిన నుంచి రాత్రి పడుకొనే వరకు ఇంటాబయట పనులతో ఫుల్ బిజీగా ఉంటారు. నిమిషం తీరిక లేకుండా పనుల్లో నిమగ్నమైపోతారు. అయితే గృహ బాధ్యతల కారణంగా మహిళలు తరచుగా తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు. కానీ ఏ వయస్సులోనైనా, వారి జీవనశైలిని కొద్దిగా మార్చడం ద్వారా, వారు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు, వ్యాధులను నివారించవచ్చు వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుంది. కాబట్టి మహిళలు గుర్తుంచుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని ఆరోగ్యంగా ఉంచుకోగల ప్రాథమిక విషయాల గురించి ఇక్కడ తెలుసుకుందాం.

శారీరక శ్రమ: క్రమం తప్పకుండా వ్యాయామం చేసే స్త్రీలకు మెరుగైన రక్తపోటు కొలెస్ట్రాల్ స్థాయిలు ఉంటాయి. గుండె జబ్బులు, మధుమేహం , బీపీ వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. మహిళలు మెనోపాజ్‌కు చేరుకోవడం , శారీరకంగా చురుకుగా ఉండటం వలన, వారు అనేక సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. కాబట్టి ప్రతి స్త్రీ వారానికి 4-5 రోజులు 30-60 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి.

### చక్కగా నిద్రపోండి:

ఆధునిక జీవనశైలి కారణంగా చాలా మంది మహిళలకు రాత్రిపూట నిద్రపోవడం కష్టంగా మారుతోంది. అయితే మీ ఇతర బాధ్యతల మాదిరిగానే నిద్రకు కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. విశ్రాంతి తీసుకోవడానికి తగినంత నిద్ర పొందడం వలన మీరు ఆరోగ్యంగా ఉండటానికి , మీ శరీరాన్ని శక్తివంతంగా ఉంచడంలో సహాయపడుతుంది.

శారీరక పరీక్ష : ఏటా మీ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని నిర్ధారించుకోండి, ఇది మీకు ఏదైనా తీవ్రమైన అనారోగ్యం వచ్చే ప్రమాదం నుంచి వెంటనే బయటపడేలా చేస్తుంది. అటువంటి పరిస్థితిలో, వైద్యులు అధిక రక్తపోటు , అధిక స్థాయి అనారోగ్య కొలెస్ట్రాల్ వంటి ప్రాథమిక విషయాలను తనిఖీ చేస్తారు.

### ఆహారంపై శ్రద్ధ వహించండి:

మీరు తినే దానిపై శ్రద్ధ వహించండి. ఆరోగ్యకరమైన ఆహారం అంటే రుచి లేని ఆహారం కాదు. బదులుగా, ఇది ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు , కార్బోహైడ్రేట్లతో కూడిన భోజనం తినాలి . మీరు దీనికి రకరకాల కూరగాయలు , పండ్లను జోడించవచ్చు.

# చలికాలంలో జలుబు, దగ్గు వేధిస్తోందా?

- “ఉసిరి టీ” తాగితే మంచిదట! - పైగా ఈ ప్రయోజనాలు కూడా! ఆయుర్వేదంలో ఉసిరి వినియోగం అధికం
- ఇండియన్ గూస్ బెర్రీతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు



**హైదరబాద్,నేటిధాత్రి:**
చలికాలంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంటుంది. ఈ సీజన్‌లో శరీరం నిస్తేజంగా మారడమే కాదు.. వ్యాధి నిరోధకశక్తి తగ్గుతుంది. వైరస్‌లు, బ్యాక్టీరియాలు వేగంగా శరీరంలోకి చేరి.. జలుబు, దగ్గు, జ్వరాలు ఇబ్బందిపెడుతుంటాయి. ఇలాంటి సమయంలో ఇమ్యూనిటీ పెంచే ఆహారాలు తీసుకోవాలి. తద్వారా ఎలాంటి రోగాలతో అయినా పోరాడే సామర్థ్యం లభిస్తుంది. అలా ఇమ్యూనిటీ అందించే ఫుడ్స్?లో ఉసిరితో తయారయ్యే టీ కూడా ఒకటి. మరి దీని వల్ల కలిగే ప్రయోజనాలు, ఎలా తయారు చేసుకోవాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం..

### ఉసిరి టీ ఆరోగ్య ప్రయోజనాలు:

రోగ నిరోధక శక్తిని పెంచుతుంది: ఉసిరిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలపరస్తుందని.. ఫలితంగా శరీరం బాక్టీరియా, వైరస్‌లతో సమర్థవంతంగా పోరాడగలుగుతుందని ప్రముఖ న్యూట్రిషనిస్ట్ శుభాంగి తమ్మళ్వార్ అంటున్నారు. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు జలుబు వల్ల కలిగే గొంతు నొప్పి, వాపు వంటి లక్షణాలను తగ్గిస్తాయని అంటున్నారు.

జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది : ఉసిరి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ ఆరోగ్యం మెరుగుపడుతుందంటున్నారు. ముఖ్యంగా మలబద్ధకాన్ని నివారిస్తుందని చెబుతున్నారు. అంతేకాదు.. ఉసిరి.. జీర్ణ రసాల స్రావాన్నీ ప్రేరేపించి పోషకాల శోషణను మెరుగుపరుస్తుందని.. ఫలితంగా అజీర్ణం, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గిపోతాయంటున్నారు.

కళ్ల ఆరోగ్యానికి మంచిది: ఉసిరి కళ్ల ఆరోగ్యానికి చాలా మంచిదని అంటున్నారు. ఇది కంటి చూపును మెరుగుపరుస్తుందని, గ్లాకోమా వంటి కంటి సమస్యలను నివారిస్తుందని అంటున్నారు. అలాగే ఉసిరిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కంటి వాపును తగ్గించి.. కంటి ఎరుపు, దురద వంటి సమస్యలను తగ్గిస్తుందని చెబుతున్నారు.

రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: ఉసిరిలో యాంటీ-డయాబెటిక్ లక్షణాలు అధిక పరిమాణంలో ఉంటాయని.. రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయులు తగ్గుతాయని అంటున్నారు. 2020లో జర్నల్? ఆఫ్ ఆయుర్వేద అండ్ ఇంటిగ్రేటివ్ మెడిసిన్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం.. ఆమ్లా సారం గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తుందని, ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుందని కనుగొన్నారు.

కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది: ఉసిరిలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ పెరిగేలా చేస్తుందని అంటున్నారు. తద్వారా గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని తగ్గుతుందని అంటున్నారు.

ఫ్రీ రాడికల్స్ నష్టం తగ్గుతుంది : ఉసిరిలోని విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుందని నిపుణులు అంటున్నారు. అలాగే ఈ పండులో పాలీఫెనాల్స్, టానిన్, ఫ్లేవనాయిడ్లు ఉంటాయని.. ఇవన్నీ శరీరాన్ని ఆక్సిడేటివ్ స్ట్రెస్, ఫ్రీ రాడికల్ డ్యామేజ్ నుంచి రక్షించడంలో చాలా బాగా సహాయపడతాయంటున్నారు.

జుట్టు, చర్మ ఆరోగ్యానికి మేలు : ఉసిరిలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు జుట్టు, చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. ముఖ్యంగా వెంట్రుకల కుదుళ్లు బలంగా మారి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుందంటున్నారు. అలాగే, ఉసిరి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు స్కిన్ ఇరిటేషన్, మొటిమలను తగ్గిస్తాయని.. వృద్ధాప్య ఛాయలను దూరం చేస్తాయంటున్నారు.

క్యాన్సర్?ను నిరోధించడం: ఉసిరిలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు కొన్ని రకాల క్యాన్సర్లను నిరోధించడంలో సహాయపడతాయని అంటున్నారు. ఇదే విషయాన్ని %చీ×ఎ% సభ్యుల బృందం కూడా స్పష్టం చేసింది.(రిపోర్ట్ కోసం ఇక్కడ క్లిక్?చేయండి).

ఉసిరి టీ ఎలా తయారు చేయాలంటే: గిన్నెలోకి ఓ గ్లాస్ నీళ్లు పోసి చెంచా ఎండబెట్టిన ఉసిరి పొడి, కొద్దిగా అల్లం తరుగు, రెండు తులసి ఆకులు, చిటికెడు వేయించిన జీలకర్రపొడిని వేసి బాగా మరగబెట్టాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు తేనె, నిమ్మరసం చేర్చి తాగితే సరి. లేదంటే తాజా ఉసిరికాయను తురిమి మిక్సీలో పేస్టులా చేసుకోవాలి. దాన్ని నీళ్లలో మరిగించి కూడా టీ రూపంలో తీసుకోవచ్చు.

NOTE : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# బీట్‌రూట్‌ను రోజూ ఎందుకు తినాలో తెలుసా..?

## కారణం తెలిస్తే వెంటనే తినడం మొదలుపెడతారు..!



బీట్‌రూట్ అంటేనే చాలా మందికి ఇష్టం ఉండదు. దీని రుచి చాలా మందికి నచ్చదు. అలాగే బీట్‌రూట్‌ను ముట్టుకుంటే చాలు రంగు అంటుతుంది. కనుక దీన్ని తినేందుకు చాలా మంది అంత ఇష్టతను ప్రదర్శించరు. అయితే వాస్తవానికి బీట్‌రూట్‌ను సూపర్ ఫుడ్ అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇందులో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్ బీట్‌రూట్‌లో ఉంటాయి. కనుక బీట్‌రూట్‌ను తినాలని వారు సూచిస్తున్నారు. బీట్‌రూట్‌ను రోజూ తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు. బీట్‌రూట్‌లో నైట్రేట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. దీంతో రక్తనాళాలు వెడల్పుగా మారుతాయి. దీని వల్ల రక్త సరఫరాకు ఉండే అడ్డంకులు తొలగిపోయి రక్తం సరిగ్గా సరఫరా అవుతుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది.

### గుండె జబ్బులు రావు..

బీట్‌రూట్‌ను తినడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టుల అధ్యయనాల్లో వెల్లడైంది. కనుక బీట్‌రూట్‌ను రోజూ తింటే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. బీట్‌రూట్‌లో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల కణాలు డ్యామేజ్ అవకుండా చూసుకోవచ్చు. అలాగే తీవ్రమైన వ్యాధులైన క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. బీట్‌రూట్ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ చాలా తక్కువ. అలాగే ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటుంది. కనుక బీట్ రూట్‌ను తింటే బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. డయాబెటిస్ ఉన్నవారు బీట్‌రూట్‌ను తింటుంటే రక్తంలో చక్కెర స్థాయిలను చాలా సులభంగా మేనేజ్ చేసుకోవచ్చు. డయాబెటిస్‌ను అదుపు చేయవచ్చు.

### బరువు తగ్గవచ్చు..

బీట్‌రూట్‌లో ఉండే నైట్రేట్లు మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. దీంతో ఇవి మెదడుకు రక్త సరఫరాను పెంచుతాయి. దీని వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. మెదడు యాక్టివ్‌గా మారుతుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. చురుగ్గా ఉంటారు. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారికి బీట్‌రూట్ ఎంతో మేలు చేస్తుంది. దీన్ని తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు తగ్గాలని చూస్తున్నవారు కచ్చితంగా బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి.

### జీర్ణ వ్యవస్థ పనితీరుకు..

బీట్‌రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. అలాగే వ్యాధులను తగ్గిస్తుంది. దీంతో సీజనల్‌గా వచ్చే వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చు. ముఖ్యంగా దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. బీట్‌రూట్‌ను రోజూ తినడం వల్ల లివర్ శుభ్రంగా మారుతుంది. లివర్‌లోని వ్యర్థాలు బయటకు పోతాయి. శరీరం కూడా అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. బీట్‌రూట్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. ముఖ్యంగా మలబద్ధకం తగ్గుతుంది. మలబద్ధకం సమస్య ఉన్నవారు రోజూ బీట్‌రూట్ ను తింటే త్వరగా ఆ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇలా బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.



# మీ జుట్టుకు రక్షణ ఈ పొడులే!

ఆయుర్వేదంలో జుట్టును సంరక్షించుకోవటానికి అనేక పద్ధతులు ఉన్నాయి. వీటిలో హెయిర్‌మాస్కలను తయారుచేసుకోవటం ఒక ప్రధానమైన అంశం. ఈ హెయిర్‌మాస్కను ఎలా తయారుచేసుకోవాలో చూద్దాం..

### తయారీ విధానం

మన జుట్టును సంరక్షించే అనేక రకాల పౌడర్లు మనకు అందుబాటులో ఉన్నాయి. వీటిని ఒక గిన్నెలోకి తీసుకొని.. వాటిని నీటితో కానీ.. పెరుగుతో కానీ.. కొబ్బరినూనెతో కానీ కలపాలి. ఆ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి 30 నిమిషాలు వదిలేయాలి. ఆ తర్వాత షాంపుతో జుట్టును కడగాలి. ఇప్పుడు ఆ పౌడర్లు ఏమిటో చూద్దాం..

### భృంగరాజ పొడి

భృంగరాజను మూలికల్లో రారాజుగా పిలుస్తారు. ఇది జుట్టును బలంగా చేస్తుంది. జుట్టు ఊడిపోకుండా కాపాడుతుంది. కొందరిలో జుట్టు తెల్లపడకుండా అడ్డుకుంటుంది.

### ఉసిరి పొడి

ఉసిరి పొడిలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది జుట్టు నిగనిగలాడేలా చేస్తుంది. జుట్టు బలంగా పెరగటానికి ఉపకరిస్తుంది.

### వేప పొడి

కొందరికి మాడుపై బ్యాక్టీరియా చేసి రకరకాల సమస్యలు ఏర్పడుతూ ఉంటాయి. దురద పెడుతూ ఉంటుంది. ఈ సమస్యలకు వేప పొడి మంచి పరిష్కారమని చెప్పాలి.

### మందార పొడి


మందారంలో విటమిన్స్, అమినో యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి జుట్టు ఊడిపోకుండా రక్షిస్తూ ఉంటాయి.

### మెంతి పొడి

మెంది పొడిలో ప్రొటీన్, నికోటినిక్ యాసిడ్‌లు ఉంటాయి. ఇవి జుట్టు ఉడిపోకుండా రక్షణ కవచంలా పనిచేస్తాయి. మెంతి పొడిని పెరుగుతో కలిపి రాస్తే అనేక ప్రయోజనాలు ఉంటాయి.

### కుంకుడు పొడి

జుట్టులో ఉండే దుమ్మును తొలగించటంలో కుంకుడు పొడి ప్రధానమైన పాత్ర పోషిస్తుంది. దీని వల్ల జుట్టులో సహజంగా ఉండే నూనెలకు ఎటువంటి ప్రమాదం ఉండదు. షికాకాయ్ పొడి కూడా జుట్టు ఆరోగ్యంగా పెరగటానికి ఉపకరిస్తుంది.



# బిగిసడలిన అందాలకు అద్భుతమైన వ్యాయామాలు

అందానికి మగువలు ఇచ్చే ప్రాధాన్యం అంతాఇంతా కాదు. వివాహం జరిగి పిల్లలు పుట్టాక వారిలోని బిగువు కొంత సడలుతుంది. దీంతో వారిలో ఆందోళన మొదలవుతుంది. వక్షోజాలు వదలు కావడాన్ని చాలామంది జీర్ణించుకోలేరు. అయితే, ఇందుకు బోల్డన్ని కారణాలు కూడా ఉండొచ్చు. అంటే జీవనశైలి, జెనెటిక్స్, ఆరోగ్యంపైనా ఇది ఆధారపడి ఉంటుంది. ఇలాంటి వారికి 20 ఏళ్ల వయసులోనే వక్షోజాల బిగుత సడలిపోయి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. అయితే, ఈ మాత్రానికే కుంగిపోవాల్సిన అవసరం లేదు. చిన్నచిన్న వ్యాయామాల ద్వారా వదులైన వక్షోజాలను బిగుతుగా చేసుకోవచ్చు. పూర్వ స్థితికి తీసుకురావొచ్చంటున్నారు నిపుణులు. అవేంటో ఇప్పుడు చూద్దాం.

వైడ్ టు క్లోజ్ పుషప్

ఈ వ్యాయామం కోసం తొలుత పుషప్ పొజిషన్ తీసుకోవాలి. చేతులు సరిగ్గా మీ భుజాల కింద కాస్త ఎడంగా ఉండాలి. ఆ తర్వాత వ్యాయామం ప్రారంభించాలి. ఈ క్రమంలో వక్షోజాలు నేలకు తగిలేలా పుషప్స్ చేయాలి. ఆ తర్వాత మళ్లీ పైకి లేవాలి. ఇలా కిందికిపైకి 15 రెప్స్‌తో 3 సెట్లు పూర్తిచేయాలి.

డంబెల్ బెంచ్ ప్రెస్

ఈ వ్యాయామంలో వెనక ఓ ఏటవాలు బెంచ్ లాంటిది ఉండాలి. దానికి ఆనుకుని రెండు చేతుల్లో రెండు డంబెల్స్ పట్టుకోవాలి. అరచేతులు పాదాలకు ఎదురుగా ఉండాలి. ఇప్పుడు కాళ్లను గాల్లోంచి నేలపైకి నెమ్మదిగా తీసుకొచ్చి ఊపిరి తీసుకోవాలి. ఇప్పుడు డంబెల్స్ ఉన్న చేతలను చాతీపైకి నిలువుగా తీసుకురావాలి. ఈ క్రమంలో డంబెల్స్ రెండు ఒకదాన్ని ఒకటి నెమ్మదిగా తాకాలి. అంటే చేతులు ‘వి’ ఆకారంలో కదలాలన్నమాట. ఆ తర్వాత చేతులను నెమ్మదిగా కిందికి దించాలి. ఇప్పుడు శ్వాసను విడిచిపెట్టాలి. ఆ తర్వాత మళ్లీ మునుపటిలా చేయాలి. ఇలా 15 రెప్స్‌తో 3 సెట్లు చేయాలి.

ఇంక్లైన్ డంబెల్ ఫ్లై

డంబెల్ బెంచ్ ప్రెస్‌లానే దీనిని కూడా ఏటవాలు బెంచ్ పైనే చేయాలి. రెండు చేతుల్లో రెండు డంబెల్స్ పట్టుకుని చేతులను నిటారుగా లేపాలి. ఇప్పుడు చేతులను అలాగే వెనక్కి వంచాలి. అంటే సమాంతరంగా తీసుకురావాలి. ఇప్పుడు ఒక క్షణం ఆగి శ్వాసను వదులుతూ చేతులను మళ్లీ యథాస్థానంలోకి తెచ్చుకోవాలి. దీనిని కూడా మూడుసెట్లుగా చేయాలి.

కేబుల్ క్రాసోవర్


ఇందులో మిషన్ పుల్లీ హ్యాండిళ్లను కిందకు లాగాల్సి ఉంటుంది. ఇందుకోసం మొదట మిషన్ రెండు వైపులా పుల్లీలను హై లెవల్‌కు సెట్ చేసుకోవాలి. అలాగే, బరువును సర్దుబాటు చేసుకోవాలి. తొలుత తేలికైన బరువుతో ప్రారంభించి ఆ తర్వాత సౌకర్యంగా అనిపిస్తే బరువును పెంచుకుంటూ పోవచ్చు. మిషన్ మధ్యలో నిలబడి పాదాలను భుజం వెడల్పులో ఉండేలా చూసుకోవాలి. ఇప్పుడు కుడి కాలిని ఒక అడుగు ముందుకు వేసి పుల్లీలను లాగాలి. ఈ క్రమంలో నడుమును కూడా కొంచెం వంచి చాతీ కండరాలు సాగినట్టు అనిపించే వరకు చేతులను చాచాలి. ఊపిరి పీల్చుకుని తిరిగి యథాస్థానానికి రావాలి. ఇలా 15 రెప్స్ చేయాలి.


కోబ్రా పోజ్

ఈ వ్యాయామంలో పొట్టను నేలకు ఆనించి పడుకోవాలి. ఆ తర్వాత అరచేతులను నేలకు ఆన్చాలి. ఆపై నేలను నెడుతూ తలను నెమ్మదిగా పైకి లేపాలి. అలా నడుమును కదపకుండా చాతీభాగం వరకు లేపాలి. ఈ క్రమంలో ఊపిరి పీల్చుకోవడం మర్చిపోకూడదు. తిరిగి ప్రారంభ స్థానానికి వచ్చే వరకు మూడు సెకన్ల పాటు అలాగే ఉండాలి. ఇవి కూడా మూడు సెట్స్ చేయాలి. ఈ వ్యాయామాలను క్రమం తప్పకుండా చేయడం ద్వారా వక్షోజాలను తిరిగి పూర్వస్థితికి తీసుకొచ్చుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.









# కల్తీ పోషకాల..పోరం బోకులు!.. పోర్టిఫైడ్ రైస్ 420లు!?

## "నేటిధాత్రి" కథనాలతో కదిలిన కేంద్రం!

# పోర్టి ఫైడ్ రైస్ సరఫరా బ్యాన్





## •"నేటిధాత్రి" ఎఫెక్ట్...కేంద్రం సంచలన నిర్ణయం.

## •తెలంగాణ మీడియా చరిత్రలో "నేటిధాత్రి" అతి పెద్ద సంచలనం.

•కేంద్ర ప్రభుత్వ లక్ష్యాన్ని దెబ్బతీసిన పోర్టి ఫైడ్ రైస్ దొంగలు!

- •ప్రజలకు పోషకాలు అందించి మెరుగైన ఆరోగ్యం కోసం ప్రభుత్వ సంకల్పం.
- •ఆ సంకల్పాన్నికి గండి కొట్టిన దుర్మార్గులు.
- •పోషకాల సరఫరాలో విషాలు నింపిన లంగలు.
- •ఈ మోసాలపై "నేటిధాత్రి" సమగ్ర కథనాలు రాసింది.
- •తెలంగాణ లోనే కాదు దేశ వ్యాప్తంగా మోసగాళ్లు పెరిగిపోయారు.
- •కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడిచారు.
- •వెంటనే విచారణ కు ఆదేశించిన కేంద్రప్రభుత్వం.

# కర్ణాటక సీఎం డికె. శివ కుమార్ స్పందించి విచారణకు ఆదేశిస్తే గుట్టు బైటపడుతుంది




- •దొంగను దొరక బడితే మోసం వెలుగులోకి వస్తుంది.
- •విద్యార్ధుల జీవితాలను ఆగం చేసే వారికి అడ్డు కట్ట పడుతుంది.

హైదరాబాద్, నేటిధాత్రి:

ప్రజలకు మంచి చేయాలని, కొన్ని గొప్ప పనులు చేయాలని చూస్తాయి. తద్వారా ప్రజలకు మేలు జరగాలని కోరుకుంటాయి. అందులో ఒకటి పోర్టిఫైడ్‌రైస్. ప్రజల ఆరోగ్యం కోసం, పోషకాలు అందించాలనేది కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. పేద ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసే రేషన్ బియ్యంలో పోషకాలతో కూడిన పోర్టిఫైడ్ రైస్‌ను కలిపి ఇస్తుండేవారు. పేద ప్రజల పోషకాల లోపంతో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. అలాంటి సూక్ష్మ పోషకాలను అందించేందుకు పోర్టిఫైడ్ రైస్‌రూపంలో అందిస్తూ వచ్చారు. అలాంటి బృహత్తరమైన కార్యక్రమాన్ని కూడా కొంత మంది దుర్బుద్దిపరులు కాంట్రాక్టర్ల అవతారంలో కల్తీకి పాలు పడుతూ వచ్చారు. పోర్టిఫైడ్ రైస్‌లో పురుగులు, చనిపోయిన ఎలుకలు, చనిపోయిన బల్లులతో కూడిన విషాలు అందులో వున్నా పట్టించుకోకుండా సరఫరా చేయడం నేటిధాత్రి దృష్టికి వచ్చింది. మేలైన, నాణ్యమైన పోషకాలను అందించేలా బియ్యం ఎంతో శుభ్రంగా వుండాలి. పోర్టిఫైడ్ రైస్‌లో పురుగులు, ఎలుకలు, వాటిరక్తం, ముక్కిపోయి, మురిగిపోయి, గడ్డలు కట్టిన బస్తాలకు బస్తాలు వెలుగులోకి వచ్చాయి. వాటిని ప్రభుత్వం సరఫరా చేసే బియ్యంలో అలాగే కలిపేస్తున్న సంఘటనలను నేటిధాత్రి వెలుగులోకి తెచ్చింది. దానిపై కథనాలు రాసింది. ఈ సంగతి ఏకంగా ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర సివిల్ సప్లై శాఖ మంత్రి ప్రహల్లాద్ జోషి వరకు చేరాయి. వాటిని చూసిన కేంద్ర మంత్రి విస్తుపోయారు. నిజానిజాలను తెలుసుకునేందుకు విచారణకు అదేశించారు. తెలంగాణతోపాటు, దేశంలో మరికొన్ని రాష్ట్రాలలోనూ జరుగుతుందని గర్తించారు. ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఆలోచిస్తుంటే కొంత మంది దుర్మార్గుల మూలంగా ప్రజల ఆరోగ్యాలకు నష్టం కలిగే విధంగా వుందని గ్రహించారు. వెంటనే దేశ వ్యాప్తంగా పోర్టిఫైడ్ రైస్ సరఫరాను కేంద్ర ప్రభుత్వం బ్యాన్ చేసింది. నేటిధాత్రి ఎఫెక్ట్‌తో పోరంబోకుల ఆగడాలకు అడ్డుకట్ట పడింది. ఒక రకంగా చెప్పాలంటే మీడియా చరిత్రలోనే నేటిధాత్రి సాధించిన సంచనల విజయంగా భావించొచ్చు. ప్రజల ఆరోగ్యం కాపాడడంలో నేటిధాత్రి పోషించిన గర్వంగా వుంది. ఇలా ప్రభుత్వ లక్ష్యాన్ని గండికొట్టి, ప్రజలకు ఆరోగ్యం అందకుండా చేసిన వారికి శిక్ష పడాల్సిన అవసరం వుంది. వ్యాపారం తప్పుకాదు. కాని తప్పుడు వ్యాపారం చేయడం నేరం. లాభాల కోసమే వ్యాపారం ఎవరైనా చేస్తారు. కాని లాభాల ముసుగులో మోసం చేయడం దుర్మార్గం. మన దేశంలో కొన్ని కోట్ల మంది ప్రజలు పోషకాహార లోపంతో జీవిస్తున్నారు. వాళ్లకు రోజూ మూడు పూట తిండి దొరకడం లేదు. అందులోనూ పోషకాహారం అందడం కష్టమౌతోంది. అందుకే ప్రధాని మోడీ ప్రభుత్వం ఎలాగైనా పేద ప్రజలు బిలో పావర్టీ లైన్‌లో వున్న వారికి సూక్ష్మ పోషకాలు అందించేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నారు. అందులో ఒకటి ఫోర్టిఫైడ్ రైస్. రేషన్ దుకాణాల ద్వారా పేద ప్రజలకు అందించే బియ్యంలో ప్రత్యేకంగా తయారు చేసిన ఫోర్టిఫైడ్ రైస్‌ను పదిశాతం కలిపి అందజేస్తూ వచ్చింది. కాదేదీ కల్తీకి, మోసానికి కాదు అనర్హమన్నట్టు అందులోనూ కొంత మంది కాంట్రాక్టర్లు కక్కుర్తి పడ్డారు. వస్తున్న లాభాలకు సంతృప్తి పొందకుండా పాపపు పనులు చేయడం మొదలు పెట్టారు. తయారు చేసిన పోర్టిఫైడ్ రైస్ ఎంత నాణ్యంగా వున్నాయన్నదానిని గాలికి వదిలేశారు.


ఆ పోర్టిఫైడ్ రైస్‌లో ఏం కలుస్తున్నాయి. ఎలుకలు చేరి చనిపోతున్నాయన్నది తెలిసినా, వాటిని అలాగే బ్యాగుల్లో నింపి సరఫరా చేస్తూ వచ్చారు. దానిని తెలంగాణలో నేటిధాత్రి దినపత్రిక మొదటి వెలుగులోకి తెచ్చింది. కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఆ సంగతి వెళ్లింది. దాంతో ఆగ్రహానికి గురైన కేంద్ర మంత్రి ప్రహ్లద్ జోషి ఫోర్టిఫైడ్ రైస్ సరఫరాను నిలిపేలా ఆదేశాలు జారీ చేశారు. దాంతో వ్యాపారం ఆగిపోయిన




పోర్‌ట్వెంటీ వ్యాపారి మరో దారి వెతుక్కున్నాడు. అప్పుడైనా నీతిగా నిజాయితిగా వ్యాపారం చేస్తున్నాడా? అంటే అదీ లేదు. పోర్టిఫైడ్ రైస్ సరఫరా అనుభవంతో దొడ్డి దారిలో ఇతర రాష్ట్రాలకు బియ్యం సరఫరా చేసే వ్యాపారం మొదలు పెట్టాడు. దేశంలో ప్రతి రాష్ట్ర విద్యార్ధులకు మద్నాహ్నం బోజనం అందిస్తున్నారు. అందులో కొన్ని రాష్ట్రాలు అన్నం విద్యార్ధులకు అందిస్తుంది. ఉత్తరాధి రాష్ట్రాలో చెపాతి విద్యార్ధులకు మధ్యాహ్న భోజనంలో అందిస్తారు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో విద్యార్ధులకు అన్నం అందిస్తారు. అందుకోసం బియ్యం కావాలి. అయితే తెలంగాణలో పోర్టిఫైడ్ బియ్యం సరఫరా చేసి దొరికిపోయిన దొంగ తన వ్యాపారం మార్గం మార్చుకున్నారు. కల్తీ, పురుగులు పట్టిన పోర్టిఫైడ్ రైస్ కొన్ని సంవత్సరాలుగా సరఫరా చేసి అక్రమంగా సంపాదించిన సొమ్ముతో అసలు బియ్యం వ్యాపారం మొదలు పెట్టారు. కర్నాకట రాష్ట్ర ప్రభుత్వం విద్యార్ధులకు అందించే మధ్యాహ్న భోజన పథకానికి అవసరమైన బియ్యం సరఫరా కోసం టెండర్లు పిలిచింది. కర్నాకటలో లైసెన్స్ వున్న వారితో చేతులు కలిపి, తెలంగాణ నుంచి పోర్టిఫైడ్ ఫోర్ ట్వెంటీ ఆ రాష్ట్రానికి బియ్యం సరఫరా చేస్తున్నారు. ఇక్కడ కూడా తన దుర్బుద్ది , మోసకారి తనం చూపించుకున్నాడు. విద్యార్ధులకు అందించే బియ్యం ఎంతోనాణ్యతగా వుండాలి. కాని తెలంగాణ రాష్ట్ర ప్రబుత్వం పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తుంది. ఆ బియ్యం చాలా మంది పేదలు తీసుకుంటారే గాని, తినరు. వాటిని తిరిగి అమ్ముకుంటారు. అలా అమ్ముకునేలా కొంత మంది పేదల నుంచి కొనుగోలు చేస్తుంటారు. పల్లెల్లో ఇళ్లు ఇల్లు తిరిగి ఆ రేషన్ బియ్యం సేకరిస్తారు. అది కూడా పెద్ద వ్యాపారమైపోయింది. అలా సేకరించిన సన్న బియ్యాన్ని తిరిగి మళ్లీ మిల్లులకు పంపించి మరింత మేలు రకంగా కనిపించేలా పాలిష్ చేస్తారు. ఆ బియ్యాన్ని ఈ పోర్టిపైడ్ రైస్ దొంగ కర్నాకట ప్రభుత్వానికి అందజేస్తున్నాడు. అందుకోసం పెద్ద తలకాయలతో కలిసి ఈ








## తెలంగాణలో దొంగలు కర్ణాటకలో దొరలు ఎలా అయ్యారు? సీఎం డీకే శివ కుమార్ గారు ఈ దొంగలపై ఓ కన్నెయ్యండి.

పూర్తి సమగ్ర కథనం త్వరలో మీ "నేటిధాత్రి"లో




కాంట్రాక్టు సొంతం చేసుకున్నాడు. కర్నాకటలో వున్న లైసెన్స్ దారులకు కమీషన్లు ఇస్తూ ఆ టెండర్లను సొంతం చేసుకున్నాడు. అందుకోసం గతంలో కొన్ని వందల కోట్లు ఖర్చు పెట్టినట్లు తెలుస్తోంది. ఆ కాంట్రాక్టు విలువ సుమారు రూ.3వేల కోట్లు. అందుకోసం దుర్మార్గపు వ్యాపారి నాణ్యతలేని బియ్యానికి పాలిష్ కొట్టి సరఫరా చేస్తున్నాడు? కర్నాకట ముఖ్యమంత్రి డికే.శివకుమార్ స్పందించి, విచారణకు ఆదేశిస్తే అసలు విషయాలు వెలుగులోకి వస్తాయి. జరుగుతున్న మోసాలు వెలుగు చూస్తాయి. పోర్టిఫైడ్ పోర్ ట్వెంటీ తో చేతులు కలిపిన వారు వెలుగు చూస్తారు. జరగుతున్న మోసం బైట పడుతుంది. విద్యార్దుల జీవితాలతో ఆడుకుంటున్న వారి బండారం బైట పడుతుంది.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్ని స్కాన్ చేయ్యండి

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999